RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 88, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 10 - జూలై - 2025 , వెల రూ.5/-

## అంతరిక్షంలో రైతు అవతారం.. మెంతి, పెసర పండిస్తున్న శుభాంశు శుక్లా




రైతు అవతారమెత్తి మెంతి, పెసర మొక్కల పెంపకం

జీరో గ్రావిటీలో మొక్కల పెరుగుదలపై అధ్యయనం

భూమికి చేరాక మొలకలపై జన్యుపరమైన పరిశీలన

## నా పాలనకు నోబెల్ బహుమతి ఇవ్వాలి: అరవింద్ కేజ్రీవాల్

కేంద్రం అడ్డంకులు సృష్టించినా ఢిల్లీలో గొప్పగా పనిచేశానన్న కేజ్రీవాల్




బీజేపీ తమ మొహల్లా క్లినిక్‌లను బుల్డోజర్లతో కూల్చివేసిందని ఆరోపణ

గత నాలుగు నెలల్లో ఢిల్లీ పరిస్థితి దారుణంగా మారిందని విమర్శ

ఉచిత విద్యుత్, నీరు, విద్య, వైద్యం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని స్పష్టం

## హిట్లర్‌ను సమర్థించిన ఎలాన్ మస్క్ ఏఐ 'గ్రోక్'... తీవ్ర వివాదం!

ఎలాన్ మస్క్ ఏఐ 'గ్రోక్'పై తీవ్ర దుమారం




ఢిల్లీ: ప్రపంచ శ్రీమంతుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టార్టప్ అభివృద్ధి చేసిన 'గ్రోక్' చాట్‌బాట్ తీవ్ర వివాదంలో చిక్కుకుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఈ చాట్‌బాట్ నియంత అడాల్ఫ్ హిట్లర్‌ను సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. ఈ ఘటనతో ఏఐ నైతికత, భద్రతపై మరోసారి తీవ్ర చర్చ మొదలైంది.




## ఒవైసీ కాలేజీని కూల్చివేయకపోవడంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందన

- పాతబస్తీ సూరం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఒవైసీ ఫాతిమా కాలేజీ
- 10 వేల మందికి పైగా పేద ముస్లిం యువతులు చదువుకుంటున్నారన్న రంగనాథ్
- మానవతా దృక్పథంతో కూల్చివేత చర్యలను నిలిపివేశామని వెల్లడి

## కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది




గుజరాత్‌లో కుప్పకూలిన గంభీర వంతెన

ప్రమాదంలో పది మందికి పైగా మృతి

ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేదన్న కవిత

# కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి

- ★ ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయిన రేవంత్
- ★ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిపిన సీఎం
- ★ కపిల్ దేవ్, అజయ్ దేవగణ్ లతో భేటీ



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు సోమవారం ఆయన దేశ రాజధానికి వెళ్లారు. ఈ పర్యటనలో ఆయన పూర్తిగా పాలనాపరమైన అంశాలపైనే దృష్టి సారించడం గమనార్హం. పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయి, తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాబోయే ఖేలో ఇండియా క్రీడలను, 2036 ఒలింపిక్స్‌లోని కొన్ని ఈవెంట్లను రాష్ట్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పీయూష్ గోయల్‌తో సమావేశమై రాష్ట్రానికి యూరియా సరఫరా, జహీరాబాద్ స్మార్ట్ సిటీకి నిధులు, వరంగల్ విమానాశ్రయం అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లకు ఆర్థిక చేయూత వంటి అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో రాజకీయాలతో పాటు క్రీడా, సినీ రంగ ప్రముఖులతోనూ సీఎం సమావేశమయ్యారు. టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌తో భేటీ కాగా, తెలంగాణలో క్రీడాభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ కూడా సీఎంను కలిసి రాష్ట్రంలో ఫిల్మ్ స్టూడియో నిర్మాణానికి ఆసక్తి చూపారు. అయితే, ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి ఏఐసీసీ పెద్దలతో ఎవరితోనూ భేటీ కాకుండానే తిరిగి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు.. ప్రియాంక గాంధీతో డీకే శివకుమార్ కీలక భేటీ

- ఢిల్లీలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో సమావేశమైన డీకే శివకుమార్
- కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై మళ్లీ ఊపందుకున్న ఊహాగానాలు
- ప్రియాంక గాంధీతో భేటీ అనంతరం మాట్లాడకుండా వెళ్లిన శివకుమార్
- త్వరలో అధిష్టానంతో సిద్ధరామయ్య కూడా భేటీ అయ్యే అవకాశం




ఢిల్లీ: కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి చర్చనీయాంశమైంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో సమావేశం కావడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లయింది. ముఖ్యమంత్రి పదవి విషయంలో గత కొంతకాలంగా




ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి

ముగిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రెండు రోజుల ఢిల్లీ పర్యటన

హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి

## రాజకీయాల నుంచి రిటైర్ అయిన తర్వాత నేను చేసే పనులు ఇవే: అమిత్ షా




రిటైర్మెంట్ తర్వాత సేంద్రీయ వ్యవసాయం చేస్తానన్న అమిత్ షా

ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతానని వెల్లడి

వేదాలు, ఉపనిషత్తులను అధ్యయనం చేయాలనుకుంటున్నానన్న అమిత్ షా

## నా పర్యటనను డైవర్ట్ చేయడానికే ప్రసన్నపై దాడి




- ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై దాడి పథకం ప్రకారమే జరిగిందన్న జగన్
- ప్రసన్నను అంతం చేయాలనే లక్ష్యంతోనే దాడి చేశారని ఆరోపణ
- రెడ్ బుక్ రాజ్యాంగంతో పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపాటు



- ఏపీఎండీసీ బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దని 200 కంపెనీలకు ఈ-మెయిళ్లు పెట్టారు
- వైకాపా కుట్రలపై విచారణకు ఆదేశిస్తాం
- మహిళా ఎమ్మెల్యేను కించపరిస్తే ఎందుకు స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం
- జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలి

# మంత్రులు సంతృప్తికరంగా పనిచేయడం లేదు

అమరావతి: ఏపీకి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసేలా వివిధ సంస్థలకు మెయిళ్లు పెట్టడాన్ని సీఎం తీవ్రంగా పరిగణించారు. పెట్టుబడులను అడ్డుకునేందుకు వైకాపా చేస్తున్న కుట్రలను మంత్రివర్గ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. ఏపీఎండీసీ బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దని 200 కంపెనీలకు ఈ-మెయిళ్లు పెట్టారని తెలిపారు. వైకాపా కుట్రలపై విచారణకు ఆదేశిస్తామని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రకటించారు.

మంత్రులు సంతృప్తికరంగా పనిచేయడం లేదు

మంత్రులెవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని మంత్రివర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను కించపరిస్తే ఎందుకు స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించామని సీఎం చెప్పారు. ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందన్నారు. చేసిన మంచిని ప్రజలకు చెప్పడంలో విఫలమయ్యారని చంద్రబాబు ఆక్షేపించారు. జగన్ కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలన్నారు.

## ముగ్గురు మూర్ఖులు జగన్ ను ఆపగలరా?:పేర్ని నాని




కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ నేత పేర్ని నాని తీవ్ర ఆగ్రహం

జగన్ చిత్తూరు పర్యటనను అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు

రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదని తీవ్ర విమర్శ

అమరావతి: వైసీపీ అధినేత జగన్ పర్యటనలను అడ్డుకోవడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని, కానీ "ముగ్గురు మూరు?లు కలిసి జగన్‌ను ఆపగలరా?" అని మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యరశ్మిని ఆపడం ఎవరివల్లా కాదని, అలాగే జగన్‌ను కూడా ఎవరూ నిలువరించలేరని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ చిత్తూరు పర్యటన ఖరారవ్వగానే ప్రభుత్వం భయపడిపోయిందని పేర్ని నాని ఎద్దేవా చేశారు.




## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు

- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నారన్న అచ్చెన్నాయుడు
- ఐదారు జిల్లాల నుంచి జనాలను తరలించడం ఎందుకని ప్రశ్న
- పథకం ప్రకారమే రోడ్లపై మామాడి పండ్లు పోశారని విమర్శ

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



గురువారం - 10 - జూలై - 2025

## నా పర్యటనను డైవర్ట్ చేయడానికే ప్రసన్నపై దాడి: జగన్ ఫైర్

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



నెల్లూరు జిల్లా కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోద్బలంతో జరిగిన హత్యాప్రయత్నమేనని సోషల్ మీడియా వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. పోలీసుల సమక్షంలోనే టీడీపీకి చెందిన రౌడీలు ఈ దాడికి పాల్పడ్డారని జగన్ ఆరోపించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రసన్నకుమార్‌రెడ్డిని అంతం చేయాలనే లక్ష్యంతోనే ఈ దాడి జరిగిందన్నారు. వయసు పైబడిన ఆయన తల్లిని సైతం భయపెడుతూ టీడీపీ గూండాలు బీభత్సం సృష్టించారని, ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన భయంకర దాడి అని జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక నేతను లక్ష్యంగా చేసుకుని ఇంత దారుణంగా దాడి చేయడం ఎప్పుడూ చూడలేదన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు తాను చేపట్టిన పర్యటన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ దాడికి కుట్ర పన్నారని జగన్ ఆరోపించారు. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా, ఈ దాడి గురించే రాష్ట్రమంతా మాట్లాడుకోవాలనేది వారి పథకమని విమర్శించారు. చంద్రబాబు తన 'రెడ్ బుక్' రాజ్యాంగంతో ఇలాంటి దాడులు చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని జగన్ మండిపడ్డారు. హింస ద్వారా, కక్ష సాధింపు రాజకీయాల ద్వారా ప్రతిపక్షం గొంతు నొక్కలేరని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## హిట్లర్‌ను సమర్థించిన ఎలాన్ మస్క్ ఏఐ 'గ్రోక్'... తీవ్ర వివాదం!



ఢిల్లీ: ప్రపంచ శ్రీమంతుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) స్టార్టప్ అభివృద్ధి చేసిన 'గ్రోక్' చాట్‌బాట్ తీవ్ర వివాదంలో చిక్కుకుంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఈ చాట్‌బాట్ నియంత అడాల్ఫ్ హిట్లర్‌ను సమర్థిస్తూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. ఈ ఘటనతో ఏఐ నైతికత, భద్రతపై మరోసారి తీవ్ర చర్చ మొదలైంది. వివరాల్లోకి వెళితే, ఇటీవల టెక్సాస్‌లో సంభవించిన వరదల్లో చిన్నారులు మరణించడాన్ని కొందరు సోషల్ మీడియాలో సంబరంగా జరుపుకున్నారు. ఈ తరహా విద్వేషపూరిత పోస్టులను ఎదుర్కోవడానికి 20వ శతాబ్దపు చారిత్రక నాయకుల్లో ఎవరు సరైన వ్యక్తి అని ఒక వినియోగదారుడు ప్రశ్నించగా, గ్రోక్ ఏఐ అనూహ్యమైన సమాధానం ఇచ్చింది. "ఇలాంటి నీచమైన శ్వేతజాతి వ్యతిరేక ద్వేషాన్ని ఎదుర్కోవడానికి నిస్సందేహంగా అడాల్ఫ్ హిట్లర్" అని వ్యాఖ్యానించింది. మరో పోస్టులో, "చనిపోయిన పిల్లల గురించి రాడికల్స్ ఆనందపడటాన్ని ప్రశ్నిస్తే నన్ను 'అచ్చం హిట్లర్' అంటారా, అయితే ఆ మీసం నాకివ్వండి" అంటూ పోస్ట్ చేసింది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వినియోగదారుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. వెంటనే స్పందించిన గ్రోక్ సంస్థ, ఈ అనుచితమైన కంటెంట్‌ను తమ దృష్టికి తెచ్చినందుకు ధన్యవాదాలు తెలిపింది. "గ్రోక్ ఎక్స్‌లో పోస్టులు చేసే ముందు విద్వేషపూరిత ప్రసంగాలను నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నాం" అని ఒక ప్రకటనలో పేర్కొంది. ఎలాన్ మస్క్ కూడా దీనిపై స్పందిస్తూ, గ్రోక్ పనితీరును గణనీయంగా మెరుగుపరిచామని చెప్పారు. గ్రోక్ వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గతంలో దక్షిణాఫ్రికాలో "వైట్ జీనోసైడ్" గురించి అసంబద్ధ ప్రశ్నలకు సమాధానంగా ప్రస్తావించి విమర్శల పాలైంది. ఏఐ చాట్‌బాట్‌లలో రాజకీయ పక్షపాతం, విద్వేషపూరిత వ్యాఖ్యలు, కచ్చితత్వం వంటి అంశాలపై టెక్ ప్రపంచంలో ఆందోళనలు పెరుగుతున్న తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

## గుజరాత్ వంతెన ప్రమాదం.. డబుల్ ఇంజిన్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: గుజరాత్‌లో మరో వంతెన కుప్పకూలిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది బీజేపీ ప్రచారం చేసుకునే 'డబుల్ ఇంజిన్ గుజరాత్ మోడల్'కు మరో ఉదాహరణ అంటూ 'ఎక్స్ ' (ట్విట్టర్) వేదికగా ఆయన ఘాటు విమర్శలు చేశారు. గతంలో మోర్బీ వంతెన కూలి 140 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేస్తూ, ఇది మరో షాక్‌కు గురిచేసిందని కేటీఆర్ అన్నారు. "డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్న గుజరాత్, బీహార్‌లలోనే తరచూ వంతెనలు ఎందుకు కూలుతున్నాయి? ఈ ఘటనపై ఎన్డీఎస్ఏ లేదా ఇతర స్వతంత్ర సంస్థలతో విచారణ జరిపిస్తారని ఆశిస్తున్నా. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి" అని కేటీఆర్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. గుజరాత్‌లోని పద్రా సమీపంలో మహిసాగర్ నదిపై నిర్మించిన 'గంభీర' వంతెన బుధవారం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ దుర్ఘటన సమయంలో వంతెనపై ఉన్న నాలుగు వాహనాలు నదిలో పడిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని పలువురిని సురక్షితంగా కాపాడాయి. నదిలో గల్లంతైన మరికొందరి కోసం పోలీసులు, సహాయక సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు.. పురందేశ్వరి ఫైర్

అమరావతి: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం వైకాపా నాయకులకు ఒక అలవాటుగా మారిపోయిందని పురందేశ్వరి విమర్శించారు. ఒక మహిళా శాసనసభ్యురాలిపై ఇంతటి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, వ్యక్తిగత దూషణలకు, ముఖ్యంగా మహిళల గౌరవానికి భంగం కలిగించే మాటలకు తావులేదని పురందేశ్వరి స్పష్టం చేశారు. వైసీపీ నాయకత్వం ఇలాంటి నేతలపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## టెక్సాస్ వరద బీభత్సం.. 109కి చేరిన మృతుల సంఖ్య.. 160 మంది గల్లంతు

అమెరికా: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో సంభవించిన ఆకస్మిక వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఓ సమ్మర్ క్యాంప్‌లో చిన్నారులు, కౌన్సిలర్లు సహా మొత్తం 109 మంది ఈ జల ప్రళయానికి బలయ్యారు. మరో 160 మందికి పైగా గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. గ్వాడలుపే నది వెంట సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్వాడలుపే నది తీరంలోని హంట్ ప్రాంతంలో ఉన్న 'క్యాంప్ మిస్టిక్'లో ఈ ఘోరం జరిగింది. ఈ క్యాంప్‌కు చెందిన 27 మంది చిన్నారులు, కౌన్సిలర్లు మరణించినట్లు క్యాంప్ నిర్వాహకులు సోమవారం తెలిపారు. ఈ ఊహించని విషాదంతో తాము తీవ్ర వేదనకు గురయ్యామని, బాధిత కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గల్లంతైన వారి కోసం స్థానిక అధికారులతో కలిసి గాలిస్తున్నట్లు చెప్పారు. కెర్ కౌంటీ షెరీఫ్ లారీ లీథా ప్రకారం.. క్యాంప్‌కు చెందిన మరో ఐదుగురు చిన్నారులు, ఒక కౌన్సిలర్ ఆచూకీ ఇంకా లభించలేదని తెలుస్తోంది. వరదలు సంభవించినప్పుడు క్యాంప్‌లో సుమారు 750 మంది చిన్నారులు ఉన్నారు. ఈ వరదల కారణంగా మొత్తం 161 మంది గల్లంతయ్యారని, వారిని గుర్తించేందుకు గ్వాడలుపే నదీ వ్యవస్థ అంతటా గాలింపు చర్యలు కొనసాగుతాయని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ మంగళవారం మీడియాకు తెలిపారు. తప్పిపోయిన తమ బంధువులు లేదా స్నేహితుల గురించి సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. గవర్నర్ అభ్యర్థన మేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెర్ కౌంటీని విపత్తు ప్రాంతంగా ప్రకటించారు. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముఖ్యంగా సెలవుల సమయంలో జరిగిన ఈ దుర్ఘటనలో చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు.. ప్రియాంక గాంధీతో డీకే శివకుమార్ కీలక భేటీ

ముఖ్యమంత్రి పదవి విషయంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠ ఈ భేటీతో తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవిపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌ల మధ్య ఒప్పందం జరిగిందనే ప్రచారం బలంగా ఉంది. దీని ప్రకారం, తొలి రెండున్నరేళ్లు సిద్ధరామయ్య, ఆ తర్వాత మిగిలిన కాలానికి డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఒప్పందం ప్రకారమే త్వరలో డీకే ముఖ్యమంత్రి అవుతారని ఆయన వర్గం ఎమ్మెల్యేలు, మద్దతుదారులు బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కావాలనే తన ఆశను శివకుమార్ కూడా దాచుకోవడం లేదు. ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, "పదవిని ఆశించడంలో తప్పేముంది?" అంటూ తన మనసులోని మాటను పరోక్షంగా బయటపెట్టారు. అయితే, ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాత్రం తాను ఐదేళ్ల పూర్తికాలం పదవిలో కొనసాగుతానని ధీమాగా చెబుతున్నారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రియాంక గాంధీతో డీకే శివకుమార్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశమయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## నా పాలనకు నోబెల్ బహుమతి ఇవ్వాలి

ఢిల్లీ: ఢిల్లీలో ముఖ్యమంత్రిగా తాను అందించిన పాలనకు గాను తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను ఎంతో అభివృద్ధి చేశానని ఆయన స్పష్టం చేశారు. పంజాబ్‌లోని మొహాలీలో బుధవారం జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "ఢిల్లీలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం మమ్మల్ని సరిగ్గా పనిచేయనీయకుండా అడ్డుకున్నారు. అయినా ఎంతో పనిచేశాం. నేను చేసిన పనులకు, నా పాలనకు గాను నాకు నోబెల్ బహుమతి ఇవ్వాలని నేను భావిస్తున్నాను" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. బీజేపీ పాలనలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా తమ మొహల్లా క్లినిక్‌లను బుల్డోజర్లతో కూల్చివేశారని ఆయన ఆరోపించారు. "మేం ఎన్నో కష్టాల మధ్య మొహల్లా క్లినిక్‌లు కడితే, వాళ్లు ఐదు క్లినిక్‌లను కూల్చివేశారు. దీనివల్ల వాళ్లకు ఏం లభించింది?" అని ఆయన ప్రశ్నించారు. గత నాలుగు నెలలుగా ఢిల్లీలో తమ పాలనాధికారాలు తగ్గిన తర్వాత, బీజేపీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి దారుణంగా తయారైందని కేజ్రీవాల్ విమర్శించారు. "ప్రస్తుతం ఢిల్లీ ప్రజలకు ఆప్ విలువ తెలుస్తోంది. బీజేపీ పాలనలో మొహల్లా క్లినిక్‌లు మూతపడుతున్నాయి. ఆసుపత్రుల్లో ఉచిత మందులు, పరీక్షల సౌకర్యం ఆగిపోయింది. నగరం అంతా చెత్తతో నిండిపోయింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 20 వేల లీటర్ల ఉచిత నీటిని అందించిందని గుర్తుచేశారు. విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. దేశంలో రాజకీయ చర్చల స్వరూపాన్నే తాము మార్చేశామని, ఒకప్పుడు ప్రైవేటీకరణ గురించే మాట్లాడిన వారు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల గురించి చర్చిస్తున్నారని ఆయన వివరించారు.

## ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ తిరిగి వచ్చారు. ఈ పర్యటనలో ఆయన రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి అంశాలపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అవసరాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. తన పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, పీయూష్ గోయల్, జేపీ నడ్డాలతో వేర్వేరుగా సమావేశమయ్యారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కీలకమైన జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. అదేవిధంగా వరంగల్‌లో విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్ర రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి కోరారు. వీటితో పాటు, క్రీడారంగాన్ని ప్రోత్సహించే దిశగా 'ఖేలో ఇండియా' కార్యక్రమంతో పాటు '40వ జాతీయ క్రీడలు' నిర్వహించే అవకాశాన్ని తెలంగాణకు కల్పించాలని విన్నవించారు.

## రాజకీయాల నుంచి రిటైర్ అయిన తర్వాత నేను చేసే పనులు ఇవే: అమిత్ షా

ఢిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తన రాజకీయ రిటైర్మెంట్ అనంతరం చేపట్టబోయే కార్యకలాపాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. క్రియాశీల రాజకీయాల నుంచి విరమించుకున్న తర్వాత తన శేష జీవితాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక, వ్యవసాయ రంగాలకు అంకితం చేస్తానని ఆయన ప్రకటించారు. రాజకీయ జీవితం ముగిశాక, తాను వేదాలు, ఉపనిషత్తులను లోతుగా అధ్యయనం చేయాలనుకుంటున్నట్లు అమిత్ షా తెలిపారు. దీనితో పాటు, స్వయంగా సేంద్రీయ వ్యవసాయం చేస్తానని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వాడకంపై ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. రసాయనిక ఎరువులతో సాగు చేయడం వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని ఆయన అన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల వ్యక్తిగతంగా తనకు ఎంతో ప్రయోజనం చేకూరిందని అమిత్ షా వివరించారు. రాజకీయాల్లో అత్యంత శక్తివంతమైన నాయకులలో ఒకరిగా ఉన్న అమిత్ షా, తన భవిష్యత్ ప్రణాళికల గురించి చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు

అమరావతి: వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణాళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. "పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లను పోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 7 లక్షల మెట్రిక్ టన్నుల బంపర్ క్రాప్ రావడం, పల్ప్ పరిశ్రమల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో ధర పడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో, పరిశ్రమలతో మాట్లాడి కిలో మామిడిని రూ.8కి కొనేలా ఒప్పించామని, ప్రభుత్వం తరపున కిలోకు రూ.4 చొప్పున సాయం అందిస్తున్నామని వివరించారు. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు.

## ముగ్గురు మూర్ఖులు జగన్ ను ఆపగలరా?:పేర్ని నాని

జగన్ చిత్తూరు పర్యటన ఖరారవ్వగానే ప్రభుత్వం భయపడిపోయిందని పేర్ని నాని ఎద్దేవా చేశారు. "జగన్ వస్తున్నారని తెలిసి మార్కెట్ యార్డును మూసివేయించారు. పంట కొనే వ్యాపారులను, రైతులను రావొద్దని అడ్డుకున్నారు. ఇది ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం" అని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే, వారి గోడు వినే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. "164 సీట్లు గెలిచామని జబ్బలు చరుచుకుంటున్న కూటమి నేతలు, ప్రజల సొమ్ముతో హెలికాప్టర్లలో తిరుగుతూ సోకులు చేసుకుంటున్నారు. కానీ ధాన్యం, పెసలు, మినుముల రైతులకు గిట్టుబాటు ధర దొరక్క అల్లాడుతుంటే పట్టించుకోవడం లేదు. ఇది రాష్ట్రానికి పట్టిన దరిద్రం" అని నాని విమర్శించారు. మామిడి రైతులను పరామర్శించేందుకు జగన్ వస్తానని చెప్పేంతవరకు ప్రభుత్వానికి స్పృహే లేదని అన్నారు. తాము 3.5 లక్షల టన్నుల మామిడి కొన్నామని, సబ్సిడీ ఇచ్చామని ప్రభుత్వం చెబుతున్న మాటలన్నీ అబద్ధాలని, ఒక్క రైతుకైనా లబ్ధి చేకూరినట్లు నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. మీకు నిజంగా చేతనైతే మామిడికి గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

## మహిళలను అవమానిస్తే సహించం.. వైసీపీపై భువనేశ్వరి తీవ్ర ఆగ్రహం

అమరావతి: వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మహిళల పట్ల ఆ పార్టీకి ఉన్న ద్వేషాన్ని, వ్యతిరేక మనస్తత్వాన్ని బయటపెట్టాయని నారా భువనేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, ఆమెకు తన పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నానని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... "మహిళల పట్ల వైసీపీ నేతల తీరు అత్యంత సిగ్గుచేటు. సమాజంలో ఇలాంటి వ్యాఖ్యలకు ఏమాత్రం స్థానం లేదు" అని అన్నారు. మహిళలను ఉద్దేశించి అవమానకరమైన పదాలు వాడినంత మాత్రాన వారి విలువ ఏమాత్రం తగ్గదని స్పష్టం చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలు స్త్రీల గౌరవాన్ని ఎప్పుడూ ఉన్నత స్థానంలో నిలబెట్టాయని గుర్తుచేశారు. స్త్రీల గౌరవానికి భంగం కలిగించే ఏ ప్రయత్నాన్నైనా ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలకు మద్దతుగా, వారి గౌరవాన్ని కాపాడటానికి అందరం ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందని భువనేశ్వరి చెప్పారు.

## మానవతా దృక్పథంతో కూల్చివేత చర్యలను నిలిపివేశాం

హైదరాబాద్: పాతబస్తీలోని సూరం చెరువు పరిరక్షిత ప్రాంతంలో (ఎఫ్‌టీఎల్) ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిర్మించిన ఫాతిమా కాలేజీ కూల్చివేతకు సంబంధించి వెల్లువెత్తుతున్న విమర్శలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. సామాన్యుల నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు, ఒవైసీ కాలేజీ విషయంలో ఎందుకు మినహాయింపు ఇస్తున్నారని వస్తున్న ప్రశ్నలకు ఆయన వివరణ ఇచ్చారు. ఈ విషయంపై ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ... "ఫాతిమా కాలేజీని ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించినందున గత ఏడాది సెప్టెంబర్‌లోనే కూల్చివేసేందుకు ప్రయత్నించాం. అయితే, ఆ కాలేజీలో 10,000 మందికి పైగా పేద ముస్లిం బాలికలు, యువతులు కేజీ నుంచి పీజీ వరకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారని మా దృష్టికి వచ్చింది" అని తెలిపారు. పేద ముస్లిం మహిళల అభ్యున్నతికి ఈ విద్యాసంస్థ ఎంతో దోహదపడుతోందని ఆయన అన్నారు. ఒక సామాజిక ప్రయోజనం కోసం నడుస్తున్న సంస్థ కావడంతోనే మానవతా దృక్పథంతో ఆలోచించి కూల్చివేత చర్యలను నిలిపివేశామని రంగనాథ్ వివరించారు. అయితే, ఇతర ఎంఐఎం నేతల అక్రమ నిర్మాణాల విషయంలో కఠినంగానే వ్యవహరించామని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కబ్జా చేసిన అనేక భారీ నిర్మాణాలను కూల్చివేశాం. సుమారు రూ.1000 కోట్ల విలువైన ఆస్తులను మజ్లిస్ నాయకుల నుంచి స్వాధీనం చేసుకున్నాం. చాంద్రాయణగుట్టలో ఓ ఎంఐఎం కార్పొరేటర్ స్థలాన్ని కూడా రికవరీ చేశాం" అని ఆయన గుర్తుచేశారు. కేవలం సామాజిక కారణాలతోనే ఫాతిమా కాలేజీపై చర్యలు తీసుకోవడానికి వెనకడుగు వేస్తున్నామని, దీన్ని బలహీనతగా చూడవద్దని ఏవీ రంగనాథ్ పరోక్షంగా ప్రస్తావించారు.

## అంతరిక్షంలో రైతు అవతారం.. మెంతి, పెసర పండిస్తున్న శుభాంశు శుక్లా



ఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సరికొత్త ప్రయోగాలతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఆయన తాజాగా రైతు అవతారమెత్తి అంతరిక్షంలో మనందరికీ సుపరిచితమైన మెంతి, పెసర పంటలను పండిస్తున్నారు. గురుత్వాకర్షణ శక్తి లేని (జీరో గ్రావిటీ) వాతావరణంలో ఈ మొక్కల పెరుగుదల ఎలా ఉంటుందోనని ఆయన అధ్యయనం చేస్తున్నారు. ఈ ప్రయోగంలో భాగంగా, శుభాంశు శుక్లా గాజు పాత్రలలో మెంతి, పెసర విత్తనాలను నాటారు. ఐఎస్ఎస్‌లోని ప్రత్యేక నిల్వ ఫ్రీజర్‌లో వాటిని ఉంచి అవి మొలకెత్తే విధానాన్ని ఫొటోలు తీశారు. ఈ పరిశోధనలో ధార్వాడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రవికుమార్ హొసమణి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సుధీర్ సిద్దపురెడ్డి అనే ఇద్దరు శాస్త్రవేత్తలు శుక్లాకు సహకరిస్తున్నారు. యాత్ర ముగించుకుని భూమికి తిరిగి వచ్చాక, ఈ మొలకలలోని జన్యు మార్పులు, పోషక విలువలను విశ్లేషించనున్నట్లు యాక్సియం స్పేస్ సంస్థ తెలియజేసింది. వ్యవసాయ ప్రయోగాలతో పాటు శుభాంశు శుక్లా మరిన్ని కీలక పరిశోధనలు కూడా చేస్తున్నారు. జీరో గ్రావిటీలో ఆహారం, ఆక్సిజన్‌తో పాటు జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యంపై మైక్రోఆల్గేలను అధ్యయనం చేస్తున్నారు. అలాగే, మానవ మూలకణాలు (స్టెమ్ సెల్స్), వ్యోమగాముల మానసిక సామర్థ్యం, కండరాల పనితీరు వంటి అంశాలపైనా పరిశోధనలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రయోగాల గురించి శుక్లా మాట్లాడుతూ, "భూమిపై ఉన్న పరిశోధకులకు, అంతరిక్ష కేంద్రానికి మధ్య వారధిగా ఉంటూ ఈ పరిశోధనలు నిర్వహించడం గర్వంగా, ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. యాక్సియం-4 ప్రైవేట్ స్పేస్ మిషన్‌లో భాగంగా శుభాంశు శుక్లా గత వారమే మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఐఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే.

## అమెరికా వద్దు భారత్ ముద్దు.. వ్యూహం మార్చుకున్న చైనా..



ఢిల్లీ: భారతదేశంలోని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యూ జింగ్ మంగళవారం ఒక సున్నితమైన సందేశం ఇచ్చారు. యూ జింగ్ తన వ్యాఖ్యలను సోషల్ మీడియా వేదిక అయిన (ట్విట్టర్)లో పోస్ట్ చేస్తూ, "ఇరు దేశాల మధ్య సంబంధాలు అభివృద్ధి దశలో కీలక ఘట్టాన్ని చేరుకున్నాయి" అని పేర్కొన్నారు. అంతేగాక, ద్వైపాక్షిక బంధాన్ని మరింత పటిష్టంగా, పరస్పర గౌరవంతో నడిపించేందుకు చైనా అంకితభావంతో ఉన్నట్లు తెలియజేశారు. భారత్-చైనా సంబంధాలు ఇప్పుడు ఒక కీలక మలుపు దాటి ముందుకు సాగుతున్నాయని ఆమె అభిప్రాయం. ప్రస్తుతం ఈ రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలు ఒక్కోచోట తడబడుతున్నా, వాటిని స్థిరంగా, ఆరోగ్యంగా మలచుకునే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. చైనా ఈ మార్గంలో భారత్‌తో కలిసి ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో కొన్ని ఉద్రిక్తతలు, చర్చనీయాంశలు దేశాల మధ్య ఉదయించినా, యూ జింగ్ వ్యాఖ్యలు భారత్-చైనా మధ్య ఇంకా సంభాషణకు తలుపులు తెరిచి ఉన్నాయని సూచిస్తున్నాయి. దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయాలనే ఆశయంతో చైనా ముందుకు వస్తోంది. ఈ వ్యాఖ్యల ద్వారా మరోసారి స్పష్టమవుతోంది.

భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి చర్చలు:

ఇటీవల భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన మార్పులను మేము జాగ్రత్తగా గమనిస్తున్నాం. ఇరు దేశాలు శాంతి కోసం మాట్లాడుకుంటుండటం చక్కటి పరిణామం. చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం చైనాకు ఉంది. ఈ ప్రక్రియలో చైనా కూడా అవసరమైతే సహాయక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉంది, అని యూ జింగ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

భారత్-చైనా మధ్య వాణిజ్య సంబంధాలు:

ప్రస్తుతం ఒక ప్రత్యేక దశకు చేరుకున్నాయి. ఈ రెండు దేశాల మధ్య వాణిజ్య లోటు దాదాపు $99.2 బిలియన్లకు చేరింది. అంటే మన దేశం చైనాతో ఎక్కువ దిగుమతులు చేసుకుంటోంది, కానీ ఎగుమతులు మాత్రం తక్కువగా ఉన్నాయి. ఈ లోటు తగ్గించుకోవాలంటే పరస్పర సహకారం అవసరం. ఇటీవల చైనా రాయబారి షు ఫేహోంగ్ మాట్లాడుతూ, భారత్‌తో ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయాలని తమ దేశం ఆసక్తిగా ఉందని చెప్పారు. భారతీయ కంపెనీలు తమ ఉత్పత్తులను చైనా మార్కెట్‌లో విక్రయించేందుకు సహాయపడతామని, మన దేశ ప్రీమియం ఉత్పత్తులను కూడా చైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. భారత్‌లో కార్యకలాపాలు చేస్తున్న చైనా కంపెనీలకు కూడా సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అంటే - "మీ కంపెనీలకు మేము సహాయం చేస్తాం, మీరు కూడా మా కంపెనీలకు అవకాశం ఇవ్వండి" అన్నమాట. అంతర్జాతీయంగా అమెరికా పెంచిన టారిఫ్‌ల వల్ల వ్యాపారానికి కలిగిన గందరగోళం మధ్య, భారత్-చైనా కలిసి పనిచేస్తే రెండు దేశాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని చైనా భావిస్తోంది. మొత్తంగా, వ్యాపార సంబంధాలను సమతుల్యంగా, పరస్పర లాభంగా కొనసాగించాలని చైనా భారత్‌ను కోరుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్-చైనా మధ్య వాణిజ్య లోటు రికార్డు స్థాయికి చేరుకుంది. సుమారు $100 బిలియన్. వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, 2024-25లో భారత్ చైనాకు $14.25 బిలియన్ విలువైన ఉత్పత్తులు ఎగుమతి చేసింది, ఇది గత ఏడాది ($16.66 బిలియన్)తో పోలిస్తే 14.4% తగ్గుదల. అదే సమయంలో, 2024-25లో భారత్ చైనాతో $113.45 బిలియన్ విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది, ఇది గత సంవత్సరం ($101.73 బిలియన్)తో పోలిస్తే 11.5% పెరుగుదల. అంటే, భారత ఎగుమతులు తగ్గిపోగా, దిగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు $99.2 బిలియన్‌కి చేరుకుంది.

## కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది?: కవిత



హైదరాబాద్: గుజరాత్‌లో మరో వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా అంటూ ఘాటు విమర్శలు చేశారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు ఎందుకు కూలుతున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ఘటనతో బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్ మరోసారి బయటపడిందని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇలాంటి నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారుల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ) లేదా ఇతర ఏజెన్సీలతో ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. "మొన్న మోర్బీ వంతెన కూలి వందల మంది చనిపోయిన ఘటన మరువక ముందే, ఇప్పుడు గంభీర వంతెన కూలి పది మంది మృతి చెందడం బాధాకరం. బీజేపీయేతర రాష్ట్రాల్లో చిన్న సంఘటన జరిగితే రాద్ధాంతం చేసే కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఏం సమాధానం చెప్తుంది?" అని కవిత ప్రశ్నించారు. గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన మంగళవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో పలు వాహనాలు నదిలో పడిపోగా, సుమారు పది మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

# నేటి శుభోదయ దినపత్రికకు స్పందన


వార్త రాసేముందు పరిస్థితి

రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై9(నేటి శుభోదయ):నేటి శుభోదయ దినపత్రిక 8తేదీన బాబోయ్ నేతాజీనగర్, శ్రీరామ్ కాలనీ బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతాలు కంపుకంపు అంటూ ప్రచురించిన కథనానికి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ నుంచి అనువ్య స్పందన లభించింది వార్త కథనానికి స్పందించిన కమిషనర్ సానిటషన్ సిబ్బంది


అధికారులు చర్యలు తీసుకున్న చిత్రం

దృష్టికి తీసుకెళ్లి ఆగమేఘాలపై సమస్యను పరిష్కరించారు.అంటురోగాలు, విషజ్వరాలు ప్రభలే అవకాశం ఉందని వచ్చిన వార్తకు చెత్త చెదారం శుభ్రం చేసారు. రోడ్ వెంబడి పొంగుతున్న డ్రైనేజి సమస్యను సైతం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ శివరాజ్ గౌడ్ డిపార్ట్మెంట్ సిబ్బంది స్తంభించిపోయిన డ్రైనేజీ వ్యవస్థలను బాగు చేయడంతో సమస్య పరిష్కారం అయ్యింది. ఇక జిహెచ్ఎంసి అధికారులు రోగాలు వ్యాప్తి చెందకుండా ప్రతి చెత్త వేసే ప్రాంతాల్లో శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను చెల్లారు. నేటి శుభోదయం దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించినందుకు గాను మూడు బస్తీలవాసులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

# ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న టిఫిన్ సెంటర్ మూసివేహించిన

### డిప్యూటీ కమిషనర్ రవికుమార్




రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై9(నేటి శుభోదయ): వ్యాపారస్తులు జిహెచ్ఎంసి నుంచి ట్రేడ్ లైసెన్స్ లో ఇతర లైసెన్సులు పొందకుండా వ్యాపార సముదాయాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ అన్నారు. జిహెచ్ఎంసి ఆదేశాల మేరకు అత్తాపూర్ జంక్షన్ లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న అన్ను టిఫిన్ సెంటర్ కు ఆయన సిబ్బందితో కలిసి ముయించి వేశారు. ఈ టిఫిన్




సెంటర్ కు జిహెచ్ఎంసి నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దర్జాగా సెంటర్ ను నడుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. తమకు అందిన సమాచారం మేరకు ఈరోజు అత్తాపూర్ జంక్షన్ లోని అన్ని టిఫిన్స్ సెంటర్ ను మూసి వేయించామని ఆయన స్పష్టం చేశారు. ఇక ముందు కూడా ఎవరైనా వ్యాపార సముదాయాలు నిర్వహించేవారు తప్పనిసరిగా జిహెచ్ఎంసి నుంచి సంబంధిత ట్రేడ్ లైసెన్సులు తీసుకున్న తర్వాతే షాపులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. లైసెన్సులు లేకుండా వ్యాపార సముదాయాల నడిపిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని వాటిపై ఉక్కు పాదం మోపుతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. జిహెచ్ఎంసి సిబ్బంది సంబంధిత అధికారులు ప్రతి వ్యాపార సముదాయాలకు ట్రేడ్ లైసెన్సులు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని వాటి డేటు ముగిసినట్లయితే రెన్యువల్ చేసుకోవాలని సూచించాలని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొట్టి ఇలా చాటుమాటుగా వ్యాపారాలు నిర్వహిస్తే ఉపేక్షించబోమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. లైసెన్సులు తీసుకున్న తర్వాతే షాపులను ఏర్పాటు చేసుకోవాలని ఆయన వ్యాపారులకు పేర్కొన్నారు. లైసెన్సులు లేకుండా షాపులు నిర్వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంచిప్రభుత్వ పాలనకు ఏడాది...

### ఇంటింటి ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు...

### పోలవరంముంపు! నిర్వాసితుల సమస్యలపై మెమొరాండం...

### జనసేనపార్టీ అధ్యక్ష కార్యదర్శులు! ములకాల సాయికృష్ణ బాగుల అంజన్ రావు



వి.ఆర్.పురం,జులై9(నేటి శుభోదయ ప్రతినిధి): మంచి ప్రభుత్వపాలనకు ఏడాది పూర్తైన సందర్భంగా వరరామచంద్రాపురం మండలంలో విస్తృతంగా పర్యటన చేశారని,జనసేనపార్టీ అధ్యక్ష కార్యదర్శులు ములకాల సాయికృష్ణ,బాగుల అంజన్ రావు, స్పష్టం చేశారు.మంగళవారం మండలపర్యటనలో ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొన్నామని వివరించారు.మండల కేంద్రానికి చెందిన,దివ్యాంగురాలు అమరవరపు వసంతను, పరామర్శించారు.15,000/ పదిహేను వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరామని చెప్పారు. ఏడాది పూర్తయిన సందర్భంగా శాసన సభ్యురాలు






మిరియాలశిరీషా దేవి,ఇంటింటి ప్రచారానికి,ప్రజలు బ్రహ్మరథం పట్టారు.రోగికి గుండె ఆపరేషన్ కి! ముఖ్యమంత్రిసహాయనిధి రిలీఫ్ పండు,ఇప్పించాలని కోరామన్నారు.శబరి!గోదావరి వరదల దృశ్య వరదబాధితులకుఅన్నీవిధాలుగా!సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. వినతి పత్రం సమర్పించామన్నారు. కూటమిపార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీనాయకులు శాలువతో పుష్ప గుచ్ఛంతో ఘనంగా స్వాగతం పల కడంజరిగిందని.వివరించామన్నారు.ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీల,సోదే గంగాధర్,సహాయ కార్యదర్శిలు కొత్తూరి శేషు,ముంజపు శ్రీరామ్, యూత్ నాయకులు పెడపెట్ల పవన్ కళ్యాణ్,ముంజపు సాయిరాం, మామిళ్ళ వంశీ,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దవెల్లి గ్రామానికి డిఎంఎఫ్టీ నిధులు మంజూరు



**కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామానికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులు 13.30 లక్షలు ఈద్గాకు సీసీ రోడ్డు, ఫ్లోరింగ్ నిర్మాణానికి మంజూరు అయినట్లు షాద్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యండి. ఆమేర్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా నిధులు మంజూరు చేయడంపై ఆయన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరేష్ మరియు మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.**

# సుపరిపాలన తొలి అడుగు...

### పేదల సంక్షేమానికి ముందడుగు...

### శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి...



వి.ఆర్.పురం,జూలై 9(నేటి శుభోదయ ప్రతినిధి): రాష్ట్ర అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ వైపుగా దూసుకుపోతూ సుపరిపాలనకు తొలిఅడుగులువేస్తూ పేదల సంక్షేమానికి ముందడుగు వేస్తుందని,రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి బహిరంగ సభలో అన్నారు.సుపరిపాలన తొలి అడుగులు భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు శాసన సభ్యురాలు శిరీషదేవి,గతరెండు రోజులుగా విలీనమండలాల్లో పర్యటిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూమంగళవారం,బుధవారం, వరరామ చంద్రాపురంలోవిస్తృత పర్యటన చేశారు.రేఖపల్లి మండల ప్రజాపరిషత్ హాల్లో సమీక్షా సమావేశంలోమాట్లాడుతూ, శబరి, గోదావరి వరదబాధితులకు, ప్రభుత్వఅధికారులు, అధికారు లందరూ చిత్తశుద్ధితో పని చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నెల రోజులపాటు సెలవులు పెట్టకుండా విధులు నిర్వహించాలని కోరారు.వివిధ ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న అధికారులకు ప్రజలకు అందుబాటులోఉండాలన్నారు.వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చిన దరఖాస్తులనుస్వీకరించారు.అనంతరం చింతూరు మండలం




చేరుకున్నారు.నిమ్మలగూడెం,గ్రామంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జె.కె.సి.టి.ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం నాయకులు మహమ్మద్ జమాల్ ఖాన్,ఏర్పాటుచేసిన బహిరంగసభ కార్యక్రమంలో పాల్గొన్నారు.సభకు మాజీ మండలాధ్యక్షులు యండి జహంగీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు శిరీష దేవి,కార్యకర్తలనుప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఎంతో ప్రాముఖ్యతతో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దీపంపథకం ఇతర ప్రభుత్వ పథకాలు సబ్సిడీ డబ్బులు పోస్టల్ డిపార్ట్మెంట్లో ఖాతాలల్లో పడుతున్నాయని సబ్సిడీ డబ్బులు పడటంలేదని పలువురుఆరోపణ చేస్తున్నారని పోస్టలా? తాలను పరిశీలించుకోవాలన్నారు.తల్లికి వందనంపథకంలో కుటుంబంలో ఉన్న చదువుకుంటున్న విద్యార్థులందరికీ తమప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని,గతప్రభుత్వం కేవలం ఒకరికి లేదా ఇద్దరికీ మాత్రమే డబ్బులు చెల్లించి గొప్పలు చెప్పుకోవడం జరిగిందన్నారు. ఆగస్టు 15వతేదీ నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూటమి ప్రభుత్వం ప్రవేశపడుతుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.మన్యసీమలో మన్యప్రజలకు ఆయుర్వేద వైద్యులు ఎండి జమాల్ ఖాన్ చేస్తున్న సేవలుఅమోఘమని నిస్వార్థంగాప్రజలకుసేవలు అందిస్తూ!నిరుపేద కుటుంబాలలో పిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారని,అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి కావలసిన రేకులు ఇనుప పైపులను అందిస్తున్నారని వరదలకు కొట్టుకుపోయిన ఇళ్లకు ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసరాలు అందజేస్తున్నారని, కుటుంబ పెద్దలు మరణిస్తే పేదలకు ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం తక్షణం అందజేయడం జరుగుతుందని, త్రాగునీటి సమస్య ప్రజలు అడిగినదే తడవుగా హ్యాండ్ బోర్లను వేయించారని ఇలాగే అనేక కార్యక్రమాలను




ఆయన చేస్తున్నారని ఇటువంటి మహోన్నత వ్యక్తి సేవలు పార్టీకి ఎంతైనా అవసరమని ఆమె సందర్భంగా కొనియాడారు. అనంతరం శాసనసభ్యురాలు శిరీష దేవికి,జమాల్ ఖాన్ జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు.అనంతరం సీనియర్ తెలుగుదేశం నాయకులు తివారి మధుసూదనరావు,ఇటీవల మృతి చెందడంతో బాధ్యత కుటుంబానికి శిరీష దేవి జమాల్ ఖాన్, తెలుగుదేశం పార్టీనాయకులువెళ్లి పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చి తాము్న



మని భరోసా కల్పించారు.ఎస్టీ కాలనీలో ముత్యాలమ్మ గద్దెవద్దకు వెళ్లికుంకుమతిలుకుమాసమర్పించి హారతి ఇచ్చారు.ఎస్టీ కాలనీ ప్రజలతో ఆమె సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో వరరామచంద్రాపురం,నాయకులు అధ్యక్ష కార్యదర్శులు ఆచంట శ్రీనివాసరావు,బురఖా కన్నారావు,జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,సొసైటీ చైర్మన్ గొంధి చంద్రయ్య,బొర్రా నరేష్ కుమార్,మాజీ జెడ్పీ.టి.సి, ముత్యాల రామారావు, సీనియర్నాయకులు బొర్రా నరసింహారావు, మాజీ అధ్యక్షులు జంగాల మల్లీకార్జునరావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం ఇంచార్జీ బీరక సూర్య ప్రకాశ్ రావు,యూత్ నాయకులు ముత్యాల సిద్ధార్థ (సిద్దు)మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్ర శేఖర్,జన సేన,పార్టీ నాయకులు,ములకాల సాయికృష్ణ,బాగుల అంజన్ రావు, బాగుల ప్రమీలరాణి,అధికారులు, ఎం.పి.టి.సి, వేగి నాగేశ్వరరావు, అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎం.పి.టి.సి, దొంతమంగేశ్వరరావు, ముప్వ శ్రీనివాసరావు, ఓబులేనేని రామారావుచౌదరి,వల్లభ చందు,పుట్టి రమేష్,కిలారి వెంకన్న,గడేసుల రంజిత్ కుమార్,మల్లెల్లి వెంకటేశ్వరరావు,మంగ వేణి పాల్గొన్నారు.

# బండ్లగూడ నగరపాలక సంస్థ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ లో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెట్టుపై ప్రజలకు అవగాహన కల్పించిన కమిషనర్ శరత్ చంద్ర




బండ్లగూడ ప్రతినిధి.జులై9(నేటి శుభోదయ): తెలంగాణ అవతరణ దినోత్సవం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ఒక మార్పు అభివృద్ధికి మలుపు"కార్యక్రమానికి శ్రీకారం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా బండ్లగూడ నగరపాలక సంస్థ కమిషనర్ బి, శరత్చంద్ర కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తలపై పూర్తి అవగాహన కల్పించారు. కమీషనర్ - డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ గారి ఆదేశముల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో 9వ డివిజన్ లోని శివ సాయి కాలనీ లో తడి చెత్త పొడి చెత్త మరియు హానికారక చెత్త పై కాలనీ ప్రజలకు లికమీషనర్అవగాహన కల్పించి ఇంటింటి చెత్త సేకరణకు వచ్చే ఆటోలకు




చెత్తను వేరుగా చేసి అందించాలని ఆయన సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.జీ. యాదయ్య , ఏ.ఈఈ వి. రాజ్ కుమార్ , ఐ/సి ఎస్.ఐ జీ. వెంకట్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ ఎన్. వెంకటప్ప , బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ జవాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సంపదను సృష్టించేవారికే మా మద్దతు

### నల్ల చట్టాలను ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు



రాథోడ్, బోనకల్,**(నేటి శుభోదయ):** జులై 09: సంపద సృష్టించే శ్రామికులకే కలం కార్మికుల మద్దతు ఉంటుందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బుధవారం బోనకల్ సెంటర్ లో జరిగిన సార్వత్రిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. శ్రమతో సృష్టించిన సంపద కేవలం పది మంది చేతిలో బందీ అయిందనీ, ఆ పదిమందికి శ్రమ దోపిడీ చేసేందుకు మరింత ఊతం ఇచ్చేలా మోడీ ప్రభుత్వం తేవాలనుకుంటున్ననాలుగులేబర్ కోడ్ లు ఉన్నాయన్నారు. జర్నలిస్టులకు కూడా ఈ చట్టాలు ప్రమాదకరమేనన్నారు. సమాజంలో అత్యధిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే మోడీ మాత్రం కార్పొరేట్ లో సేవలో తరించడం దేశ భవిష్యత్తుకు, శ్రామికులకు అత్యంత ప్రమాదకరమన్నారు. సంఘీభావం తెలిపినవారి లో జిల్లా




కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బోయినపల్లి అంజయ్య, భూక్యా శ్రీనివాస్, కొణతాల నాగేశ్వరరావు, రేగళ్ళ శ్రీనివాస్ లు ఉన్నారు. సార్వత్రిక సమ్మెలో సిపిఎం, సిపిఐ, టీడీపీ, బీఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కార్యాలయం ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి




ఎన్టీఆర్ జిల్లా **(నేటి శుభోదయ):** తిరువూరు రాజుపేట లో ఘనంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కార్యాల యమును ప్రారంభించిన తిరువూరు శాసన సభ్యులు శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి సేవ చేస్తే నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సేవలు బాగున్నాయని కొనియాడారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణి చేసినారు, కార్యక్రమం నిర్వహించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఎ. పి. స్టేట్ కన్వీనర్ కోట రాధ ని అభినందించారు . ఈ సభలో డాక్టర్ దాసు, ఎ. పి. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ శిరీష , స్టేట్ జాయింట్ సెక్రటరీ రాంబాబు , ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ రమాదేవి , ఇంచార్జి కృష్ణవేణి , మీనా , జ్యోతి ప్రశాంతి , తిరువూరు మున్సిపల్ ఛైర్ పర్సన్ నిర్మల, మేరీ , మార్తమ్మ , లావణ్య , పాల్గొన్నారు .

# పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలో ఏరులై పారుతున్న మద్యం..?

### 24/7 బెల్ట్ షాపులమద్యం మాఫియా చేస్తున్నారు

### గల్లీకో బెల్టు-మందుబాబుల జేబులకు చిల్లి

### మద్యం షాప్ లో 20 రూపాయలు,

### బెల్ట్ షాపులో 50 నుంచి 70 రూపాయలు అధిక వసూళ్లు

### మాలుమూల ప్రాంతంలోనైనా 24 గంటలు మద్యం లభ్యం

### నెలవారీ మాములకు కక్కుర్తి పడ్డ ఎక్సైజ్ శాఖువిచ్చలవిడిగా గ్రామాల్లో ఏరులై పారుతున్న అనధికారమద్యం



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): పల్నాడు జిల్లాలో ఎక్కడపడితే అక్కడ దొరుకుతున్న మద్యం. పిల్లి కొట్టు మెకానిక్ షాపులు బడ్డీ కొట్టు సరుకులు కొట్టు అన్నిటిలో దొరుకుతున్న మద్యం మండలంలో ప్రభుత్వం టెండర్ల ద్వారా నిర్వహిస్తున్న ఐదు మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధర కంటే 20 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. బెల్టు దుకాణం దారులు 50 నుంచి 70 వరకు ఎంఆర్పి కంటే అదనంగా వసూలు చేస్తున్నారని ప్రజలు అన్నారు. 24 గంటలు గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తూ మూడు పూలు ఆరు కాయల మండలం లో మద్యం ఏరులై పారుతుందని పలు మహిళా సంఘాలు తెలిపారు. ఆరుగాలం కష్టపడి శ్రమించి సంపాదించిన సంపాదనంతా బెల్టు దుకాణాలకే తగలేస్తున్నారని మహిళలు తమ భర్తల పై మండిపడుతున్నారు. మండలంలో నాటు సారా తెలంగాణ మద్యం కూడా విపరీతంగా బహిరంగ ప్రదేశాల్లోనే ప్రదర్శిస్తూ అమ్మకాలు జరుపుతున్నారని విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులు ప్రతి బెల్టు నుంచి నెలవారి మామూలు వస్తువులు చేస్తున్న కూడా పట్టించుకుని అధికార యంత్రాంగం.

# చౌలపల్లిలో గొర్రెల మందపై కుక్కల దాడి - రూ.2 లక్షల నష్టం

### బాధిత రైతు ఎలిగపల్లి కృష్ణయ్యను పరామర్శించిన అందే బాబయ్య..



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): కేశంపేట మండలంలోని చౌలపల్లి గ్రామ శివారులో మంగళవారం అర్ధరాత్రి ఘటన చోటుచేసుకుంది. రైతు ఎలిగపల్లి కృష్ణయ్య వ్యవసాయ పొలంలో ఉన్న గొర్రెల మందపై మోసుకువచ్చిన కుక్కల గుంపు అకస్మాత్తుగా దాడి చేయడంతో మొత్తం 21 గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటనలో రైతుకు సుమారుగా రూ.2 లక్షల మేర ఆర్థిక నష్టం వాటిల్లింది.ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య గారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత రైతు కృష్ణయ్యను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్, రోళ్ళ రఘురాములు గౌడ్, కేశంపేట మండల అధ్యక్షురాలు రోళ్ళ రాధిక గౌడ్, నాయకులు,పద్మ కృష్ణయ్య, రమేష్ గౌడ్ పాండురంగారెడ్డి,కంచుకోట నర్సింలు వంకాడవత్ రెడ్డియా నాయక్,ఎస్. నర్సింహులు, రమేష్, ఆవుల శ్రీశైలం, వెంకటేష్, గడిగె లక్ష్మయ్య, ఎస్. సాయి రామ్, పీ. సాయి రామ్,మణికంఠ, తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇలాంటి ఘటనల వల్ల రైతులు తీవ్ర నష్టాల్లోకి వెళ్లిపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే సహాయాన్ని ప్రకటించి బాధిత రైతుకు న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు. పశువైద్య శాఖ తక్షణమే స్పందించి గ్రామంలో చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉన్న కోళ్లఫారాలే ఈ పెంచి పోషిస్తున్నాయని కోళ్లు చనిపోతే బహిరంగ ప్రదేశాల్లో పడేయటం వలన వాటిని తిని జంతువుల పై దాడి చేస్తున్నాయని మనుషులు మీద దాడి మనం పేపర్లలో రోజు చూస్తూనే ఉన్నామని దయచేసి వాటిపై చర్యలు తీసుకోవాలని రైతులను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని వారు అన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని సన్మానించిన టిడిపి నేతలు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): మాజీ శాసన సభ్యురాలు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి నెల్లూరు విచ్చేసిన సందర్భంగా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన వరికుంటపాడు మండల టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో తాతపూడి లాభాన్, నూనె ప్రసాద్, నందిపాటి ఆరోను, చేవూరి సుకుమార్, కొనిగ పోగు వెంగయ్య, బక్క ఆంథోనీ పలువురు వరికుంటపాడు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# నిరుపేద వైశ్యులను ఎల్లవేళలా ఆదుకుంటాం

### వైరా మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు



వైరా,(నేటి శుభోదయ): వైరా మండలం ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన కొణతాలపల్లి వెంకట సుబ్బారావు కోటేశ్వరి ప్రథమ కుమారుడు కొణతాలపల్లి వెంకట దినేష్ పుట్టినరోజు సందర్భంగా కొంకిమళ్ళ భాస్కరరావుపుట్టినరోజు సందర్భంగా వారి కొంకి మల్ల సైదేశ్వరి సహకారంతో మరియు దాతలసహకారంతో బస్వాపురంబాబు కుటుంబానికి 24000 రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు స్కూల్విద్యార్థిని విద్యార్థులకు కొణతాలపల్లి వెంకట సుబ్బారావు కుమారుడు దినేష్పుట్టిన రోజుసందర్భంగా యూనిఫామ్స్ అందజేశారు నరహరి తేజస్విని కుటుంబానికి కుట్టు మిషను అందజేశారుఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పు రావూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరుపేద వైశ్యులను ఆదుకుంటామని వారి కుటుంబ అవసరాల కోసం దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అదేవిధంగా ప్రతి వైశ్య సభ్యుడు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సేవలందించాలని మన సంపాదించిన దాంట్లో కొంతైనా సేవాకార్యక్రమాలకు కేటాయించాలని సూచించారు ఒకరి కొకరు సహాయపడినప్పుడే మానవసార్థకత లభిస్తుందని తద్వారా మానసిక సంతృప్తి కలుగుతుందని వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొప్పురావూరి వెంకటేశ్వరరావు తెలిపారు ఈ సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులను వారు అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు కోదండ రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు గజ్జల కృష్ణమూర్తి, కొదుమూరి రవి, రంగా సింహాద్రి, పెనుగొండ రామారావు, కాటేపల్లి రామకృష్ణ, రంగా జనార్ధన్, కొత్తూరి రమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి శివ, రాయల జగదీష్, గజ్జల నాగేశ్వరరావు, నాళ్ల గంగాధర్, గ్రంధి విశ్వేశ్వరరావు, భువనగిరి సతీష్ రాయల ప్రసాదరావు నగేష్ కొల్లా రాంబాబు శివశంకర్ కొప్పురావు శబరి నాథ్ కాజా సైదారావు తెల్లాకుల సందీప్ మిట్టపల్లి విజయ్ గజ్జల భాస్కర్ మిట్టపల్లి నరసింహారావు డోకుపర్తి మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.







# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి.

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు.




శంషాబాద్ ప్రతినిధి.జూలై9(నేటి శుభోదయ): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా శంషాబాద్ కేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు పాల్గొని మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు కార్మిక కోడ్ లను తెచ్చి కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలు నశించాలని అన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రోజురోజుకు కార్మిక వేతనాలు పడిపోతున్నాయని నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం ఆకాశానికి ఎక్కి పేద ప్రజలను కార్మికులను ఎక్కిరిస్తున్నాయని ఆయన తెలిపారు. కార్మికుల జీతభత్యాలు పెంచకుండా వారి మౌలిక వసతులును మెరుగుపరచకుండా ఈ దేశ అభివృద్ధి సాధ్యం కాదని దేశంలో కొనుగోలు శక్తి రోజు రోజుకు తగ్గిపోతున్నదని దేశంలో దారిద్రం నిరుద్యోగం పెరిగి దేశ అభివృద్ధి కుంటుపడుతున్నదని ఆయన అన్నారు. దేశ సంపదలో కీలకమైన శ్రమ పాత్ర పోషించే కార్మికులకు సంపదపై హక్కు లేకుండా పోయిందని పనిచేయని పెట్టుబడిదారులకు సంపాదపై హక్కు ఉండడంవల్ల సంపద కేంద్రీకృతమై పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆయన వాపోయారు. రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దోపిడి పీడనకు వ్యతిరేకంగా కార్మిక హక్కులకై ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు,రాజా నగర్ సిపిఐ మండల కార్యదర్శి కన్య నరసింహారెడ్డి, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ షఫీ, సత్యనారాయణ, కాజా,పాండు, భవన నిర్మాణ కార్మికులు మున్సిపల్ ఆశ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాల దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం

### కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

### రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి




రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై9(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి టి, ఆనంద్ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవాప్త సమ్మె పిలుపులో భాగంగా ఈరోజు అరంఘర్ చౌరస్తాలో ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు, కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని, ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించారన్నారు. కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కుయుక్తులు పన్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటినీ భూస్థాపితం చేయడమే పనిగా మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మిక కోడ్ లు అమలులోకి వస్తే 8 గంటల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుంద అని మండిపడ్డారు. సంఘాల రిజిస్ట్రేషన్లు-గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కులు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రజలంతా ప్రజాస్వామ్యం పై దాడిగా భావించాలన్నారు. బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టాలను పౌర హక్కులపై దాడికి ప్రయోగిస్తున్నారని. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం, కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి, తీవ్రమైన జైలుశిక్షలు, పెనాల్టీలు విధిస్తున్నారని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ కార్పొరేట్లు అంబానీ, ఆదానీ ల ప్రయోజనాల కోసమే,చట్టాల సంస్కరణలు తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రూ.26,000 కనీస వేతనం, 8 గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చెన్నయ్య, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు జి.సాయిలు, ఏ.రాజు, శ్రీకాంత్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్, శ్రీకాంత్, ఎల్లప్ప, వెంకటేష్, శేఖర్, విక్రం, అరుణ్, పెంటయ్య, నరసింహులు, నిరంజన్, మల్లారెడ్డి, కార్తీక్, శోభ, సునీత, లక్ష్మి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్మిక వర్గ ద్రోహి కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టండి

### సిపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డైమండ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి.జులై9(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం రామ్ చరణ్ ఆయిల్ మిల్ దగ్గర సిపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ70 బైక్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పరిశ్రమల మీదగా అరంఘర్ చౌరస్తా శివరాంపల్లి దానమ్మ దోపిడిమీదగా. దుర్గా నగర్ చౌరస్తా నుండి కాటేదాన్ సప్న థియేటర్ దగ్గరికి చేరుకున్నది అక్కడ నుండి పాదయాత్ర చేస్తూ సిఐటియు కార్యాలయానికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన సభ. లో పాల్గొని ఆయన మాట్లాడుతూ.... దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు దేశం అంతా తమ హక్కుల రక్షణ కోసం, లేబర్ కోడ్ల రద్దు కోసం జూలై 9న సార్వత్రిక సమ్మె చేస్తుంటే కార్మిక సంఘం అని చెప్పుకునే బి ఎం ఎస్ కార్మిక సమ్మెలో పాల్గొనకుండా ఇది రాజకీయ సమ్మె అంటూ కుంటి సాకులు చెప్పడం కార్మికులకు ద్రోహం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. పనిగంటలు 8 నుండి 10 గంటలకు అవసరమైతే 12 గంటలకు పెంచుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడులలో, రాష్ట్ర ప్రభుత్వం జీవో 282 ద్వారా చెబితే వారానికి 48గంటలు దాటదని కేంద్ర బీజేపీ




ప్రభుత్వం మరియు బి ఏం ఎస్ కార్మిక సంఘం చెప్పడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం.. వారానికి 48 గంటలు దాటితే ఓవర్ టైం పేమెంట్ వస్తుందని చెప్పారే తప్ప వారానికి 48 గంటలు మాత్రమే పనిచేయాలని కానీ, వారానికి మూడు రోజులు సెలవులు ఇస్తారని కానీ లేబర్ కోడ్ లలో ఎక్కడా చెప్పలేదని సత్యం కండ్లున్న ఈ కబోధులకు కనబడటం లేదా అని సిఐటియు ప్రశ్నిస్తుంది.రోజుకు 10 నుండి 12 గంటలు పని చేయాలని 6 గంటల తర్వాతే బ్రేక్ ఉంటుందని ప్రభుత్వం రాతపూర్వకంగానే చెబుతుంటే కార్మికుల తరపున మాట్లాడాల్సిన ఈ దివాలాకోరులు ప్రభుత్వానికి, కార్పొరేట్లకు మద్దతు పలకడం కార్మికుల పట్ల వీరికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది.. ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు రూ.178/-(నెలకు 4628/-) ఉంటే చాలని చెప్పిన మోడీ ప్రభుత్వం వీరికి ఆదర్శమట వేతనాల కోడ్ కు సామాజిక భద్రత కోడుకు తేడా తెలవని



ఈ తేడా గాళ్ళకు వేతనాలకోడు రూల్స్ లో కనీస వేతనాల నిర్ణయంలో డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములాను కానీ, సుప్రీంకోర్టు రాప్తా కోస్ - బ్రెస్ట్ కేసులో ఇచ్చిన తీర్పును గాని పరిగణలోకి తీసుకోకపోగా ఫ్లోర్ లెవెల్ కనీస వేతనం గురించి చెప్పి ఎన్ని సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెరగాలని పేర్కొనకపోవడం కార్మికులను మోసం చేయడమే ఇటువంటి కోడ్ ను బిజెపి ప్రభుత్వం మరియు వారి అనుబంధ యూనియన్ బి ఏం ఎస్ సమర్థించడం సిగ్గుచేటు అన్నారు. వాస్తవాన్ని కప్పిపుచ్చి ఐదు సంవత్సరాలకోసారి కేంద్ర ప్రభుత్వమే కనీసం పెంచుతుందని బీజేపీ. కేంద్ర ప్రభుత్వం బి ఏం ఎస్ వారు చెప్పడం వారి దివాలా కోరుతనానికి నిదర్శనం.. సామాజిక భద్రత కోడ్ బాగుందని చెప్పే వీరికి ఈ కోడ్ లో 12 శాతంగా ఉన్న పీఎఫ్ ను 10 శాతానికి తగ్గిస్తామని సెక్షన్ 16(1)ప్రకారం ఈ 10 శాతం కూడా తగ్గించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చింది కనబడలేదా? సెక్షన్ 15(1) ప్రకారం ఈపీఎఫ్, ఈపీఎస్, ఈ డి ఎల్ ఐ లను తనకు అవసరమైన విధంగా మార్చేందుకు, ఈఎస్ఐ కాంట్రిబ్యూషన్ రేటును నిర్ణయించేందుకు కేంద్ర ప్రభుత్వానికే అధికారం కట్టబెట్టిన విషయం వీరు చదవలేదా? అని సిఐటియు ప్రశ్నిస్తున్నది దీంతో ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డును, ఈఎస్ఐ గవర్నింగ్ బాడీని నామమాత్రం చేస్తున్న విషయం వీరికి అర్థం కాలేదా? గిగ్ వర్కర్స్ కు, కొంతమంది అసంఘటితరంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తున్నట్లు ఫోజు పెట్టి మొత్తం కార్మికుల సామాజిక భద్రతని నాశనం చేసే ప్రభుత్వ విధానం వీరికి నచ్చడం వీరి దివాలా కోరుతనానికి నిదర్శనం.. ఈ కోడ్ ల వల్ల యాజమాన్యాలు పర్మనెంట్ ప్లేస్ లలో ఫిక్స్ టర్మ్ కార్మికులను పెట్టుకొని యదేచ్ఛగా దోపిడీ చేసుకోవడానికి వీలు కల్పిస్తున్నారు.. 300 మంది లోపు కార్మికులు ఉన్న కంపెనీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే కార్మికులను తొలగించడానికి, లే ఆఫ్, మూసివేతలకు యాజమాన్యాలకు లైసెన్స్ ఇచ్చింది పారిశ్రామిక సంబంధాల కోడ్. అంతేకాక మెడికల్ కారణాలతో కార్మికుని తొలగిస్తే అది రిట్రెంచ్మెంట్ క్రిందికి రాదని సెక్షన్ 2 (3)లో పేర్కొన్నారు. మెడికల్ అన్ ఫిట్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో కార్మికులను తొలగించే అవకాశం యాజమాన్యాలకు ఇస్తే అది.బీజేపీ. %దీమీ% కు నచ్చుతుందట ఈ కోడ్ యూనియన్ల ఏర్పాటును, రిజిస్ట్రేషన్ ను, రిజిస్ట్రేషన్ కొనసాగింపును కఠిన తరం చేస్తుంది. ఇంతటి ప్రమాదకరమైన అంశాలు పొందుపరిచిన ఈ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మికులు సమ్మెకు పిలుపునిస్తే అది బి ఎం ఎస్ వారికి రాజకీయ సమ్మెగా కనబడుతుంది అంటే వీరిని ఏమనాలో కార్మికులే నిర్ణయించాలి బిజెపికి అంటగాగే బిఎంఎస్ వారి నుండి ఇంతకంటే ఏమి కొత్తది ఆశించగలం.. అందుకే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం రూ.26,000 కు పెంచాలని, ప్రభుత్వ రంగ విద్యా వైద్యం.పరిశ్రమలను ప్రైవేటు చేయొద్దని తదితర ప్రజోపయోగ డిమాండ్లపై జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సమ్మెలోఐఎన్ టి యు సి ట్రేడ్ యూనియన్., ఈ సమ్మెలో పాల్గొంటూ తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ 282 జీవోను అమలు చేస్తున్నట్టు పని గంటలు పెంచుతున్నట్టు జీవోను విడుదల చేసి అమలు జరపడం కోసం ప్రయత్నం చేస్తుంది వెంటనే ఆ జీవను రద్దు చేయాలి లేకపోతే బీజేపీకి కాంగ్రెస్కు తేడా ఏంటి అని నా ప్రశ్నించారు అలాగే ఎన్నికల్లో మేనిఫెస్టో ఇచ్చినటువంటి వాగ్దానాలు కార్మికులందరికీ అమలు జరపాలి ఆరు గ్యారెంటీలు అమలు జరపాలి లేని పక్షంలో రాష్ట్రంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్.కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి పిసికే భాస్కర్. ఇండస్ట్రీ నాయకులు ప్రవీణ్. సచిన్. కిషోర్. ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల కార్యదర్శి కాలే రాజు ఇమ్రాన్ ఎం రమేష్. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి వెంకటయ్య. బుగ్గన. రెక్య నాయక్. విజయ్ . శ్రీనివాస్ .యాదయ్య. రంగన్న. సిఐటియు సీనియర్ నాయకులు ఎన్ జంగయ్య. జిహెచ్ఎంసి యూనియన్ నాయకుల ఎస్ మోహన్. అంజయ్య. ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు. లక్ష్మీరాణి. సబిత. అంగన్వాడి యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు. అనిత. శోభన. బేగం. సుమలత. కాటేదాన్ రామ్కీ డంపింగ్ యార్డ్ దానమ్మ జోడి డంపింగ్ యార్డ్ యూనియన్ నాయకులు బాలకృష్ణ. మోహన్. శంకర్. ముజాహిద్ ఖాన్. జహంగీర్ .ఇమ్రాన్. కాటన్ శానిటేషన్ యూనియన్ నాయకులు బాబు. రమ్య.ఈరోజు తో పాటు 300 మంది కార్మికులు పాల్గొని సభలో ర్యాలీలో పాల్గొన్నారు.

# భారతదేశంలోనే అత్యంత అధునాతన ఏఐ -ఆధారిత రోబోటిక్ సర్జరీ సిస్టమ్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ

### స్ట్రైకర్స్ మాకో రోబోటిక్ సిస్టమ్ ప్రారంభం ఇది ఖచ్చితమైన ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సల దిశగా ఒక పెద్ద ముందడుగు




సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** హైదరాబాద్, జూలై 9, 2025: కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ , వైద్య రంగంలో మరో ముందడుగుగా, అత్యాధునిక లిఏఐ ఆధారిత స్ట్రైకర్ మాకో రోబోటిక్ సర్జరీ సిస్టమ్‌లిను ప్రారంభించింది. ఇది తెలంగాణలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలకు ఒక కొత్త దశను ప్రారంభించింది. ఈ సాంకేతికతను లిశేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ అరెకపూడి గాంధీ మరియు క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వరుణ్ ఖన్నాలితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, గ్రూప్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ అశోక్ రాజు గొట్టెముక్కల, డాక్టర్ వాసుదేవ జువ్వాడి, డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ శరత్ బాబు, ఇతర సీనియర్ డాక్టర్లు మరియు ఆసుపత్రి




సిబ్బంది పాల్గొన్నారు. మాకో రోబో కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలో మరింత ఖచ్చితత్వం మరియు ప్రతి రోగికి తగిన విధంగా చేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల శస్త్రచికిత్స ఫలితాలు మెరుగవుతాయి, రోగులు త్వరగా కోలుకుంటారు. ఈ కార్యక్రమం ద్వారా కేర్ హాస్పిటల్స్ అధునాతన సాంకేతికతను తీసుకురావడంలో, రోగుల అవసరాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంలో తన నిబద్ధతను చూపుతోంది. ఈ ప్రారంభోత్సవంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ – "తెలంగాణ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో అధునాతన ఏఐ ఆధారిత రోబోటిక్ సాంకేతికతను జోడించడం, తదుపరి తరం వైద్య సాంకేతికతను స్వీకరించడంలో మన రాష్ట్రం చేసిన ప్రగతిని సూచిస్తోంది. రోగులకి మెరుగైన ఫలితాలు అందించడంలో, మరియు వైద్యరంగంలో ఉన్నత ప్రమాణాలను స్థాపించడంలో కేర్ హాస్పిటల్స్ చేస్తున్న కృషిని నేను అభినందిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే స్ట్రైకర్ మాకో రోబోటిక్ సిస్టమ్, శస్త్రచికిత్సను ఇంకా ఖచ్చితంగా చేయడంలో సహాయపడుతుంది. ఇది రోగికి సరిపోయేలా ప్రణాళిక రూపొందించి, శస్త్రచికిత్స సమయంలో తక్షణ నిర్ణయాలు తీసుకుంటుంది. ఇది ముఖ్యంగా మొత్తం మోకాలి, పాక్షిక మోకాలి, తుంటి మార్పిడి శస్త్రచికిత్సలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని వల్ల రోగులు త్వరగా కోలుకోవచ్చు, నొప్పి తక్కువగా ఉంటుంది, అలాగే మంచి దీర్ఘకాలిక ఫలితాలు అందుతాయి.

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో పనిచేసే ఈ రోబోటిక్ శస్త్రచికిత్స సిస్టమ్ ముఖ్య లక్షణాలు ఇలా ఉన్నాయి:

రోగికి అనుగుణంగా, ఏఐ ఆధారంగా 3డి సీటీ స్కాన్‌ను ఉపయోగించి శస్త్రచికిత్స ప్రణాళిక తయారు చేయబడుతుంది శస్త్రచికిత్స సమయంలో, మరింత ఖచ్చితంగా చేయడానికి రోబోటిక్ మార్గదర్శకత మరియు హాప్టిక్ ఫీడ్‌బ్యాక్ (స్పర్శ ఆధారిత సూచనలు) అందించబడతాయి ఎముకను తక్కువగా తొలగించడం వల్ల, మృదు కణజాలానికి హాని తక్కువగా జరుగుతుంది ఇంప్లాంట్‌ను సరైన స్థానంలో ఏర్పాటు చేయడం వల్ల మంచి దీర్ఘకాలిక ఫలితాలు లభిస్తాయి రోగి త్వరగా కోలుకోవచ్చు, ఆసుపత్రిలో ఉండే సమయం కూడా తగ్గుతుంది క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ... ఆరోగ్యరంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ కీలకంగా మారుతున్నాయని అన్నారు. "ఏఐ, రోబోటిక్స్ ఇక భవిష్యత్ సాంకేతికత కాదు... ఇవే ఇప్పుడు జరుగుతున్న యథార్థం. ఇవి ఖచ్చితమైన వైద్యం, శస్త్రచికిత్సా విధానాలను ఆచ్చర్య పరిచే దిశగా వేగంగా మార్పులు తీసుకొస్తున్నాయి. కేర్ హాస్పిటల్స్‌లో స్ట్రైకర్ మాకో రోబోటిక్ సిస్టమ్ ప్రవేశపెట్టడం, ఏఐ సాంకేతికత రోగి భద్రత, శస్త్రచికిత్స ఖచ్చితత్వం, క్లినికల్ సామర్థ్యాన్ని ఎలా పెంచుతుందో స్పష్టంగా చూపిస్తోంది. వైద్య శాస్త్రాన్ని సాంకేతికతతో మిళితం చేస్తూ సమగ్ర వైద్యం అందించే ప్రయాణంలో భాగంగా ఉండటం గర్వకారణం" అని తెలిపారు. స్ట్రైకర్ బీయూ డైరెక్టర్ శ్రీ మను కండ్‌పాల్ ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, "హైటెక్ సిటీలోని కేర్ హాస్పిటల్స్‌కి మా మాకో రోబోటిక్ సిస్టమ్‌ను అందించడం మాకు గర్వంగా ఉంది. ఇది భారతదేశంలో ఆర్థోపెడిక్ చికిత్సలో మార్పుకు దారి చూపే మా ఉమ్మడి లక్ష్యానికి నిదర్శనం. ఈ భాగస్వామ్యం ద్వారా ఖచ్చితమైన, వ్యక్తిగత పరిష్కారాలను అందించే అత్యాధునిక సర్జరీలను అందించగలమన్న నమ్మకాన్ని నొక్కిచెప్పుతుంది. భవిష్యత్తులోనూ రోబోటిక్స్, ఏఐ సహాయంతో మరింత మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులు, వైద్యులకు సహకరించడం మా లక్ష్యం" అని చెప్పారు. హైటెక్ సిటీలోని కేర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్స్ క్లినికల్ డైరెక్టర్ – సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ గొట్టెముక్కల అశోక్ రాజు మాట్లాడుతూ, "మాకో రోబో టెక్నాలజీ వల్ల మానవ నైపుణ్యానికి రోబోటిక్ ఖచ్చితత్వం తోడై పని చేస్తోంది. ఇది ప్రతి రోగికి ప్రత్యేకంగా చికిత్స అందించేలా చేస్తుంది, శస్త్రచికిత్స ఖచ్చితంగా జరగడం వల్ల నొప్పి తక్కువగా ఉంటుంది, కోలుకోవడం కూడా త్వరగా జరుగుతుంది. కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలో ఇది ఒక పెద్ద మార్పు తీసుకొస్తోంది." అని అన్నారు. ఈ కొత్త సాంకేతికతతో, కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ రోబోటిక్ శస్త్రచికిత్సలలో ముందున్న ఆసుపత్రిగా తన స్థానం మరింత బలపరిచింది. అందరికీ అత్యాధునిక సాంకేతికతతో మెరుగైన వైద్యం అందించాలనే తన లక్ష్యాన్ని మరోసారి నిరూపించింది.

# సమాజం పట్ల ప్రతి ఒక్కరు మానవత్వం ....

### సేవా తత్వం కలిగి ఉండాలి

### ఎం భీమా నాయక్ (సర్కిల్ ఇన్స్పెక్టర్ పామూరు)



**(నేటి శుభోదయ):** సమాజం పట్ల వ్యవస్థల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వం సేవా తత్వం కలిగి ఉండాలని పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ అన్నారు. విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉన్న సమాజం పట్ల, ఆధ్యాత్మికత పట్ల సిఐ భీమా నాయక్ సమయం కేటాయిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు. ఆ క్రమంలో బుధవారం పామూరు కస్తూర్బా గాంధీ విద్యాలయానికి 4 సీలింగ్ ఫ్యాన్లు ను ఆయన బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా కస్తూర్బా ప్రిన్సిపల్ కటకం సజన, కస్తూర్బా సిబ్బంది సిఐ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పామూరు కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని పలుదపాలు సందర్శించినట్లు తెలిపారు. ఇక్కడి వాతావరణం, విద్యార్థినుల క్రమశిక్షణ విధానం, భోజన సౌకర్యం, విద్యా విధానం, పరీక్షల ఫలితాలు చాలా బాగున్నవని అన్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా ప్రిన్సిపల్ మరియు సిబ్బందిని ఆయన అభినందించారు



# విద్యుత్ అంతరాయానికి శాశ్వత పరిష్కారం చూపిన చుంచు కొండయ్య



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): పామూరు మండలం కంబాలదిన్నె గ్రామంలో తరచూ విద్యుత్ అంతరానికి కారణం అవుతున్న చిల్ల చెట్లను జెసిబి ల సహాయంతో తొలగించి విద్యుత్ అంతరాయాల కు శాశ్వత పరిష్కారం చూపిన మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య. ఈ సందర్భంగా గ్రామస్తులు చుంచు కొండయ్యకు ధన్యవాదాలు తెలిపారు

# సువిశాల ప్రాంగణం

ఆహ్లాదకరమైన వాతావరణం

250 మందికి పైగా విద్యార్థినిలతో అలరారుతున్న పామూరు కస్తూర్బా గాంధీ విద్యాలయం




నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): సువిశాల ప్రాంగణం, సి ఎస్ పురం వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడం, పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం, మంచి క్రమశిక్షణ, పూర్తి రక్షణ లో పామూరు కస్తూర్బా గాంధీ విద్యాలయం అలరారుతున్నది. 250 కి పైగా విద్యార్థినులు 14 మంది అధ్యాపక సిబ్బంది తో ఉన్నతమైన విద్యనందిస్తూ, మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధిస్తూ, విద్యార్థినులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసుపోని విధంగా పామూరు కస్తూర్బా గాంధీ విద్యాలయం నిలిచింది అని విద్యార్థినుల తల్లిదండ్రులు వ్యాఖ్యానిస్తున్నారు. పామూరు కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులను చేర్పించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రైవేటు పాఠశాలల కన్నా మొగ్గుచూపడం కస్తూర్బా ఫలితాలకు నిదర్శనం అని వారన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థినుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరుకుందాం






## అంకితభావంతో పనిచేసే ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి

**బ్రదర్ రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన బెస్ట్ అవైలబిలిటీ స్కీం తల్లిదండ్రులు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, జూలై 09, (నేటి శు భోదయ),: గత తొమ్మిది సంవత్సరాల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం ద్వారా నిరుపేద ఎస్సీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందించడం జరుగుతుందని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం, బిఏఎస్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట శివ శంకర్ అన్నారు బుధవారంబెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రమ శిక్షణతో పాటు మంచి విద్యను అందిస్తున్న సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ లో గల సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో జరుగుతుందని. ప్రభుత్వం నుంచి గత మూడు సంవత్సరాలుగా స్కూల్ యాజమాన్యానికి యాజమాన్యానికి 70 లక్షలు రావలసి ఉండగా, రాకపోయినా మిగతా పిల్లలతో సమానంగా ఎక్కడ తక్కువ చేయకుండా నిరుపేద ఎస్సీ విద్యార్థులను ఎక్కడా లోటు లేకుండా పుస్తకాలతో పాటు బట్టలు ఇచ్చి గత తొమ్మిది సంవత్సరాల నుంచి మంచి విద్యతో విద్యార్థులను తీర్చిదిద్ది గత నాలుగు సంవత్సరాల టెన్త్ క్లాస్ లో బిఏ స్కీం విద్యార్థులందరూ 515 మార్కుల పైబడి ఐదుగురు విద్యార్థులకు 440 ఐదుగురు విద్యార్థుల కు మంచి మార్కులు వచ్చేలా నిరుపేద ఎస్సీ విద్యార్థులను తీర్చిదిద్దిన సెయింట్ జోసెఫ్ స్కూల్ యాజమాన్యం సెయింట్ జోసెఫ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి బ్రదర్ కి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల కు అందరూ పేద నిరుపేద విద్యార్థులు పేద ప్రజల పట్ల తమ ఔన్నత్యాన్ని చాటుకోవడం జరిగిందని ఇదే పద్ధతి కొనసాగిస్తు మంచి నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణతో సామాజిక విలువల తో కూడిన విద్య వల్ల సమాజం లో బాధ్యత గల పౌరులుగా తయారవ్వడానికి సెయింట్ జోసఫ్ హై స్కూల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా బ్రదర్ రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఇదే పట్టుదలతో మరో ఐదు సంవత్సరాలు ప్రిన్సిపాల్ గా కొనసాగాలని సెయింట్ జోసెఫ్ స్కూల్లో విద్యార్థుల ను ఎంతో పట్టుదలతో క్రమశిక్షణతో విద్యార్థులను మంచి విద్యను అందిస్తున్నారని రాజశేఖర్ రెడ్డి బ్రదర్ వచ్చిన తర్వాత వరుసగా మూడు సంవత్సరాలు టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎంతో క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందిస్తూ టెన్త్ క్లాస్ లో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం బి ఏ ఎస్ పేరెంట్స్, విద్యార్థులు అత్యధికంగా టెన్త్ క్లాస్ బి ఏ ఎస్ విద్యార్థులు పదిమందికి 10 మందిలో ఐదుగురు 530 పైబడి మార్కులు మిగతా ఐదుగురు విద్యార్థులు 440 మార్కులు పైబడి సాధించినందు కు కృషి చేసిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు కందుల గురుమూర్తి,కత్తి భాస్కర్, తిట్ల శంకర్,తీట్ల లీలా, సరోజ సంతోష్, లక్ష్మీ , నమిల్ల రాము,దుర్గాభవాని, భాగ్య , తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి




ఏన్కూర్, **(నేటి శుభోదయ):** ఆశా వర్కర్స్ యూనియన్ అనుబంధం సిఐటియు ఏన్కూరు మండల 9 వ మహాసభ లక్ష్మీ అధ్యక్షతన సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు ఏన్కూరు మండల కన్వీనర్ వేర్పుల రాములు మాట్లాడుతూ ....ఆశా కార్యకర్తలు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్లు గా పని చేస్తూ అనేక ప్రభుత్వ కార్యకలాపాలలో పాల్గొంటున్నప్పటి కీ రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలతో వెట్టిచాకిరి చేయిస్తూ వారికి అరకొరగా వేతనాలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫిక్స్ వేతనం వస్తాము అని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నేటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని,ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వారికి ప్రతి నెల మొదటి తేదీన జీతాలు ఇవ్వాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని లేదంటే ఆగస్టు చివరి వారంలో సమ్మెలోకి వెళ్తామని ప్రకటించారు. అనంతరం ఈ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా మోదుగు లక్ష్మి, కిన్నెర అనురాధ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా బి విజయ, ఈ సంగీత, లక్ష్మి, పి .విజయ ,బి సరోజ, ఎన్నిక అయ్యారు. అనంతరం ఈ మహాసభను ఉద్దేశించి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బానోత్ అమల మాట్లాడుతూ...ఆశా వర్కర్లు అంటే ఈ ప్రభుత్వాలకు చిన్న చూపుగా ఉందని సీజనల్ వ్యాధులు సంక్రమిస్తుంటే తమ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు అనేక సేవలు అందించిన , ప్రభుత్వం మాత్రం ఆశ వర్కర్ల గుర్తించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రశాంతి ,భవాని ,మౌనిక, లక్ష్మి ,బేబీ, సరోజ, తదితరులు పాల్గొన్నారు




## మంథని మున్సిపల్ కమిషనర్ ని సన్మానించిన

**బీసీ సెల్ నాయకులు - డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు జి.కిషన్ జి**



మంథని, జూలై - 09 (నేటి శు భోదయ) : మంథని పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్. వెంకన్న ను బుధవారం మంథని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ పక్షాన మంథని డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు గోటికారి కిషన్ జి ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిషన్ జీ మాట్లాడుతూ....ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సూచనలు , ఆలోచనల మేరకు మంథనిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మంథని పట్టణ సుందరీకరణ చేసి పట్టణ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు భీముని లింగయ్య గౌడ్, వంగల తిరుమలేష్,బూడిద తిరుపతి,సిరికొండ నాగయ్య, పూసాల బాలాజీ,కొమురోజు వేణు, ములుగోజు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను హరించివేస్తున్న కేంద్రం

**కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న 'మోడీ సర్కార్' పై తిరగబడాలి.**

**ప్రైవేటీ కరణ ముప్పునుంచి ప్రభుత్వ సంస్థలను రక్షించుకుందాం.**

**కార్మికులు, కర్షకులు, ఉద్యోగులపై ముప్పేటదాడికి పాల్పడుతున్న కేంద్రం.**

**విపక్షాల జిల్లా నేతలు ఎస్ కె సాబీర్ పాషా, మచ్చ వెంకటేశ్వర్లు.**

**కొత్తగూడెంలో భారీ ర్యాలీ..**

**విజయవంతమైన సార్వత్రిక సమ్మె.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 09, ( నేటి శు భోదయ): కొత్తగూడెం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షణ, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుది బండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యాజమాన్యాల కు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా మార్చివేసిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కార్మికులు పనిగంటలు పరిమితి హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీసవేతనాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎనిమిది గంటల పనివిధానాన్ని రద్దు చేసి శ్రమ దోపిడీకి కేంద్రం తెరలేపిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, రూ.600కూలి చెల్లించాలని విపక్షాలు డిమాండ్ చేస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. రైతాంగా వ్యతిరేఖ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన సుదీర్ఘ ఉద్యమం సందర్భంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ హామీలను అమలుచేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తోందని, ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను పెట్టువాడిదారీ వర్గాలకు కట్టబెడుతోందని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన జోవో 21తో లక్షలాది మంది మోటారు కార్మికులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని, ధరల భారంతో పేద, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతుంటే కేంద్రానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. కేంద్రం తీరుకు నిరసనగా జరిగిన సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావలి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గౌనె మని, విజయలక్ష్మి, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను బానిసలుగా మార్చుతున్న కేంద్ర ప్రభుత్వం

**వైరా పట్టణంలో కదం తొక్కిన కార్మిక లోకం**

**కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమాలు కొనసాగిస్తాం**

**అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు**




వైరా,**(నేటి శుభోదయ):** దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా సిఐటియూ, టియుసిఐ, ఐఎన్.టియుసి ఎఐటియుసి కార్మిక సంఘాలు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, డివైఎఫ్ఐ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ కేంద్రంలో స్థానిక బస్టాండ్ నుండి ఖమ్మం రోడ్డు ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైరా రింగ్ రోడ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికులు ప్రాణ త్యాగం చేసి బ్రిటిష్ కాలం నుండి నేటి వరకు సాధించుకున్న హక్కులు, చట్టాలు, 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ కార్మికులకు ఎటువంటి స్వతంత్రత లేని నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను బానిసలుగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ కార్మిక రంగం కదం తొక్కిందని అన్నారు. ఒక సంవత్సర కాలం పాటు రైతు ఉద్యమం మరో స్వతంత్ర ఉద్యమంగా సాగిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల గిట్టుబాటు ధరలకు చట్టబద్ధ కల్పిస్తానని, రైతాంగ సమస్యలు పరిష్కరిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చి మరలా అధికారంలోకి వచ్చిన మోడీ తను ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కార్మిక హక్కులు సాధించేంత వరకు రైతాంగ సమస్యలు పరిష్కారం కొసం దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ, సిఐటియూ, బిఆర్ఎస్ వర్కర్స్ యూనియన్, ఐయన్.టియుసి, ఏఐటీయూసీ, రైతు కూలీ సంఘం, పిఓఎల్, తెలంగాణ రైతు సంఘం, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ, ఆటో వర్కర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్, రిక్షా వర్కర్స్ యూనియన్, టిడిపి పార్టీ నాయకులు ఆవుల అశోక్, యలదండి బాబు, సుంకర సుధాకర్, అనుమోలు రామారావు, మద్దెల రవి, వీరబాబు, బొల్లేపల్లి శ్రీనివాసరావు, గారపాటి అశోక్, మిట్టపల్లి రాఘవరావు, యామాల గోపాలరావు, ఖాసిం, కొల్లా లక్ష్మీనారాయణ, తోట నాగేశ్వరావు, మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, మచ్చా మణి, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, బాణాలు వెంకట్రావమ్మ, తూము సుధాకర్, షేక్ నాగుల్ పాషా, బాజోజి రమణ,కొంగర సుధాకర్, కామినేని రవి, యనమద్ది రామకృష్ణ, చిత్తారు మురళి, ఎస్.కె. నాగుల్ మీరా, రేణుక, బత్తుల ప్రమీల, నూకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విస్తృతంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విస్తృతంగాజరిగింది.**



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం) బుధవారం 45వ డివిజన్ పీరుతోట ప్రాంతంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... 49 డివిజన్ పీరుతోట ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. ప్రజలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ, వారి వద్ద నుండి సలహాలు, సూచనలు స్వీకరించటం జరిగింది. మహిళలకు తల్లికి వందనం, ఉచిత బస్సు పథకాల అమలు చేయటం పై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవంతో ముందుకు నడుపుతున్నారు. రాష్ట్ర మరియు నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ రోడ్డు, డ్రైన్లు మరియు కల్వర్టుల నిర్మాణంతో అభివృద్ధిలో దూసుకుపోతుంది. ఈ డివిజన్ లో పర్యటించినప్పుడు వీధి కుక్కల బెడద అధికముగా ఉందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. అయితే రాబోయే 2 నెలల్లో కుక్కల బెడద కూడా పరిష్కరిస్తాము. టిడ్కో ఇళ్ల సమస్యను పరిష్కరించి, అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తాం.

### సమాజంలో వైసీపీకి స్థానం లేదు

అధికారం పోయిందన్న అక్కసుతో వైసీపీ నేతలు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. జగన్ రెడ్డి ప్రజలను తొక్కుకుంటూ పోతే, ఆ పార్టీ మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు ఇష్టానుసారం మహిళల పట్ల నోరు పారేసుకుంటున్నారు. నిన్నటికి నిన్న ఒక బుద్ధి లేని, ఇంగిత జ్ఞానం, విచక్ష లేని వ్యక్తి మహిళా ప్రజాప్రతినిధి అయిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు చేస్తే, ఆ పార్టీ అధిష్టానం ఖండించకుండా ఉండటం, ఈ రోజుకి కూడా ప్రసన్నకుమార్ రెడ్డి తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని నిస్సిగ్గుగా ప్రకటించటం చూస్తే, వీరు ఎంత బరితెగించి ఉన్నారో అర్థం అవుతుంది. ఇటువంటి వ్యక్తుల పై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.



### విజిటింగ్ వీసా మీద వచ్చిన అంబటి రాంబాబు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు అంబటి రాంబాబు విజిటింగ్ వీసా మీద వచ్చిన ఒక యాత్రికుడు అని, 2029లో మరో యాత్రికుడు వస్తారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎమ్మెల్యే స్పందిస్తూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఇంచార్జిగా నియమించటానికే ఒక సంవత్సర కాలం పట్టింది. వైసీపీకి ఎన్నికల సమయంలో అభ్యర్థులు దొరక్క, వారు చేసిన అవినీతికి ప్రజలు ఓడిస్తారనే భయంతో జంబ్లింగ్ పద్ధతిలో జిల్లాలకు కూడా సంబంధం లేని అభ్యర్థులను పోటీకి పెట్టి 11 సీట్లకి పరిమితం అయ్యింది. సత్తెనపల్లిలో అవినీతికి పాల్పడిన వ్యక్తిని ఓడిస్తే, అతనిని గుంటూరు పశ్చిమకు తీసుకొచ్చి ఇంచార్జిగా పెడితే ప్రజలు విశ్వసిస్తారు అనుకోవటం అవివేకం. వైసిపి నేతల అవినీతి ఖండాంతరాలు దాటిందని, 2029 లో అంబటికి బదులు మరో వ్యక్తి వచ్చి పోటీ చేస్తారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, వడ్లమూడి వెంకటేశ్వరరావు, బెజవాడ రమ్య, ఈశ్వరచారి,రఫీ,నరసింహారావు, కృష్ణారెడ్డి, దుడికి సాంబయ్య, శోభారాణి, ములక సత్య వాణి,నాగుల్ మీరా,ఎలుకా వీరాంజనేయులు, మద్దిరాల మ్యానీ, కొమ్మినేని కోటేశ్వరరావు, దామచర్ల శ్రీనివాస్, కొల్లి అనిల్, పేరయ్య, భద్రయ్య, తెలగతోటి సుధీర్ సంజీవ్, కన్నసాని బాజి, వలి, కడియాల శ్రీదేవి, గుర్రం ప్రసాద్, మొవ్వ వేణు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను రద్దు చెయ్యాలి

### రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను వెనక్కి తీసుకోవాలి

### వ్యకాస జిల్లా కార్యదర్శి బూడిద గణేష్




మంథని, జూలై-09 (నేటిశుభోదయ): కార్మిక సంఘాలు దేశవాప్త సమ్మెకు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మంథనిలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ.... కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి రాజ్యాంగ విరుద్ధంగా అప్రజా స్వామ్యంగా కార్మికులకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని అన్నారు. ఈ లేబర్ కోడ్లు అమలయితే కార్మికులు కట్టు బానిసలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం భాగస్వామ్యం అవుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినాలుగా మార్చుతూ జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే నరేంద్ర మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 282ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రభుత్వాలు దిగచ్చేవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావురవి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజ్ కుమార్, నాయకులు చిప్పకుర్తి చందు, ఎడ్ల పెల్లి రాజయ్య, సుగుణ, కనకలక్ష్మి,సునీత మల్లీశ్వరి, రాజేశ్వరి,జ్యోతి,కొమురయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులే

### వందేళ్ల పోరాట చరితను నేటి తరాలకు అందిద్దాం

### వైరా మండల మహాసభలో దండి సురేష్




వైరా(నేటి శుభోదయ): హక్కుల కోసం పోరాడి సాధించింది కమ్యూనిస్టులేనని కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. అధికారం లేకపోయినా ప్రజల పక్షాన నికరంగా పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేసేది కమ్యూనిస్టులేనన్నారు. వైరా మండల సిపిఐ 17వ మహాసభ బుధవారం -మిట్టపల్లి రాఘవరావు, అమరనేని పరశురాం లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా వైరాలో జరిగింది. సభకు ముఖ్య అతిథిగా -హాజరైన సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం స్వాతంత్ర్యం అనంతరం ప్రజల కోసం పోరాడిన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి సంపూర్ణ స్వాతంత్ర్యానికి కమ్యూనిస్టులు పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో భూమి, భుక్తి, విముక్తి కోసం మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించిందని ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులు బలయ్యారని ఆయన తెలిపారు. గతంలో బ్యాంకుల జాతీయకరణ, భూ పంపిణీ లాంటి వాటిని సాధించామని ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం. పింఛన్ల పెంపుదల సాధించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే కార్మికులకు, కర్షకులకు హక్కులు సాధించబడ్డాయన్నారు.



వందేళ్ల పోరాట క్రమంలో చారిత్రిక పోరాటాలకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీకి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా గణనీయమైన బలం కలిగి అటు బిజెపి మతతత్వానికి ఇటు బూర్జువా పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం సాగిస్తుందని సురేష్ తెలిపారు. బిజెపి పాలనలో ఆర్థిక పరిస్థితులు దిగజారి సంపద ఒక శాతం మంది వద్ద పోగుపడుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక అంతరాలు పెరగడం, భవిష్యత్తులో అశాంతికి దారి తీస్తుందని సురేష్ తెలిపారు.




కాంగ్రెస్ పార్టీతో సిపిఐది ఎన్నికల అవగాహన మాత్రమేనని ప్రజలకు అమలు చేయాల్సిన సంక్షేమ పథకాల కోసం జరిగే పోరాటంలో రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా మహాసభలు 19, 20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని 600 -మంది ప్రతినిధులు మహాసభలకు హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. శత సంవత్సర ఉత్సవ ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని ఈ సందర్భంగా ఐదు లక్షల మందితో ప్రదర్శననిర్వహించనున్నామన్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, నాయకులు గారపాటి అశోక్,కొండారామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవిడ్ రాజు తదితరులు సిపిఐలో చేరారు.

## వైరా మండల సిపిఐ కార్యదర్శిగా యామాల గోపాలరావు



వైరా,(నేటి శుభోదయ): సిపిఐ వైరా మండల కార్యదర్శిగా యామాల గోపాలరావు మరోమారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ వైరా మండలంలో పార్టీ విస్తృతి కోసం పని చేయనున్నామన్నారు. పార్టీ కార్యాచరణను అమలు చేస్తామని గోపాలరావు తెలిపారు. మండల సహాయ కార్యదర్శిగా వెంకట నర్సింహారావు (ముతా కొండ) ఎన్నికయ్యారు.అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదాం ప్రజల హక్కులు, స్వేచ్ఛ, సంక్షేమం కోసం పోరాడిన అమరుల ఆశయ సాధనకు పునరంకితమవుదామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. త్యాగాల బాటలో నడిచి పేదల పక్షాన పని చేసిన ఐలూరి శ్రీనివాసరెడ్డి ధన్యుడు అన్నారు. వైరాలోని మధిర రోడ్డులో ఐలూరి శ్రీనివాసరెడ్డి స్మారక స్థూపాన్ని పునర్ నిర్మించగా బుధవారం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ ఐలూరి శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్టు పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలా పని చేశారని యువజన ఉద్యమంలో కూడా మధిర డివిజన్ నాయకునిగా పని చేశారన్నారు. 30 సంవత్సరాల క్రితం విద్యుత్ షాక్ తో మరణించిన శ్రీనివాసరెడ్డి నేటికి ప్రజల మదిలో ఉన్నారన్నారు. ఆయన కుటుంబ సభ్యులు పార్టీకి అంకితమై పని చేయడం అభినందనీయమని ముఖ్యంగా శ్రీనివాసరెడ్డి తనయుడు రాకేష్ రెడ్డి తీరు అభినందనీయమన్నారు. పాలక వర్గాలు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే అమరులకు మనమిచ్చే ఘన నివాళి అని హేమంతరావు తెలిపారు. స్తూప ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, ముతా కొండ, గారపాటి అశోక్, యాకూబ్ అలీ, అమరనేని పరశు రాములు, రాజేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రీన్ గుంటూరు లో ప్రజలు భాగస్వాములు కావాలి:మేయర్



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ ప్రకాశం): గుంటూరు నగరంలో మిషన్ గ్రీన్ ద్వారా 5 లక్షల మొక్కలు నాటడం ద్వారా గ్రీన్ గుంటూరు సాధన జరుగుతుందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహ్మద్ నసీర్ తెలిపారు. బుధవారం వారు కాకాని రోడ్, నందివెలుగు రోడ్, పొన్నూరు రోడ్లలో పర్యటించి, నగరంలోకి ప్రవేశ మార్గాలైన ప్రధాన రోడ్లకు ఇరువైపులా, సెంట్రల్ డివైడర్లపై మొక్కలు నాటడం, ఆక్రమణల తొలగింపు చేపట్టాల్సిన ప్రాంతాలను పరిశీలించారు. నగరంలో మిషన్ గ్రీన్ అమలుకు వార్డ్ ల వారీగా మొక్కలు నాటడంతో పాటు ప్రభుత్వ స్థలాల్లో, పార్క్ లలో, వాకింగ్ ట్రాక్ లలో, ప్రధాన, అంతర్గత రోడ్ల వెంబడి విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటునట్లు వారు తెలిపారు. అనంతరం సంగడి గుంట ముస్లిం శ్మశాన వాటికను పరిశీలించి, అందులో వీధి లైట్లు, పిచ్చి మొక్కల తొలగింపు, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఇష్టమైన కళ నైపుణ్యాలు సాధించాలి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, జూలై 09, (నేటి శుభోదయ), గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు వారికి ఇష్టమైన కళల పట్ల మక్కువ కలిగించి వారిలో దాగివున్న ప్రతిభా పాట వాలను, నైపుణ్యాల ను వెలికి తీసే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం అశ్వాపురం మండలంలోని గొందిగూడెం బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు తరగతి గదులు, వంటశాల, స్టోర్ రూమ్ లోని సామాగ్రి మరియు విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను ఆయన పరిశీలించారు. ముందుగా మూడో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు ఇంగ్లీష్ పదాలను బోర్డుపై వ్రాయించి వాటి అర్థాలను తెలుగులో చెప్పించుకున్నారు. అనంతరం 06వ తరగతి నుండి 10వ తరగతి వరకు నిర్వహిస్తున్న క్లాసులను ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధనా తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు వారికి అర్థమయ్యే రీతిలో ఇంగ్లీష్ పదాలను వారి చేత బోర్డుపై రాయించి వాటి అర్థాలను తెలుగులో పూర్తిగా చెప్పేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ సంవత్సరం ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాల తో పాటు అదనంగా విద్యార్థులకు ఇష్టమైన వ్యాసరచన, క్విజ్, నాటికలు, ఏకపాత్రాభినయాని కి సంబంధించిన కళల పట్ల అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వాటికి సంబంధించిన



ప్రణాళికలు రూపొందించి అన్ని పాఠశాలలకు పంపిస్తామని ఉపాధ్యాయులు తప్పని సరిగా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో తరగతి గదిలో కూర్చొని విద్యార్థులకు పలు సూచనలు ఇస్తూ చదువుతో పాటు మీకు ఇష్టమైన కళలలో నైపుణ్యాలు సాధించాలని, త్వరలో అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వారికి ఇష్టమైన కళల పోటీతో పాటు క్విజ్ మరియు వ్యాసరచన వివిధ వేషధారణ పోటీలు నిర్వహించేలా ప్రణాళికల రూపొందిస్తామని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని కనుక రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూడాలని, ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారము విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలని, ప్రతిరోజు తాజా కూరగాయలతో వంట చేయాలని, స్టోర్ రూమ్ లో ఉన్న వస్తువులు పాడు కాకుండా చూడాలని, ఎక్స్పైరీ డేట్ అయిన వంట సామానులు ఉంటే వెంటనే వాటిని తీసివేయాలని అన్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవకుండా సైడ్ డ్రైన్లు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కూర్చొని భోజనం



చేస్తూ ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారము అందిస్తున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం చందు, వార్డెన్ వెంకటేశ్వర్లు, సబ్జెక్ట్ టీచర్లు నాగులు, రాము, శోభన్ బాబు, కొండబాబు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వి పి ఆర్ కుటుంబాన్ని విమర్శించడం అంటే ఆకాశంపై ఉమ్ము వేయడమే

### మానవసేవే మాధవ సేవ అనేది విపిఆర్ కుటుంబ లక్ష్యం



### రావెళ్ల నాగేంద్ర జడ్పీటీసీ వరికుంటపాడు

నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): నెల్లూరు జిల్లాలోనే కాకుండా యావత్తు తెలుగు రాష్ట్రాలలో విపిఆర్ కుటుంబం పై ప్రత్యేకమైన అభిమానాన్ని కలిగి ఉంటారు. అందుకు కారణం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ల సేవాగుణం, దానగుణం. పదవిలో ఉన్నా లేకున్నా అధికారంలో ఉన్నా లేకున్నా కోట్లాది రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజలలో ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ప్రత్యక్ష దైవాలుగా వారిని భావిస్తారు అనడంలో అతిశయోక్తి లేదని వరికుంటపాడు జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర అన్నారు. అలాంటి కుటుంబంపై సభ్య సమాజం తలదించుకునేలా, సంస్కారం లేని మాటలు మాట్లాడి తన కుసంస్కారాన్ని రాష్ట్ర ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తెలియపరిచారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇలాంటి నాయకులపై, ముఖ్యంగా వైసిపి పై తిరుగుబాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఎన్నో అక్రమాలకు, మద్యం కుంభకోణాలకు, స్కాంలకు పెట్టింది పేరైన వైసీపీ నాయకులు మానవత్వం మూర్తిభవించిన గొప్ప మనుషులను విమర్శించడం, మహిళా అనే విచక్షణ కూడా లేకుండా పైశాచికంగా మాట్లాడడం వైసీపీ నేతలకే చెల్లుతుందని ఆయన అన్నారు. ఇలాంటి వ్యక్తులు భవిష్యత్తులో అసెంబ్లీకి పోవడం జరగదని ఆయన హెచ్చరించారు. అలాంటి నాయకులను ప్రోత్సహించిన వైసిపి అధిష్టానం కూడా ప్రజలకు దూరం కావడం ఖాయమని ఆయన అన్నారు.

## పంచాయతీల పురోగతి సూచించిన ఫార్మేట్ సకాలంలో అందించాలి

### ఎండివో. విమాదేవి




గుడివాడ, జులై 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పంచాయతీ పురోగతి సూచిక 2.0 మేరకు నిర్దేశించిన సమాచారం ను నిర్ణీత ఫార్మేట్స్ లో నింపి సకాలంలో సమర్పించాలని పెదపారుపూడి మండల అభివృద్ధి అధికారిని జె విమాదేవి పేర్కొన్నారు.ఆర్. జి. ఎస్. ఎ. వార్షిక ప్రణాళిక 2025-26 తయారీ కొరకు పంచాయతీ పురోగతి సూచిక 2.0 ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఈరోజు పెదపారుపూడి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగాఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ లో 164 సూచికల కు సంబంధించి సమాచారం సేకరించి సమర్పించ వలసి ఉంటుందని.. దీనికి గాను గ్రామ స్థాయి సిబ్బంది ని మండల స్థాయి అధికారులు సమన్వయము చేసుకుని సమాచారం సమర్పించాలని అన్నారు. శిక్షకులుగా మోపర్రు కార్యదర్శి పుల్లారావు, డిజిటల్ అసిస్టెంట్ విజయ్ కుమార్ వ్యవహరించగా ఈ కార్యక్రమం లో ఉప ఎంపీడీఓ వంగా శ్రీనివాస్, ఎఈ లు రామ్మోహన్, షహనాజ్, ఫణి కుమార్, మెడికల్ ఆఫీసర్స్ డా శ్రావిక డా. దివ్య డా. రాజేంద్రప్రసాద్, పశు వైద్యాధికారి డా వనిత, డిటి సుందరం, ఏపిఎం మహంకాళి రావు, ఐ పర్యవేక్షకులు శివ నాగమణి, అరుణ కుమారి, త్రినాధ ఆంజనేయరావు, రంగారావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్, ఇంజనీరింగ్, సహాయకులు, ఎ. ఎన్. ఎం. లు పాల్గొని శిక్షణ అందుకున్నారు.

## ఎనికె పల్లి గ్రామంలో దళితుల భూముల పై దౌర్జన్యం వెంటనే ఆపాలని...

### సిపిఐ రైతు సంఘాలు డిమాండ్



చేవేళ్ల నేటి (నేటి శుభోదయ): మొయినాబాద్ మున్సిపాలిటీ వార్డు బుధవారం నాడు సిపిఐ నాయకులు రైతులను పరామర్శించి మేమున్నాము మీకు అండగాని భరోసా ఇవ్వడం జరిగింది. గత కొన్ని రోజులుగా ఎన్నికేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 180 లో 99. 14 ఎకరాల 14 గంటల భూమి గత డెబ్బై సంవత్సరాలుగా సాగు చేస్తున్న 500 కుటుంబాలు దళితులు బీసీలు బుడగ జంగాలు సాగు చేస్తున్నారని అన్ని భూమిని ప్రభుత్వం దౌర్జన్యంగా భూముల నుంచి గెంటి వేయడని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు సిపిఐ రైతు సంఘం నాయకులు రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే రామస్వామి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా కార్యదర్శి ఎం ప్రభు లింగం మొయినాబాద్ మండలం సిపిఐ కార్యదర్శి శ్రీనివాస్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బి కే యం జిల్లా అధ్యక్షుడు జై అంజయ్య శంకర్పల్లి మండలం సిపిఐ కార్యదర్శి సుధీర్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులు సాగు చేస్తున్న భూములు ప్రభుత్వం తీసుకోవడం బాధ్యత కాదని వారు పేర్కొన్నారు ఎనికేపల్లి రైతుల పక్షాన సిపిఐ అండ ఉంటుందని అవసరమైతే సిపిఐ రైతు సంఘాలు వారి తరపున పోరాటాలు చేస్తామని వారు తెలిపారు సిపిఐ శాసనసభాపక్ష నాయకుడు రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు గారు జిల్లా కార్యదర్శి పాలమాక జంగన్న దారా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి దగ్గరికి ఎంకేపల్లి దళిత రైతుల తరపున కలిసి ముఖ్యమంత్రిని కలుస్తామని పేర్కొన్నారు ప్రభుత్వం మొండి పట్టుదల పోకుండా మండలంలోని వేరే స్థలాన్ని గోశాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు మోహన్ రెడ్డి శ్యామ్ యాదగిరి బోనాల ప్రభాకర్ కే నరేందర్ ఎనికేపల్లి పోరాట నాయకుడు దప్పు రాకేష్ రైతులు నడుకుడే యాదయ్య నడుక్కుడే లక్ష్మమ్మ నరుకుడా అడుగమ్మ చిలుకూరి పెంటమ్మ ఎలుగని బిక్షమ్మ నడుక్కూడా మంజుల బొక్క బాలమ్మ ఏగని సత్యనారాయణ ఏగని బాలరాజ్ దప్పు యాదయ్య దప్పు జంగయ్య దప్పు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ జనాభా దినోత్సవం " సందర్బంగా నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నరు



(నేటి శుభోదయ బ్యూరో గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): గుంటూరు, 09 జూన్ 2025 :- ఈ నెల 11 వ తేది తుళ్ళూరు మండలం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో " ప్రపంచ జనాభా దినోత్సవం " సందర్బంగా నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపధ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల కార్యక్రమానికి సంబంధించి సభా స్థలి ఏర్పాట్లు, బారీ కెటింగ్ , వాహనాల పార్కింగ్ , సీటింగ్ , త్రాగునీరు , పారిశుద్ధ్య పనులు తదితర నిర్వహణ





ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు , సిపిఓ శేషశ్రీ , డిపిఓ నాగసాయి కుమార్ , పీడీ డ్వామా శంకర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , తుళ్ళూరు డిఎస్పీ మురళి కృష్ణ, యంపీడీఓ శిల్ప , తుళ్లూరు మండల తహసిల్దార్ సుజాత తదితర అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

### రూ.2కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలు





(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 25, 31వ డివిజన్లలో సుమారు రూ.2కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... గుంటూరు పశ్చిమ నియోజకవర్గము 25 డివిజన్లో సాయి నగర్ క్రాస్ రోడ్డులో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్లు, మహాత్మా గాంధీ నగర్ మెయిన్ రోడ్డు మరియు ఎక్స్టెన్షన్ ప్రాంతంలో రూ. 50 లక్షలతో సీసీ డ్రైన్లు మరియు ఆర్సీసీ కల్వర్టులు, అలాగే ఆదర్శ్ నగర్ 2వ లైన్ మెయిన్ రోడ్డులో రూ.16 లక్షలతో సీసీ డ్రెయిన్లు మరియు ఆర్సీసీ కల్వర్టుల నిర్మాణం,సుబ్బారెడ్డి నగర్ మెయిన్ రోడ్డులో 2 మరియు 5వ లైన్లో రూ.49 లక్షలతో సీసీ రోడ్లు, 31వ డివిజన్ ఏటి అగ్రహారం 1,2 క్రాస్ రోడ్లలో 35 లక్షలతో సీసీ డ్రెయిన్లు మొత్తం రూ.2కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది.



అభివృద్ధి, సంక్షేమంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.ఇప్పటికే ఏటి అగ్రహారం రోడ్డు విస్తరణ పనులు జీరో లైన్ నుండి పనులు ప్రారంభమయ్యాయి. పనులు వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు, దాసరి జ్యోతి, అడపా మాణిక్యాలరావు,కదిరి సంజయ్, సాయి, బుడే,బీజేపీ బుజ్జి, ప్రసాద్,వేముల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క పుట్టినరోజు వేడుకలు



ఏన్కూర్,(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... మంత్రి సీతక్క మరెన్నో పదవులు లభించాలని, ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో జీవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సేవలను అందించాలని పలువురు కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గిరిజన నాయకులు పెద్ద సంఖ్యలో మంత్రి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాద రావు, పూర్ణ కంటి మైసరావు,గిద్ద గిరి సత్యనారాయణ, కట్ట సత్యనారాయణ, సుధీర్, బానోత్ సక్రు నాయక్, బుల్లయ్య, నరసింహ, వినోద్ ,రాంబాబు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల విశ్వాసానికి కూటమి పాలన నిదర్శనం

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### గుడివాడ 26,27 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం. చేపట్టిన ఎమ్మెల్యే రాము





గుడివాడ జులై 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కూటమి ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి ఏడాది పాలన నిదర్శనం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలోని 26,27 వార్డుల్లో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాము బుధవారం నిర్వహించారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము , ఏడాదిగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రచార కరపత్రాలను అందజేశారు. పర్యటనలో భాగంగా కార్మిక నగర్ మున్సిపల్ పాఠశాలలో విద్యా దీవెన కిట్లను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల భవనం మరమ్మతులకు గురికావడంతో విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా తమ వీధులకు వస్తున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు హారతులు ఇస్తూ, పూలమాలలు వేస్తూ ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలతో మమేకమవుతు సాగిన ఎమ్మెల్యే పర్యటనలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో, విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ పట్టణ పరిధిలోని పలు వార్డులకు చెందిన టిడిపి నాయకులు, టిడిపి అనుబంధం విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే రాము వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### అనారోగ్య బాధితులకు మంత్రి భరోసా - 2 లక్షల 50 వేల ఎల్ ఓ సీ మంజూరు



మంథని/రామగిరి, జూలై-09 (నేటిశుభోదయ): మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన దాసరి ప్రణవి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2లక్షల 50వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. 2లక్షల 50వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# విజయవంతమైన కార్మికుల సమ్మె




నేలకొండపల్లి, **(నేటి శుభోదయ):** కార్మికుల హక్కుల కోసం బుధవారం చేపట్టిన దేశ వ్యాప్త సమ్మె నేలకొండపల్లి మండలం లో విజయవంతమైంది. మండల కేంద్రంలో కార్మిక సంఘాల ప్రతినిధులు రాస్తారాకో నిర్వహించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద సమ్మె ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....కేంద్రం కార్మికుల హక్కులను కాలరాస్తుందని పేర్కోన్నారు. కేంద్రం తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన తప్పదని హెచ్చరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# భద్రాధి దేవాలయం ఈవో పై దాడి సరికాదు

## నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన అర్చకులు



నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** భద్రాచలం దేవస్థానం ఈవో పై దాడి చేయటం సరికాదని అర్చకుల సంఘం జిల్లా నాయకులు సౌమిత్రి రమేష్ పేర్కోన్నారు. దాడిని నిరసిస్తూ నేలకొండపల్లి మండల కేంద్రంలో అర్చకులు, సిబ్బంది పలు దేవాలయాల వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక భక్తరామదాసు ద్యాన మందిరం వద్ద రామదాసు విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దాడి చేయటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొడవటిగంటి శివయ్య, ముడుంబ రామానుజచార్యులు, హరి, సిబ్బంది ' కళ్యాణి, పల్లపు శ్రీను, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు



పెద్దపల్లి -09**(నేటి శుభోదయ):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో వివిధ మండలాలలో స్వచ్ఛందంగా సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేసినందుకు భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. రామగిరి మండలం భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో స్వామి మాట్లాడుతూ.. 1996 చట్టం పూర్తిస్థాయిలో అమలు చేసి సంక్షేమ పథకాలు ఇవ్వాలని ,భవన నిర్మాణ కార్మికుల కోసం సెస్ ద్వారా వసూలు చేసిన నిధులను కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు చేయాలని అన్నారు.కార్మికుల సంక్షేమం కోసం సెస్ వసూలు చేయాలని సాంఘిక భద్రత కోడ్ లో చెబుతున్నప్పటికీ సెస్ ద్వారా సమకూరే నిధులను ఎలా నిర్వహిస్తారో పేర్కొనలేదన్నారు.ఈఎస్ఐ, సౌకర్యంతో ఆరోగ్య పథకాలు అమలు చేయాలని, కార్మికులకు 10 వేల పెన్షన్



ఇవ్వాలని, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని, పక్కా గృహాలు మంజూరు చేయాలని అన్నారు. పనిముట్లు కొనేందుకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. కొత్తగా తెచ్చిన సాంఘిక భద్రతా కోడ్ లో భద్రత కరువై కార్మికుల హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. అనంతరం జై కార్మిక జై జై భవన నిర్మాణ కార్మిక అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# వెదజల్లే పద్ధతి వైపే రైతుల మొగ్గు

### కూలీల కొరతను అధిగమించవచ్చు

### అధిక దిగుబడులు

### నేలకొండపల్లి మండలంలో ఎక్కువగా సాగు

నేలకొండపల్లి,**(నేటి శుభోదయ):** వెదజల్లే పద్ధతిలో వరి సాగు సత్ఫలితాలిస్తున్నది. అదును సమయంలో కూలీలు దొరక్క ఇబ్బంది పడే సందర్భాల్లో ప్రత్యామ్నాయం వైపు చూస్తూ వెదజల్లే పద్ధతిపై రైతులు దృష్టిసారిస్తున్నారు. ఫలితంగా కూలీల ఖర్చు మిగలడమే



కాకుండా పంట కూడా ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. నాట్లు వేయడం ప్రస్తుతం పాత తరానికే పరిమితమైంది. నేటి మహిళలు నాట్లు వేసే పద్ధతిపై ఆసక్తి చూపడం లేదు. దీంతో రైతులకు కూలీల కొరత ఇబ్బందికరంగా మారింది. అదేవిధంగా సకాలంలో నాట్లు వేయకపోవడంతో దిగుబడిపై ప్రభావం చూపనున్నది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న క్రమంలో ప్రభుత్వం కూడా వెదజల్లే పద్ధతిపై రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించడంతో అన్నదాతలు ఆసక్తి చూపుతున్నారు. నేలకొండపల్లి మండలంలో ప్రస్తుతం 50 ఎకరాల్లో వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. చెరువుమాదారాం రైతులు అధిక మొత్తంలో వెదజల్లే పద్ధతిపై దృష్టి సారించారు. యాసంగిలో కొంతమంది రైతులు వెదజల్లే పద్ధతిన మంచి ఫలితాలు రాబట్టడంతో వానాకాలం లో రైతులు ఈ పద్ధతినే అవలంభిస్తున్నారు. దాదాపు 1500 ఎకరాలకు పైగా అదే పద్ధతిలో వరి సాగు చేయచ్చని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. సంప్రదాయ పద్ధతిలో నాటు వేస్తే ఎకరాకు కూలీల మొత్తం కలిపి రూ.6వేలు ఖర్చవుతుంది.



డీజిల్, ఎరువుల ధరలు పెరగడంతో సాగు పూర్తయ్యే వరకు ఎకరాకు రూ.25వేల నుంచి రూ.35వేల పెట్టుబడి అవుతుంది. నాటు విధానం ద్వారా విత్తనం ఖర్చు కూడా ఎక్కువవుతుండగా వెదజల్లే పద్ధతిలో ఎకరాకు 8-10 కేజీల విత్తనాలు సరిపోతాయి. నారును పెంచి మళ్లీ నాటడం వల్ల వేర్లు తెగిపోవడంతో పిలకలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉండదు. వెదజల్లే పద్ధతిలో నేరుగా పెంచడం వల్ల దిగుబడి అధికమవుతుంది. ఈ పద్ధతిని అవలంబిస్తే పంట ఆరంభంలో మందులతో కలుపును నివారించవచ్చు. అదేవిధంగా సాధారణ సాగుకంటే 10-15 రోజుల ముందుగానే పంట కోతకు వస్తుంది. ఈ పద్ధతిపై ప్రభుత్వం కూడా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించి రైతులను ప్రోత్సహిస్తున్నది. ఏఈవోల ద్వారా రైతువేదికల్లో సమావేశాలు నిర్వహించి వెదజల్లే, డ్రమ్ సీడర్ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు. పాత కాలం వరి సాగు కంటే వెదజల్లే పద్ధతి సులువుగా ఉండడమే గాక అధిక ఆదాయం వస్తుండడంతో రైతులు అటువైపే మొగ్గుచూపుతున్నారు. సాధారణ వ్యవసాయం కంటే రూ.8వేల నుంచి రూ.10వేల వరకు పెట్టుబడి రూపంలో మిగులుతున్నది.

**వెదజల్లే పద్ధతి బాగుంది**

యాసంగిలో కొంత మంది రైతులు వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేశారు. సాధారణ నాట్ల కంటే ఈ పద్ధతి చాలా సులువుగా ఉంది. అందుకే ఈ పద్ధతిలో ఈ సారి నేను కూడా సేద్యం చేపట్టా. దిగబడే పొలాలు కూడా గట్టిపడతాయి. గతంలో నాటు వేసే కూలీలు నాలుగు వేలు తీసుకున్నారు. ఈసారి రూ 5 వేలు డిమాండ్ చేస్తున్నారు. అందుకే వెదజల్లే పద్ధతి బాగనిపిస్తుంది.

**చల్లా నాగరాజు రైతు.**

**ఖర్చు తగ్గింది**

సాధారణ పద్ధతికంటే వెదజల్లే పద్ధతిలో సాగు చేసిన పొలాలే బాగున్నాయి. నాకు ప్రస్తుతం ఎకరాకు రూ.8వేల నుంచి రూ.10వేల ఖర్చు తగ్గింది. వరి చేను కూడా ఆశించిన స్థాయిలో ఉంది. వెదజల్లే



పద్ధతిలో పెట్టుబడి తగ్గి ఆదాయం పెరుగుతుందని ఆశిస్తున్నా.

**నూక వెంకటేశ్వరావు, రైతు**

**డ్రమ్ సీడర్ పద్ధతి కూడా**

వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు చేసుకుంటే పెట్టుబడి తగ్గడంతోపాటు దిగుబడి అధికంగా వస్తుంది. ఈ విధానంతో ఆశించిన స్థాయిలో రైతులు ఆదాయం పొందవచ్చు. ఖర్చులు తగ్గించుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం కొంతమంది రైతుల్లో మార్పును గమనించాం.

రాధ ఏవో, నేలకొండపల్లి.

# బీఎల్ వో లు విధుల పట్ల నిర్లక్షం వహించవద్దు

## పాలేరు ఎన్నికల అధికారి రాజేశ్వరి

నేలకొండపల్లి, **(నేటి శుభోదయ):** బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్వే) లు విధుల పట్ల నిర్లక్ష్యంం వహించవద్దని పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజేశ్వరీ సూచించారు. మండల కేంద్రంలో బీఎలో ్వ లకు బుధవారం శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...ఆగస్టు నుంచి దేశా వ్యాప్తంగా జరిగే ఓటరు జాబితా ప్రక్షాళన కోరకు అవగాహాన చాలా అవసరం అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను విజయవంతం గా పూర్తి చేయాలని సూచించారు. తొలిగింపులు, చేర్పింపులు, సవరణలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. బీఎల్ వో లు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రత్యేక కార్యక్రమం ను మండలం లో ఆదర్శంగా పూర్తి చేయాలని -సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీస్ పెద్ది జగన్నాధం, శ్రావణ కుమార్, తహశీలార్ వి.వెంకటేశ్వరు. మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, బీఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# నూరేళ్లలో సింగరేణికి సారథ్యం వహించిన అధిపతులు వీరే

ఇల్లందు,**(నేటి శుభోదయ):** 1921 నుండి వంద సంవత్సరాలలో ఎంతో మంది సింగరేణి కాలరీస్ కంపెనీకి అధిపతులుగా సారథ్యం వహించి సమర్ధవంతంగా పనిచేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేసారు. సింగరేణి కాలరీస్ కంపెనీ 1920 డిసెంబర్ 23వ తేదిన ఆవిర్భవించింది. 'ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్' అను పేరుతో హైదరాబాద్ కంపెనీల చట్టం కింద పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా స్థాపించబడినది. 1921 నుండి 2023 వరకు సింగరేణి కాలరీస్ కంపెనీ అధిపతులుగా 36 మంది పనిచేసారు. 1921 నుండి 1972 వరకు సింగరేణి సంస్థకు 17 మంది చైర్పర్సన్గా పనిచేసారు. అప్పట్లో సింగరేణి కాలరీస్ కంపెనీకి చైర్పర్సన్ అధిపతిగా ఉండేవారు. సింగరేణి సంస్థకు మొట్టమొదటి చైర్పర్సన్గా సర్ గోర్డన్ ఫ్రేసర్ 1921 నుండి 1934 వరకు అత్యధిక కాలం పనిచేసారు. 1934 నుండి 1942 వరకు ఎల్.సి. క్రోస్లేఫ్ చైర్పర్సన్గా పనిచేసారు. తర్వాత కాలంలో సింగరేణి సంస్థ చైర్పర్సన్స్ సర్ రాబర్ట్ డెన్నిస్టన్, జహీద్ హుస్సేన్, నవాబ్ లియాకత్ జంగ్ బహదూర్, నవాబ్ మోయిన్ నవాబ్ జంగ్ బహదూర్, డి.ఆర్. ప్రధాన్, సి.వి.ఎస్.రావు, డాఎం జి.యస్. మేల్కోటే, కె. వెంకట రావు, ఎస్.జె. తారాపోర్, పి.యం. నాయక్, ఆర్.ప్రసాద్, ఆర్.ఎస్. కృష్ణ స్వామి, పి.యం. నాయక్, యం.పి. పాయ్, వి.కె. రావు పనిచేసారు. 1972 నుండి 2023 వరకు 51 సంవత్సరాలలో సింగరేణి కాలరీస్ కంపెనీకి 19 మంది చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా పనిచేసారు. కె.ఐ. విద్యాసాగర్, బి.ఎన్. రామన్, సి.ఎన్. శాస్త్రి, యస్. సంతానం, పి.కె.దొరై స్వామి, ఎ. వల్లిఅప్పన్, ఎ.యం. అహ్మద్, జి.పి.రావు, వి. గోవింద రాజన్, కె.వల్లిఅప్పన్, ఆర్.వి. కృష్ణన్, పి.పి. విలియమ్స్, యం.సి.మహాపాత్ర, పి.వి. భిడే, ఎ.పి.వి.యన్.శర్మ, ఆర్.హెచ్. ఖ్వాజా, ఎన్.నర్సింగ్రావు, సుతీర్థ భట్టాచార్య, ఎన్. శ్రీధర్ సింగరేణి సంస్థకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా పనిచేసారు. ప్రస్తుతం శ్రీ ఎన్. బలరాం సింగరేణి కాలరీస్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా ఉన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా ఎన్. శ్రీధర్ 2015 నుండి 2023 వరకు అత్యధిక కాలం పనిచేసారు. ఈ వివరాలను సీనియర్ జర్నలిస్ట్ ఎస్.వి. సూర్యనారాయణ ఈ పత్రికా ప్రతినిధికి తెలియజేసారు.ఎస్.వి. సూర్యనారాయణ సీనియర్ జర్నలిస్ట్, ఇల్లందు 9848758175.

# మొక్కలు నాటుదాం....

## పర్యావరణాన్ని కాపాడుకుందాం.



ఏన్కూరు,**(నేటి శుభోదయ):** ప్రకృతి ఇచ్చిన మొక్కలను కాపాడుకొని, కొత్త మొక్కలకు ఊపిరి పోదాం. పర్యావరణాన్ని రక్షించుకుందాం అంటూ ఏన్కూరు మండల కేంద్రంలోని కొందరు యువకులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మొక్కలు నాటి మొక్కల ప్రేమికులుగా నిలిచిపోయారు. పర్యావరణం లో రోజు, రోజుకి వస్తున్న మార్పులు చూసి అందరూ కలిసికట్టుగా మొక్కలు నాటాలని యువకులు కోరారు. మైదానంలో మొక్కలు నాటడం పై యువకులను పలువురు అభినందించారు. మానవ మనుగడ సాఫీగా ఉండాలంటే ప్రకృతిని పదిలంగా కాపాడుకుందాం అని యువకులు మొక్కలు నాటి మరీ చెప్పారు. స్వచ్ఛమైన వాతావరణం కోసం మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమాలు ధర్మపురి పెద్ద నరేష్, వంశి, పెద్దబాబు , యువకులు పాల్గొన్నారు.

### ఖమ్మం డిస్ట్రిక్ట్ రిజిస్టార్ రవీందర్ రావుకు

# సయ్యద్ సాదిక్ అలి శుభాకాంక్షలు



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావుకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ పాలేరు నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్ సుభాని, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి

# సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయండి

### కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్




దిల్లీ, ఏలూరు,**(నేటి శుభోదయ):** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కార్పోరేట్ సామాజిక బాధ్యత నిధులు (సిఎస్ఆర్ ఫండ్స్) మంజూరు చేయాలని కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని కార్యాలయంలో కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాలు సమకూర్చడానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు విడుదల చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చర్చించారు. కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల తరపున నిధుల మంజూరుకు సంబంధించి అంచనాల నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు ఎంపీ స్పష్టం చేశారు. త్వరలో జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సంబంధిత అధికారులను కలిసి విధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు.

# ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా




విస్సన్నపేట : నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఈరోజు కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా విస్సన్నపేట నందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విస్సన్నపేట సివిల్ సప్లై పార్సిల్ ఎరువుల దుకాణాల కార్మికులు మరియు కేడీసీసీ పిఎసిఎస్ ఉద్యోగులు వారి వారి సమస్యలు పరిష్కరించాలని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా స్థానిక సిద్దార్థ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ బొమ్మ సెంటర్లో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యులు మర్సకట్ల త్యాగరాజు మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలగజేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను కాపాడాలని 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని సమగ్ర చట్టం చేయాలని అలాగే కేడీసీసీ పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని ఉద్యోగులకు పని భారాన్ని తగ్గించాలని 2019 తర్వాత వచ్చిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ కార్మిక హక్కులను కాపాడాలని తదితర డిమాండ్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం పరిష్కరించాలని త్యాగరాజు డిమాండ్ చేశారు ఈ సమ్మె ర్యాలీ కార్యక్రమంలో మర్సకట్ల త్యాగరాజుతో పాటు ఏఐటియుసి నాయకులు జీవరపు దానయ్య ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు దంతాల వెంకటేశ్వరరావు పసుమర్తి శ్రీనివాసరావు గున్నా శ్రీనివాసరావు కే ఏసు మురళి జి నాంచారయ్య అలాగే కేడీసీసీ బ్యాంకు ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు కే శారద పిఏసిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కే శ్రీరామ్ మూర్తి తదితరులు నాయకత్వం వహించి ర్యాలీ సభ నిర్వహించారు

# మాజీ ఎమ్మెల్యే రేగా కు ఎంపీ రవిచంద్ర పరామర్శ

### లక్ష్మీ నర్సమ్మ మృతికి ఎంపీ వద్దిరాజు నివాళి



పినపాక**(నేటి శుభోదయ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర బుధవారం పరామర్శించారు. అంత్యక్రియల కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర చేరుకోవాల్సి ఉన్నప్పటికీ, ఆలస్యం కావడంతో.. తన కోసం వేచి చూడకుండా కార్యక్రమాలు పూర్తి చేయాలని రవిచంద్ర సూచించారు. అంత్యక్రియలు పూర్తి చేసుకుని ఇంటికి వచ్చిన రేగా కాంతారావు తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆయన సానుభూతి ప్రకటించి, ఓదార్చారు.



# కార్మికులకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకుల మద్దతు

## కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలి

## ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఆమనగల్లు బ్లాక్ స్థాయి టీ డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు శంకర్




తలకొండపల్లి(**నేటి శుభోదయ**): కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రూ.26వేలు కనీస వేతనం కార్మికులకు అందజేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆమనగల్లు బ్లాక్ స్థాయి అధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శి నరేష్ తెలిపారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు చేపట్టిన ఆందోళనకు ఆమనగల్లు బ్లాక్ స్థాయి టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు మద్దతు నిలిచారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులతో పాటు జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు బ్లాక్ స్థాయి టీ డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ



ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు తిరుపతి, శేఖర్, అజీమ్, ఇమ్రాన్, సిఐటియు రాష్ట్ర నాయకులు రామ్మోహన్, కార్మిక సంఘం నాయకులు జహంగీర్, కృష్ణయ్య,సురేందర్, యాదయ్య, అలివేలు, రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేరీ వృద్ధుల ఆశ్రమానికి రూ. 5000 ఆర్థిక సహాయం

# అందజేసిన వైసిపి అధ్యక్షులు గంగసాని



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): వైయస్ఆర్ సీపీ పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి వృద్ధుల ఆశ్రమానికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. నాయుడుపేటలోని మేరీ వృద్ధుల ఆశ్రమ నిర్వాహకులైన బెన్నీ కి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బెన్ని, దండు నారాయణరెడ్డి, మోహన్ రాజు, బోసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# క్షణ క్షణం!.. భయం భయం!..



వి.ఆర్.పురం,జులై9(నేటి శుభోదయ ప్రతినిధి): క్షణ క్షణం భయంతో మండల వాసులు కొట్టుమిట్టాడుతున్నారు.వర్షాలు కురవాలి పంటలు పండాలి!విలీన మండలాల్లో వర్షంవస్తేనే క్షణ,క్షణం భయంతో వనికిపోయే పరిస్థితి ఉంది.గోదావరి,శబరి, పరివాహాక ప్రాంతంలో ఎక్కడ వర్షం కురిచినా! వరరామచంద్రాపురం,



కూనవరం, మండలాల్లో తీవ్రమైనఇబ్బందికర పరిస్తితులను ప్రజలు ఎదుర్కోవలసి వస్తుంది.ప్రతీఏటా ఇదేవిధంగా!ఈ కూనవరం, వి.ఆర్.పురం,మండల ప్రజలునష్టపోతూనే ఉన్నారు. ప్రభుత్వాలు మారుతూనే ఉన్నాయి.



ప్రజలకు ఆశించిన స్థాయిలో న్యాయం జరగలేదనే చెప్పాలి. ఇంటిల్లిపాదులు ప్రతీఏటా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పటికప్పుడు ఇలానే జరిగిపోతుంది. ఆరోగ్యంతోఉన్న వయస్సుమళ్ళిన వాళ్లు



మృత్యువాత పడుతూనే ఉన్నారు.పోలవరంప్రాజెక్టు నిర్మాణంపనులు దరిదాపు 90%పర్సెంట్ పూర్తికావచ్చింది. పోలవరం నిర్వాసితుల ఇబ్బందులు చెప్పితే తరిగేవి కావు.



గర్భిణీలు అనేక రకాలుగా కష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది. టి.బి!రోగులు,శ్వాసకోశ వ్యాధులున్న రోగుల పరిస్థితి దారుణంగా ఉంది. దోమలతో సహవాసం వ్యాధులతో ఇబ్బందులు.అరకొర సంపాదన ఆసుపత్రి పాలు.వైద్యానికి డబ్బులు లేకపోతే! కాటికి వెళ్ళక తప్పని పరిస్థితి. ప్రతీ ఏటా ఆర్థికంగా



నష్టపోతున్నారు. 2022 వరదల సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పర్యాటన చేశారు!నిర్వాసితుల దీనస్థితిని చూశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై,కొండంత నమ్మకంతో ఇక్కడ ప్రజలు ఉన్నారు.ఏది ఏమైనా!స్థానిక శాసన



సభ్యురాలు మిరియాల శిరీష దేవి,ఇక్కడ పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి,జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడుకి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి,చెప్పాలని నిర్వాసితుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని,కూనవరం,వరరామచంద్రాపురం,మండలాల నిర్వాసితులు కోరుతున్నారు.

# భద్రాచలం ఈవోపై దాడిని ఖండించిన

# బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, జూలై 09,( నేటి శుభోదయ),భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి చెందిన భూములను రక్షించేందుకు వెళ్లిన ఈవో రమాదేవిపై పురుషోత్తపట్టణం గ్రామ పరిధిలో జరిగిన దాడిని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. భద్రాచలం దేవస్థానానికి సర్వే నెంబర్లు 1 నుండి 101 వరకు ఉన్న 889 ఎకరాల భూములు ఆంధ్రప్రదేశ్ లోని పురుషోత్తపట్టణం గ్రామ పరిధిలో ఉన్నాయి. ఈ భూములపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గత సంవత్సరం ఇచ్చిన తీర్పు ప్రకారం, అవి ఆలయానికి చెందునని తేలింది. ఈ తీర్పు ఆధారంగా అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు దేవస్థానం సిబ్బందితో కలిసి ఈవో రమాదేవి పరిశీలనకు వెళ్లిన సమయంలో, కొంతమంది దుండగులు ఆమెపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఆమె స్పృహ తప్పి పడిపోవడం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సత్రంలో నిర్వహించిన బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ: "దేవుడి భూమిని కాపాడే ధైర్యం చేసిన అధికారులపై దాడి జరగడం బాధాకరం. ఇది కేవలం ఓ ఉద్యోగిపై దాడి కాదు, భక్తుల విశ్వాసం పై దాడి. భద్రాచలం ఆలయ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరిపై నైతిక బాధ్యత. ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు: స్టేట్ కౌన్సిల్ మెంబర్: కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు: పసుమర్తి సతీష్ జిల్లా కౌన్సిల్ మెంబర్: నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు: ముత్యాలు శ్రీనివాస్, సీనియర్ నాయకులు: ములిశెట్టి రాంమోహన్ రావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు, బోడా సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు: చెల్లుబోయిన వెంకన్న, ముత్యాలు చంద్ర శేఖర్ కిషాన్ మోర్చా రాష్ట్ర నాయకులు: ఏనుగుల వెంకటరెడ్డి, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు: సాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా నాయకులు: శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న కేటీఆర్ ది మరోదారి

హైదరాబాద్, (నేటి శుభోదయ): తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఓదార్పు, సమన్వయం అత్యవసరం. ఒకప్పుడు తిరుగులేని శక్తిగా నిలిచిన బీఆర్ఎస్ ఇప్పుడు అంతర్గత విభేదాలతో సతమతమవుతోంది. ఒకే కుటుంబానికి చెందిన కీలక నేతల మధ్య రాజకీయ సమన్వయం కొరవడటం, వేర్వేరు బాటల్లో పయనించడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

### ఒకే రోజు, రెండు దారులు

జులై 8న బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు ముఖ్య నాయకులు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఆయన సోదరి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, వేర్వేరు కార్యక్రమాలను నిర్వహించారు. ఒకే పార్టీలో ఉంటూ ఒకరికొకరు సహకరించుకోకపోవడం, కార్యక్రమాలను సమన్వయం చేసుకోకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది.

### కవిత బీసీ రిజర్వేషన్ల ఉద్యమం

కవిత నేతృత్వంలోని 'తెలంగాణ జాగృతి' ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రైలు రోకో ఉద్యమానికి పిలుపునిచ్చారు. ఇది గతంలో ప్రారంభమైన ఉద్యమం మళ్లీ పునరుద్ధరించబడటం. అయితే, ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధిష్టానం నుంచి ఎటువంటి మద్దతూ లభించకపోవడం విస్మయానికి గురిచేసింది. ముఖ్యంగా కేటీఆర్ వర్గం ఈ కార్యక్రమానికి పూర్తిగా దూరంగా ఉండటం గమనార్హం.

### కేటీఆర్ వర్గం, హరీశ్ రావు సహకారం

ఇటు కేటీఆర్ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా

# చెల్లి కవితది ఓ దారి



ఎదిరించాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేస్తున్నారు. మాజీ మంత్రులు, ముఖ్యంగా హరీశ్ రావు వంటి సీనియర్ నాయకులు కేటీఆర్ పక్కన నిలబడ్డారు. దీనికి భిన్నంగా కవితకు పార్టీలో పెద్దగా మద్దతు లభించకపోవడం, ఆమె ఒంటరిగా పోరాడుతున్నారనే ముద్ర వేస్తోంది. తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఆమె వెంట ఉన్నా, పార్టీలోని పెద్ద స్థాయి నేతలు మౌనంగా ఉన్నారు.

### కేసీఆర్ తటస్థ ధోరణి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం ప్రస్తుత పరిస్థితుల్లో తటస్థంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ స్థాయి నుంచి ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రకటించినప్పటికీ, తన కుమార్తె, కుమారుడి మధ్య నెలకొన్న విభేదాలపై స్పందించకపోవడం పార్టీ వ్యవస్థలో తీవ్రంగా చర్చించాల్సిన అంశం.

### విభజన ముప్పు బలహీనత భయం

వివిధ నాయకులు తమ తమ శక్తిని ప్రదర్శించుకునే ప్రయత్నంలో ఉన్నప్పటికీ, ఒకే పార్టీలో ఉండి విడివిడిగా పనిచేయడం వలన బీఆర్ఎస్ మరింత బలహీనపడే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిని సత్వరమే సమన్వయం చేయకపోతే, పార్టీలో అంతర్గత పోరు మరింత తీవ్రమై బీఆర్ఎస్‌ను కోలుకోలేని స్థితికి నెట్టే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

### బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం కీలక మలుపులో ఉంది

ఒకప్పుడు పార్టీకి బలంగా నిలిచిన కుటుంబ రాజకీయాలే ఇప్పుడు తిరస్కారానికి దారితీసేలా మారుతున్నాయి. పార్టీకి మళ్లీ పట్టుదల, సమన్వయం, నాయకత్వ స్పష్టత అవసరం. లేకపోతే, తూర్పు-పడమర రాజకీయాలు బీఆర్ఎస్‌ను తీవ్ర సంక్షోభంలోకి నెట్టే అవకాశం ఉంది. ఈ అంతర్గత విభేదాలు పార్టీ భవిష్యత్తును ఎలా ప్రభావితం చేస్తాయో వేచి చూడాలి.

# బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్

### లెనిన్ సెంటర్‌పై సంచలన వ్యాఖ్యలు.



విజయవాడ, జులై 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు పీవీఎన్ మాధవ్ విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. నా కంటే ముందు అధ్యక్షులైన వారి శక్తి యుక్తులతో ముందుకు వెళ్తాను అన్నారు.. ప్రతీ కార్యకర్త తానే అధ్యక్షుడయ్యానని అన్నంతగా పని చేస్తున్నారు.. రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పలుకుతూ ఒక నిర్ణయాన్నిచ్చారని పేర్కొన్నారు.. బీజేపీ ఇచ్చిన ఈ పదవిని గౌరవంగా భావించి పని చేస్తాను.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించాను.. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు నివాళులు అర్పించాను%ౌ% రాష్ట్రానికి శాసనభాషగా తెలుగు ఉండాలని అని ఒక శాసన నిఘంటువు తయారు చేసిన విశ్వనాథ సత్యనారాయణ కు నివాళుర్పించామని అని పేర్కొన్నారు ఏపీ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి ముందు.. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మాధవ్.. అనంతరం ర్యాలీగా బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు.. ఆయన వెంట భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు తరలివచ్చారు.. ఇక, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పుష్ప మాల వేసి బాధ్యతల స్వీకార కార్యక్రమానికి మాధవ్ బయలుదేరారు.ఈ సందర్భంగా పుస్తకప్రియులకు స్వర్గధామంగా ఉన్న విజయవాడలోని లెనిన్ సెంటర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. లెనిన్ కి భారత దేశానికి ఎటువంటి సంబంధం లేదన్న ఆయన.. విశ్వనాథ సత్యనారాయణ విగ్రహం చుట్టూ మంచి వాతావరణం నిర్మాణం చేయాలి, వారి పట్ల నిర్లక్ష్యం తగదు అన్నారు.. ఇక మీదట ఇది లెనిన్ సెంటర్ కాదు.. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ సెంటర్‌గా పిలవాలి అంటూ వ్యాఖ్యానించారు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ సంస్థాగతంగా సభ్యత్వాలు, ఎన్నికలు సంపూర్ణంగా జరిగాయి.. బీజేపీ ప్రతీ కార్యకర్త అంకిత భావంతో పని చేయడం వల్ల 25 లక్షల సభ్యత్వం చేరుకున్నాం అన్నారు బీజేపీ ఎంపీ పురంధేశ్వరి మాట్లాడుతూ బీజేపీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఆధారంగా అన్నిస్థాయిలలో అధ్యక్షుల ఎన్నిక జరిగింది.. జాతీయ కౌన్సిల్ మెంబర్ల నియామకం కూడా జరిగింది.. మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట పటిమ కలిగిన వ్యక్తి.. ఎమర్జెన్సీలో కూడా చలపతిరావు దంపతులు జైలుకు వెళ్ళారని, సంస్థాగత అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి మాధవ్ అని పేర్కొన్నారు.. కార్యకర్తలు అందరూ బిజెపి కుటుంబసభ్యులు.. రెండు సంవత్సరాల నా ప్రస్థానంలో నాకు సహకారం అందించిన వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు పురంధేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర కార్యకర్తలు అందరూ మాధవ్ ని అధ్యక్షుడిగా స్వాగతిస్తున్నారు.మాధవ్ అధ్యక్షుడుగా ప్రకటన జరిగాక పాజిటివ్ వైబ్రేషన్స్ వచ్చాయి అన్నారు.బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీని మంచి స్థాయికి తీసుకెళ్ళే పరిస్థితులు ఉన్నాయన్నారు.అన్ని రాష్ట్రాల్లో బలోపేతం అవ్వడమే బీజేపీ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 7,95,000/-బీమా చెక్కు అందజేత






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల పరిధిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ కౌల్ పూర్ గ్రామానికి చెందిన గాదారి కమల 3 సంవత్సరాల క్రితం ఏఐపి పాలసీ తీసుకుని అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడం జరిగింది.వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 7,95,000/-రూపాయలను నందిపేట్ ఏఎస్ఐ రియాజ్, గ్రామ మాజీ సర్పంచ్ గబ్బర్ సింగ్ ల ద్వారా నామిని అయినటువంటి భర్త గాదారి మొగులయ్య కు అందజేశారు. డిజిఎం సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత భీమా ఉండాలి అని భీమ యొక్క ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ నగేష్,మేనేజర్లు అనిల్ గౌడ్,సంజీవ్, ఎంప్లాయిస్ సుధాకర్,అర్జున్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ పురం మోహన్,చిన్నారెడ్డి,రాజశేఖర్, కళ్యాణ్,సేల్స్ ఆఫీసర్లు వినోద్,ఇస్సపల్లి గంగాధర్,మొగులయ్య, ప్రసాద్ గౌడ్,మరియు గ్రామ ప్రజలు ప్పాల్గొన్నారు.

# జయప్రదమైన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె -ఏ ఐ టి యు సి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జూలై9(నేటి శుభోదయ): నేడు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు నుంచి ర్యాలీగా రాజీవ్ గాంధీ ఆడిటోరియంకు అక్కడి నుండి ధర్నా చౌక్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని,కనీస




పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు,అసోసియేషన్ లు జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ఈ సమ్మె విజయవంతమైందని,ఈ సమ్మెను చూసైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళుతెరవాలని కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే రైతాంగ పోరాట స్ఫూర్తి తోటి, చికాగో కార్మిక పోరాట స్ఫూర్తి తోటి భవిష్యత్తులో పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని,కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేస్తున్న కార్మికులందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో ఏఐటీయూసీ నాయకులు హైమది,స్వరూప,యూ భారతి,వెంకటేష్,సాయి కిరణ్, కవిత,రాజు,శివ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు

# భారత్ ఎన్నికల సంఘం షోగాజ్ నోటీసులు

### కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కె బాలాజీ



మచిలీపట్నం జూలై 9 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : జిల్లాలో 2019 నుండి గత 6 సంవత్సరాలుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని రిజిస్టర్ చేయబడిన గుర్తింపు లేని రాజకీయ పార్టీల కు భారత్ ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులను జారీ చేసిందని కృష్ణ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో అధ్యక్షులు/కార్యదర్శి, తెలుగు రాష్ట్ర శక్తి పార్టీ, 302,జివిఆర్ రెసిడెన్సి, జి.వి.ఆర్ టవర్స్ ప్రక్కన, గన్నవరం, కృష్ణా జిల్లా అధ్యక్షులు/కార్యదర్శి, హిందూస్తాన్ రాష్ట్రీయ పార్టీ ఇంటి నెంబర్ 64/8/1/1 రాఘవ నగర్, పడమట లంక, విజయవాడ, కృష్ణాజిల్లా .. చిరునామా ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లాలోఉన్నదన్నారు.అధ్యక్షులు/కార్యదర్శి, జై భారత జనసేన పార్టీ, ఇంటి నంబరు 42-64 -1/1 , లూనా సెంటర్, ఎంకే బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, సింగ్ నగర్, విజయవాడ కృష్ణా జిల్లా. చిరునామా ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లాల్లో ఉన్నది. ఆ షోకాజ్ నోటీసులో ఆ రాజకీయ పార్టీల అధ్యక్షులు గాని, కార్యదర్శి గాని ఈనెల 16 వ తేదీలోగా ప్రధాన ఎన్నికల అధికారికి అన్ని రకాల ఆధార పత్రాలతో రాత మూలకంగా ఒక వివరణ లేఖ అందజేయాల్సి ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రధాన ఎన్నికల అధికారి, 5వ బ్లాకు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి, గుంటూరు జిల్లా వారి ఎదుట ఈనెల 21వ తేదీన వ్యక్తిగతంగా హాజరుకావాలని అందులో సూచించారని జిల్లా ఎన్నికల అధికారి అందులో పేర్కొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా పామూరులోని సాయిబాబా మందిరాల్లో సామూహిక పూజలు, భారీ అన్నదాన కార్యక్రమాలు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): పామూరు లోని రెండు శ్రీ షిరిడి సాయిబాబా మందిరాల నందు 10 వ తేదీ గురువారం వేకువ జాము 4:30 నుంచి మొదటి హారతి మరియు ఉదయము 8:00 గం: సామూహిక పూజలు, అభిషేకాలు జరుగును. మధ్యాహ్నము 12:00 గంటలకి బాబాఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది సాయంత్రం 6:00 గంటలకు బాబా వారికి పుష్పాభిషేకం అంగరంగ వైభవంగా జరుగుతుంది సాయంత్రం 7 :00 స్వామి వారి పల్లకి సేవ గురుత్సవం మేళతాళాలతో జరుగుతుంది పైకార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ వారు కోరారు

# ఎడపల్లి తహశీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ):ఎడపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.మొత్తం 833 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ దత్తాత్రేయ తెలుపగా,దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు.వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను కూడా వెంటవెంటనే పరిశీలిస్తూ, అర్హులైన వారికి మంజూరీలు తెలుపాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయంలోని పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు.



# ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు, భూభారతి అమలుపై ఎమ్మెల్యే,కలెక్టర్ సమీక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు, భూభారతి అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ,త్వరితగతిన వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు.పేద కుటుంబాలకు సొంత ఇంటిని కల్పించేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పథకం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలన్నారు. లబ్దిదారులు అందరు ఇంటి నిర్మాణం చేపట్టేలా తోడ్పాటును అందిస్తూ ప్రోత్సహించాలని సూచించారు.ఆర్థిక స్థోమత లేని వారికి ఐకేపీ,మెప్మా ద్వారా రుణాలు ఇప్పిస్తూ, ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు.ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు.అదేవిధంగా అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని,కొత్తగా పేర్ల నమోదు,తొలగింపు కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మంజూరు చేయాలని సూచించారు.మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికముగా వసూలు చేయకుండా చూడాలన్నారు. ఎవరైనా నిర్ణీత రుసుముకంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తే,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంటేశ్వర్ బైపాస్ ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం..

## బైక్ పై వస్తుండగా కుక్క రావడంతో తప్పించబోతుండగా దారుణం..




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): బుధవారం బాసర అమ్మవారిని దర్శించుకొని తిరిగి వస్తుండగా నగరంలోని హౌసింగ్ బోర్డ్ వద్ద కుక్కను తప్పించబోయి బైక్ ప్రమాదానికి గురైంది. ఈఘటనలో నిజామాబాద్ ఇంటలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఏఎస్సై భార్య మృతి చెందింది.ఈ క్రమంలో నగర శివారులోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డు పరిధిలో వీరి ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు వచ్చింది దాన్ని తప్పించబోయే క్రమంలో ప్రమాదానికి గురయ్యారు.ఈ ప్రమాదంలో బైక్ పై వెనకాల కూర్చున్న భవాని కింద పడడంతో తలకు బలమైన గాయమైంది.గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు మరణించినట్లుగా నిర్ధారించారు.అయితే వారం రోజుల్లో కుమారుడు విదేశాలకు వెళుతున్నాడని సంతోషంలో దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తన సతీమణి మృతి చెందిన విషయం తెలియడంతో ఇంటలిజెన్స్ ఏఎస్ఐ భీమారావు కన్నీరు మునీరుగా విలపించారు. అయితే వీరు స్థానికంగా గంగా స్థాన్ 1 లోని విష్ణు ప్రియ రెసిడెన్సి లో నివాసం ఉంటున్నారు.మరికొద్ది క్షణాల్లో ఇంట్లోకి అడుగుపెట్టే క్రమంలో కుక్క రూపంలో భవాని అనంతలోకాలకు వెళ్ళిపోయింది.భవాని అపార్ట్మెంట్లో ఎవరికి ఎలాంటి ఆపద ఎదురైనా ముందుండి వారికి ధైర్యం చెబుతూ అండగా నిలిచేవారని ఇప్పుడు ఆమె ఆకస్మిక మరణం తమను తీవ్రంగా కలిసి వేస్తుందని అపార్ట్మెంట్ వాసులు పేర్కొంటున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఏఎస్ఐ సతీమణి మృతి చెందిన విషయం తెలియడంతో ఏఎస్ఐ తోటి సిబ్బంది తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్దకు చేరుకున్నారు.కాగా ప్రమాద ఘటన పై పోలీసులు కేసు దర్యాప్తు చేపడుతున్నారు.

# అఖిలపక్షం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె.. జయప్రదం




దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ–: దమ్మపేట మండల వాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేశారు ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పండురి వీరబాబు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కేంద్రంలోని బీజేపీ–ఆర్ఎస్ఎస్ మనువాద ప్రభుత్వం హరిస్తున్నదని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడులుగా మారుస్తున్నారని చెప్పారు. దీంతో సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. రోజుకు ఎనిమిది గంటలపాటు చేస్తున్న పని గంటలు 12 గంటలకు పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికే బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కార్మికులు 12 గంటలపాటు పని చేస్తున్నారని వెల్లడించారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా టీడీపీ ప్రభుత్వం పని గంటలను 10 కి పెంచిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను తగ్గించే విధంగా చర్యలు తీసుకొని కార్మిక వర్గ హక్కులని కాపాడాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బత్తుల సాయి ఎస్ కే జాన్బీ బసవయ్య అన్నవరం దొడ్డ లక్ష్మీనారాయణ పిల్లి నాయుడు కొప్పుల శ్రీను అప్పారావు రఘు మాస్ లైన్ నాయకులు దుర్గమ్మ నాగమణి నాగరాజు ముక్తేశ్వరి గ్రామపంచాయతీ కార్మికులు ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు హమాలీలు ఆటో కార్మికులు పెయింటర్ కార్మికులు అనేక కార్మిక సంఘాలు రైతు సంఘాలు తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారత సమ్మె విజయవంతం




ఆమనగల్లు,జులై 09(నేటి శుభోదయ):ఆమనగల్లు మండల కేంద్రంలో శ్రీశైలం జాతీయ రహదారి పై కార్మిక హక్కుల కోసం సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు భారీ ర్యాలీ తీశారు.ర్యాలీ అనంతరం రాజీవ్ గాంధీ కూడలి దగ్గర,కార్మికులు,కర్షకులు,ప్రజాసంఘాలు,జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు మద్దతుగా అన్ని ప్రజాసంఘాలు మద్దతు ఇచ్చి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక,కర్షకులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు.8 గంటల పని దినాన్ని ఎత్తేసి 10 గంటల పని దినాన్ని అమలు చేయాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి.రైతు వ్యతిరేక చట్టాలు వెనక్కి తీసుకోవాలని గతంలో రైతాంగం ఢిల్లీలో ధర్నా చేసిన తాత్కాలికంగా వాయిదా వేసి దొడ్డిదారిన చట్టాలను అమలు చేయాలని ప్రయత్నం చేస్తుంది.కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన ప్రభుత్వాలు మాత్రం అరకొర జీతాలు ఇచ్చి కార్మికులతో శ్రమ దోపిడి గురిచేసి వాళ్ళ హక్కులను కలరాస్తున్నారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను రహితంగా హక్కులను కాపాడకపోతే రాబోయే కాలంలో కార్మిక లోకాన్ని,రైతాంగాన్ని కదిలించి ప్రజా సంఘాల నాయకత్వం కార్మికులను,కర్షకులను కూడగట్టి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు రామ్మోహన్,జర్నలిస్టుల సంఘం శంకర్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య,సిపిఎం ఏరియా కన్వీనర్ శివశంకర్,సిఐటియు నాయకులు పెంటయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం జహంగీర్,కృష్ణయ్య,సురేందర్,యాదయ్య,మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం పద్మ,గోజి ఎల్లమ్మ,అలివేలు,గ్రామపంచాయతీ కార్మికుల సంఘం పాండు,లక్ష్మణ్,శీను,మున్సిపల్ కార్మికుల సంఘం హంసమ్మ,రవి,రాములు,సుధాకర్,జంగమ్మ,వివిధ ప్రజా సంఘాల నాయకులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## జూలై 7 నుంచి 18 వరకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల నిర్వహణ



పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జూలై 09 (నేటిశుభోదయ): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో శివ శక్తి సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఆశయాలతో ప్రభుత్వం స్వశక్తి సంఘాల మహిళల అభ్యున్నతి కోసం వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలోని 9 మండలాల్లో స్వశక్తి మహిళ సంఘాల చే తొమ్మిది బస్సులను కొనుగోలు చేసే ఆర్టీసీ కు అద్దె పెట్టడం జరిగిందని, ఇటీవలే మొదటి నెల ప్రతి మండలానికి 70 వేల రూపాయల అద్దె జమ కావడం జరిగిందని అన్నారు. మంథని,కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో పెట్రోల్ బంక్ ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాల్లో భాగంగా జూలై 10, 11 తేదీలలో రండమ్మ సంఘంలో చేరుదాం అనే నినాదంతో సంఘంలో లేని వారికి ఆహ్వానించాలని అన్నారు.జులై 12,13 తేదీలలో తల్లి బిడ్డల ఆరోగ్యం మనందరి బాధ్యత నినాదంతో గ్రామాలలోని గర్భిణీలను, బాలింతలను, దీర్ఘకాలికంగా అనారోగ్యం గురైన మహిళలను గుర్తించి ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని, మహిళలకు అవసరమైన రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు . జూలై 14,15 తేదీలలో అమ్మకు అక్షర వందనం కార్యక్రమం కింద గ్రామాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారికి అక్షరాభ్యాసం చేపించి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 10వ తరగతి, ఇంటర్ లో అడ్మిషన్ ఇప్పించాలని, 18 సంవత్సరాలలోపు దివ్యాంగ పిల్లల్ని గుర్తించే భవిత కేంద్రాలలో చేర్పించాలని, బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. జూలై 16 17 తేదీలలో జీవనోపాదులు– ఆర్థిక కూర్పు కార్యక్రమం క్రింద మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా అవగాహన కల్పించి, ప్రతి మహిళ పిఎంజేజేబివై, పీఎంజేబివై లో చేరేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఎవరు మైక్రో ఫైనాన్స్ నుంచి రుణాలు తీసుకోకుండా అవగాహన కల్పించాలని, ప్రస్తుత జీవనోపాధిని పెంపొందించుకొని సుస్థిర ఆదాయం పొందేల ప్రోత్సహించాలని, కుటుంబ ఆదాయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు కొత్త వ్యాపారాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. జూలై 18న వనలక్ష్మి వ్రతం – ఆటపాటల పోటీలు కార్యక్రమం కింద మహిళా శక్తి కార్యక్రమం చివరి రోజున వరలక్ష్మి వ్రతం లాగా వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, స్వశక్తి మహిళా సంఘం సభ్యులందరూ తమ కుటుంబ సభ్యులందరి పేర్లతో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని, పెద్ద ఎత్తున ప్రసక్తి మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన...

## మండలాల వారీగా ఆధార్ క్యాంపులు.
## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 09,( నేటి శు భోదయ):,కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మెగా క్యాంపు కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించు మెగా ఆధార్ క్యాంపును అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట అందుబాటు లో ఉండటంతో పెద్ద ఎత్తున ప్రజలు మెగా ఆధార్ క్యాంపుకు విచ్చేసి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మెగా ఆధార్ క్యాంపు కు ప్రజలు తరలివచ్చారని, వారికి అనుగుణంగా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి బృంద సభ్యులు ఆదార్ సమస్యలపై తగిన పరిష్కారాలు చూపించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు ఆధార్ నవీకరణ మరియు సవరణకు వస్తున్నందువలన ప్రతి మండలంలో షెడ్యూల్ వారిగా ఆధార్ క్యాంపులు. ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 23 మండలాల్లో వేర్వేరు తేదీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 10, 11 తేదీలలో : కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జులూరు పాడు, చంద్రుగొండ మండలాలకు కలెక్టర్ కార్యాలయం లోని నవభారత్ హాలులో ఆధార్ సేవలు అందించనున్నారు.

జూలై 14, 15, 16 తేదీలలో : భద్రాచలం, బుర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో, యెల్లందు, టెకులపల్లి, అల్లాపల్లి, గుండాల మండలాలకు యెల్లందు మున్సిపల్ కార్యాలయంలో క్యాంపులు జరుగుతాయి.

జూలై 15, 16, 17 తేదీలలో : దమ్మపేట ఎంపీడీఓ కార్యాలయంలో దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మరియు అస్వారాపేట మండలాలకు, మణుగూరు ఎంపీడీఓ కార్యాలయం లో మణుగూరు, అస్వాపురం, పినపాక మరియు కారకగూడెం మండలాలకు క్యాంపులు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రంలో అవసరానికి తగిన విధంగా ఆధార్ కిట్లు అందుబాటులో ఉంచి వేగవంతంగా సేవలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రజలు ఆధార్ సమస్యలను పరిష్కరించు కునే వరకు నిరంతరంగా ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ యు ఐ డి ఐ అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ సౌభన్, జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంట్లో మహిళలు లేరా, ఏంటా మాటలు

## మహిళలు సంకరజాతి అనేందుకు మీకు నోరేలా వచ్చింది
## మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం కోసం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్తాం
## చెల్లి జోలికి వస్తే నరికేయాలి గాని నువ్వేం చేశావ్ జగన్
## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




హైదరాబాద్, (నేటి శుభోదయ): అన్నమయ్య కీర్తనలు, మొల్ల తెలుగులో రచించిన రామాయణం, విశ్వనాథ సత్యనారాయణ ఇలా ఎంతో మంది రచయితలు, కవులు ఇక్కడి పుణ్య భూమిలో ఉంటూ తెలుగు భాషను ముందుకు తీసుకెళ్లారు. తెలుగు భాష ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహానుభావులు ఉన్నారు. అంత చక్కటి తెలుగు భాషను వైసీపీ నాయకులు బూతులతో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం భాధేస్తోందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం హైదరాబాద్ ఎన్ టి ఆర్ ట్రస్ట్ భవనంలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణా రెడ్డి ఇక్కడే చదివారు, ఈ స్కూల్ స్టూడెంటే, మహిళలను పిచాసులు, సంకరజాతి అని అంటారు. మా జాతి సంకరజాతి అయితే మీ మహిళలు, మీ కుటుంబ మహిళలు ఏ జాతి మహిళలు అని బైరెడ్డి శబరి ప్రశ్నించారు. అమరావతి మహిళలు అందరూ వేశ్యలు అంటారు, ఇదే మాట మీ చెల్లిని, తల్లినీ అంటే ఊరుకుంటారా, తిరుపతి, కడపలో పిహెచ్ ఈ లు చేశాం అంటారు. శాంతియుతంగా నిరసన చేసే మహిళలపై బీరుబాటిళ్లతో దాడి చేస్తారు, ఇదా రాజకీయం అంటే మీరు మహిళలను కించపరిచే రాజకీయాలు చేయాలని అనుకుంటే మీకు మూడినట్టేనని వైసీపీ నాయకులకు బైరెడ్డి శబరి హెచ్చరించారు. తల్లికి, చెల్లికి గౌరవం ఇవ్వని ఆనాటి సీఎం వై ఎస్ జగన్ ఇప్పుడు మాత్రం మహిళలను గౌరవిస్తారని, మన రాష్ట్రంలో మేము మహిళలం కాదు, కేవలం వై ఎస్ భారతీ మహిళా అనుకుంటున్నారేమో అని ఆమె అన్నారు. వైసీపీలో ఉన్నవారు కొందరు వై ఎస్ షర్మిల గురించి నోరు పారేసుకున్నా స్పందన ఉండదు, ఏదో జాతి, ఏదో నీతి, నీతిలేని జాతిలేని మనిషి చీర కట్టుకున్న మగాడు అని ఎవడో వైసీపీ కార్యకర్త షర్మిల గురించి మాట్లాడుతుంటే ఏ అన్నకైనా నరికేయాలి అనే కోపం వస్తుంది. తల్లి గురించి కూడా మాట్లాడినా కానీ జగన్ ఏమి మాట్లాడలేదు. స్పందించలేదు. ఇన్ని జరుగుతున్నా, మాట్లాడుతున్నా ఆ స్కూల్ ప్రిన్సిపాల్, గురుగారు ఎందుకు, ఏమీ మాట్లాడడం లేదని ఆమె నిలదీశారు. ఈనాడు తెలుగుదేశం పార్టీలో మహిళలపై ఎవరు సోషియల్ మీడియాలో చిన్న పోస్ట్ పెట్టినా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని, అది టీడీపీ గొప్పదనం, టీడీపీ మహిళలకు పెద్ద పీఠ వేస్తున్నారని, ఆనాడే దివంగత ఎన్ టి ఆర్, నేటి సీఎం చంద్రబాబు మహిళలను గౌరవిస్తు ఆస్తిలో సమాన వాటా, స్థానిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పించి భరోసా ఇచ్చారని, మహిళలపై అఘాత్యాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మహిళలపై దాడులు చేసిన, కించపరిచే విధంగా మాట్లాడినా చర్యలు తప్పవని, మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లుతామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు.

# వన మహోత్సవంలో అందరూ భాగావ్వాములు కావాలి

## ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి పిలుపు
## కలెక్టర్ తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే
## జిల్లాలో లాంచనంగా వన మహోత్సవం ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి,ఆహ్లాదకర పర్యవరణం అందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు.కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి బుధవారం బోధన్ పట్టణంలోని మధుమలంచ డిగ్రీ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లాంచనంగా మొక్కలు నాటి జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత గురించి ఎవరికి వారు గుర్తిస్తూ,విధిగా మొక్కలు నాటాలని సూచించారు.మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం కాపాడబడడంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయని,జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని గుర్తు చేశారు.ఇది మనకే కాకుండా మన భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తూ పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందన్నారు.ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగానే కాకుండా,మన అవసరాల రీత్యా కూడా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి,వాటి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు.కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ,సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తోందని గుర్తు చేశారు.విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని,తమ పిల్లలను అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ బడులలలో చదివించాలని ఎమ్మెల్యే హితవు పలికారు.మహిళల సంక్షేమం,సాధికారత కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ,జిల్లాలో వన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పక్షం రోజులలోనే పూర్తి స్థాయిలో మొక్కలు నాటి సంపూర్ణ లక్ష్యం సాధించేలా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేశామని అన్నారు.గత సంవత్సరం వన మహోత్సవం సందర్భంగా 43 లక్షల మొక్కలు నాటగా,వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు.వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటుతున్నామని తెలిపారు.ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని,ఈ లక్ష్య సాధన కోసం ముందుగానే నర్సరీలలో మొక్కలను సిద్ధం చేసి,అనువైన ప్రదేశాలలో గుంతలు తవ్వి మొక్కలు నాటేందుకు అధికారులు, సిబ్బంది అందరినీ సన్నద్ధం చేశామని కలెక్టర్ వివరించారు. గత ఏడాది వన మహోత్సవం అమలులో జరిగిన లోటుపాట్లను గుర్తిస్తూ, ఈసారి అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.నాటిన ప్రతి మొక్క బ్రతికేలా,పకడ్బందీగా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని,దీని వల్ల ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని




దినాలు లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయ వనరులు సమకూరుతాయని కలెక్టర్ అన్నారు.అన్ని వర్గాల వారిని వన మహోత్సవంలో భాగస్వాములు చేస్తూ, జిల్లాలో సంపూర్ణ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,డీఆర్డీఓ సాయాగౌడ్,సివిల్ సప్లై డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి,అధికారులు, స్థానికులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ ను కలిసి జర్నలిస్ట్ లు వినతి పత్రం అందజేసింది.



అమరావతి(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ /ప్రకాశం): రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆరోగ్య భీమా సమగ్ర భీమా పథకాల కొనసాగింపునకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర సమాచార గ్రహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి తెలియజేశారు. వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ నియామకం కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు సమాచార శాఖ డైరెక్టర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గం జూలై 9వ తేదీన సచివాలయంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు ఇంటి నిర్మాణానికి సంబంధించి సబ్ కమిటీ లోని మంత్రులను విడిగా కలిసి వారి ముందు ఫెడరేషన్ ప్రతిపాదనలను పెట్టింది. ఆ సందర్భంగా రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను, పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ ను కలిసి వినతి పత్రం అందజేసింది. రాష్ట్రంలోని జర్నలిస్టుల అందరికీ ఇంటి స్థలం ఇచ్చేందుకు ఇంటి నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఫెడరేషన్ తన ప్రతిపాదనలు సూచిస్తూ ఈ వినతి పత్రంలో వివరించింది. ఫెడరేషన్ ప్రతినిధి

## క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన కుట్టుమిషన్ల పంపిణీ

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన ఏడు కుట్టు మిషన్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణ మహిళలను కోటి మందిని కోటీశ్వర్లు గా చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. మహిళ స్వయం సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించి, సోలార్ ప్లాంట్లను ఇన్స్టాల్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వంకే అద్దెకు ఇవ్వాలని చేశారు. దీని ద్వారా మహిళలకి ప్రభుత్వం అద్దే చెల్లిస్తుందని అన్నారు. మహిళలకు మంచి వ్యాపారమని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి తహసిల్దార్,పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్,జక్రాన్ పల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి,నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,క్రిస్టియన్ మైనార్టీ శాఖ అధికారులు, లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి

### వైస్ చాన్సులర్ టి.యాదగిరిరావు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:జులై 9 (నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయంలో వైస్ చాన్సులర్ ఆచార్య టి. యాదగిరిరావు పరిపాలన భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా అధిక శాతం మంది ఉద్యోగులు సకాలంలో హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారులను హెచ్చరించినారు. సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాలలో తరగతి గదులను,ల్యాబ్ లను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకున్నారు. తక్కువగా ఉన్న విభాగాల హాజరు శాతాన్ని మెరుగుపరచాలని విభాగాధిపతులకు ఆదేశాలు జారీ చేశారు. కళాశాల తనిఖీ సమయంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల వివిధ విభాగాల విభాగాధిపతులున్నారు.

## విద్యార్థులు విలువలతో కూడిన విద్య నేర్చు కోవాలి



### సి ఐ భీమానాయక్

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): విద్యార్థులు విలువలతో కూడిన విద్య నేర్చుకోవాలి అని పామూరు సిఐ భీమా నాయక్ అన్నారు. బుధవారం స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కళ్ళు చక్కగా చదువుకుని ఉన్నత స్థితికి చేరాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్క విద్యార్థి సేవా భావం అలవర్చుకోవాలని, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. చెడు స్నేహాలు చేయవద్దని,వ్యసనాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉపాధ్యాయులు మాట తల్లిదండ్రుల మాటలు వింటూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఉద్యోగ విరమణ ఆత్మీయ సభా



(గుంటూరు 09.07.2025 నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ ప్రకాశం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని మెడికల్ కాలేజ్ ఎదురు ఎన్జిఓస్ కళ్యాణ మండపం లో ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలలో 32 సంవత్సరాలు హిందీ ఉపాధ్యాయులుగా విద్యార్థుల అభ్యున్నతికి విశేష కృషి చేసి ది 30.06.2025 తేదీన పదవి విరమణ చేసిన శ్రీ ఎం.డి అబ్దుల్ ఖాదర్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సభా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని) , మాజీ ఎమ్మెల్సీ లు టిడి జనార్దన్ , డొక్కా మాణిక్య వరప్రసాద్ ఏఎస్ రామకృష్ణ గారు పాల్గొన్నారు.

## గోపాలపురం వద్ద రోడ్డు ప్రమాదం

### క్షతగాత్రున్ని ఆస్పత్రికి తరలించిన డాక్టర్ రాజశేఖర్



ఖమ్మం, (నేటి శుభోదయ): జిల్లా కలెక్టర్ కార్యాలయం వైపు బుధవారం ఉదయం వెళుతున్న ఓ ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని ఢీకొనడం తో జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ క్షతగాత్రున్ని అదే సమయంలో వెళుతున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. అందిన సమాచారం మేరకు ఎదులాపురం కు చెందిన పార్ట్ టైం లెక్చరర్ ముసుకు రాజు తన ద్విచక్ర వాహనంపై కలెక్టర్ కార్యాలయం వైపు వెళుతున్నారు. ఇదే సమయంలో ఒక గుర్తు తెలియని కారు ఆయన వాహనం కు సమాంతరంగా వస్తూ అకస్మాత్తుగా గోపాలపురం సమీపంలో వెనుక ఢీకొంది. ఈ ప్రమాదంలో ముసుకు రాజు కింద కిందపడి , కొద్ది దూరం వాహనంతో పాటు తాను కూడా రోడ్డుపై దొర్లిపోయారు. ఇదే సమయంలో తన కారులో ప్రయాణిస్తున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ ఇది గమనించి , క్షతగాత్రుని వెంటనే తన వాహనంలో తీసుకుని, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి , దగ్గరుండి చికిత్స అందించారు. ప్రమాదంలో క్షతగాత్రుడికి తుంటి ఎముక విరగడంతో పాటు చేతులకు కాళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. కాగా క్షతగాత్రుడు తలకు హెల్మెట్ ధరించడం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది. సమయానికి డాక్టర్ రాజశేఖర్ చూపిన మానవత్వానికి పలువురు ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఇటీవల కాలంలో ఈ విధంగా రోడ్డు ప్రమాద బాధితులను డాక్టర్ రాజశేఖర్ ఆదుకుని , చికిత్సలు అందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

# వరదబాధితుల కోసం సన్నద్ధమౌతున్న అధికారులు

### ఎన్.డి.ఆర్.ఎఫ్,బృందాలతో మాక్ డ్రిల్...

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఐ.టి.డి.ఏ! ప్రాజెక్టు అధికారి





వి.ఆర్.పురం,జులై9(నేటి శుభోదయ ప్రతినిధి)జిల్లా కలెక్టరు మరియు ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ!చింతూరు ఆదేశాలతో చింతూరు డివిజన్లో గోదావరి,శబరి, వరదలలో భాగంగా నేడు ఎన్.డి.ఆర్.ఎఫ్!టీంతో వి.ఆర్.పురంమండలంలోచింతరేగుపల్లి గ్రామంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగినది.ఈ డ్రిల్ ద్వారా వరదలసమయంలో ఏ విధముగా అప్రమత్తంగా ఉండాలో ప్రజలకు అవగాహన ఎన్.డి.ఆర్.ఎఫ్!టీం కల్పించడం జరిగినది.తదుపరి



చింతూరు నందు అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ఐ.టి.డి.ఏ!చింతూరు,పి జగన్నాథ రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టరు అంబేద్కరుతో శబరి బ్రిడ్జి, కూనవరం,చింతూరు,శబరి బ్రిడ్జి పరిశీలించారు.తదుపరి చింతూరు బ్రిడ్జి నందుఎన్.డి.ఆర్.ఎఫ్!టీంకి కొన్ని సూచనలు అందించారు. వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లి,గ్రామాల్లో ఏర్పాటుచేసిన తాత్కాలిక పునరావాస కేంద్రాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ఐ.టి.డి.ఏ!చింతూరు పరిశీలించడం జరిగింది.అదే విధంగా ఎన్.డి.ఆర్.ఎఫ్!టీం చింతూరుడివిజన్లో ప్రతీ మండలంలో కొన్ని గ్రామాలలో ఈ విపత్కరపరిస్థితిలలో ఏవిధముగా ఉండాలో ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఐ.టి.డి.ఏ! చింతూరు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగినది.అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ కు సంప్రదించ వలసిన నెంబర్స్ 8121729228,/ 9490026397. ఈకంట్రోల్ రూమ్ నెంబర్ 24/7 అందుబాటులోఉంటాయని ప్రాజెక్ట్ అధికారి ఐ.టి.డి.ఏ!చింతూరు అపూర్వ భరత్ స్పష్టం చేశారు.రానున్న రోజుల్లో చింతూరు డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు అందరు కూడా అప్రమత్తం ఉండాలని వరదలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు మీడియా గ్రూపుల్లో అందించడం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి (ఐ.టి.డి.ఏ) అపూర్వ భరత్ చెప్పారు.ప్రస్తుతం భద్రాచలం గోదావరి నది యందు సాయత్రం 5 గంటలకు 24.10 ఫీట్స్ ఉంది.భద్రాచలం గోదావరి, శబరి,నందు నేడు అర్ధరాత్రి ఒక్క రెండు ఫీట్స్,పెరిగి అర్ధరాత్రి తరువాత నుండి తగ్గుముఖం పడుతుందని సి.డబ్ల్యూ.సి! తెలిపారు.కాళేశ్వరం నందు వరద తీవ్రత ఉన్నందు వలనతదుపరి 36 గంటల తర్వాత గోదావరి నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని,సి. డబ్ల్యూ.సి,తెలిపినారు. ఇప్పటికే వరదకు సంబంధించిన పనులు మొదలు పెట్టినట్టు అలాగే వరదకు సంబంధించిన పనులుగురించి సదరుశాఖకి ఆదేశాలు జారీ చేయటంజరిగినదని, ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ స్పష్టంగా వివరించారు.రిలీఫ్ సెంటర్స్ ఏర్పాట్లు, వాటిలోఉండవలసిన కనీస సౌకర్యాలు,అడ్వాన్స్ స్టాక్ బియ్యంను స్టాక్స్ పాయింట్ లో ఏర్పాటు,అన్నీ పి.హెచ్.సి-సబ్ సెంటర్లో అత్యవసరసమయంలో ఉండవలసినమందులు అంబులెన్స్ లు! రిలీఫ్ సెంటర్స్ లో ఇప్పటికే



హ్యాండ్ బోర్స్ ఏర్పాటు, యుద్ధప్రాతి పదికన అయ్యేరోడ్లు, గ్రామాలలో విద్యుత్ సరఫరా,కంట్రీ బోట్స్ సదుపాయం వంటి అంశాల గురించి సమీక్షించడం జరుగుతుందని ప్రాజెక్టు అధికారి వారు పేర్కొన్నారు.ఐ.టి.డి.ఏ! చింతూరు డివిజన్ పరిధిలో సులువుగా పరిష్కారంఅయ్యే సమస్యలకొరకు ప్రాజెక్ట్ అధికారి వాట్సాప్ గవర్నెన్స్ త్వరలో తీసుకు రావటం జరుగుతుందని,వాట్సప్ గవర్నెన్స్ కాంటాక్ట్ నెంబర్ను త్వరలోనే విడుదల చేయటం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ స్పష్టం చేశారు.

## రసాయన శాస్త్ర విభాగము ఆధ్వర్యంలో

## హెటిరో డ్రగ్స్ వారి జాబ్ మేళా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీ లో రసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో హేటీరో డ్రగ్స్ హైదరాబాద్ కంపెనీ వారు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిర్వహించారు.దీనిలో తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ తో పాటు సౌత్ క్యాంపస్ బిక్నూర్,గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజీ,వివిధ అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు100 మందికి పై గా పాల్గొన్నారనీ విభాగాధిపతి డాక్టర్ బి.సాయిలు తెలిపారు. ఇందులో 54 మంది వ్రాత పరీక్షలో సెలెక్ట్ అయిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించినారు.ఈ ఇంటర్వ్యూ లో సెలెక్ట్ అయినా విద్యార్థుల తుది జాబితాను రెండు రోజుల్లో సెలెక్ట్ అయిన వారికి మెయిల్ ద్వారా సమాచారం పంపుతామని హేటిరో అధికారులు తెలిపారు.రాత పరీక్షతోపాటు ఇంటర్వ్యూలో విద్యార్థిని విద్యార్థులు కనబరిచిన ప్రతిభ పట్ల వైస్ ఛాన్సలర్ ఆచార్య టీ. యాదగిరి రావు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరి లు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ నాగరాజు,డాక్టర్ బాలకిషన్.డా”డి.నాగరాజు, కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ గంగ కిషన్,డాక్టర్ సురేష్, డాక్టర్ రాజేశ్వరి,డాక్టర్ నాగేశ్వరరావు,డాక్టర్ సునీత, డాక్టర్ డానియల్,డాక్టర్ నాగేంద్రబాబు,డాక్టర్ గంగాధర్,డాక్టర్ రఘువీర్లు పాల్గొన్నారు.

## విష్ణుమ్ జాబ్ హెూటల్ మేనేజ్మెంట్ ను ప్రారంభించిన ఫోక్ డాన్సర్ జాన్ లిరి

### హెూటల్ మేనేజ్మెంట్ లో చేరిన వారు కెరీర్ పై దృష్టి పెట్టాలి






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: జులై 9(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం విష్ణుమ్ హెూటల్ మేనేజ్మెంట్ కాలేజ్ ను ప్రముఖ ఫోక్ డాన్సర్ జాన్ లిరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ లు ఘనంగా ప్రారంభించారు .ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కాలేజ్ విద్యార్థులతో ఆమె ఫోక్ డాన్స్ చేసి అందరిని అలరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూటల్ మేనేజ్మెంట్ కోర్సుల్లో చేరే విద్యార్థులు మంచి భవిష్యత్తుతో ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ తల్లిదండ్రులకు,హెూటల్ మేనేజ్మెంట్ పేరు నిలబెట్టాలని ఆమె ఆకాంక్షించారు.వివిధ విద్య కోర్సులలో చేరి పై స్థాయికి వస్తున్నప్పటికీ కూడా హెూటల్ మేనేజ్మెంట్ కోర్సును కూడా ఎంచుకొని విజయవంతంగా కోర్సును పూర్తి చేయాలని అలాగే విదేశాలలో హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులకు మంచి విలువ ఉందని,మంచి విద్యార్థులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్,డిగ్రీ ల తో పాటు హెూటల్ మేనేజ్మెంట్ కాలేజ్ పిల్లలు చేరడానికి ఆసక్తి చూపడం కొత్త ఒరవడికి నాంది అని అన్నారు.ఈ హెూటల్ మేనేజ్మెంట్ ఫౌండర్,చైర్మన్ ఈశ్వర్ గుప్తా,ఇంచార్జ్ సిహెచ్ శ్రీకాంత్ లకు హెూటల్ మేనేజ్మెంట్ అనుభవం ఉందని అన్నారు.ఇందులో చదివిన వారికి నూటికి నూరు శాతం ఉద్యోగాలతో పాటు ప్లేస్మెంట్స్ ఇంటర్న్షిప్స్ వసతులు కల్పించడంతోపాటు, యూరప్,అబ్రాడ్,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తమకు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు.

## రేగా కు మాతృవియోగం -మాజీ ఎంపీ నామ సంతాపం



ఖమ్మం,(నేటి శుభోదయ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి నర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. రేగా మాతృమూర్తి మృతి విషయం తెలిసి దిగ్భ్రాంతి చెందానన్నారు. రేగా కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రేగా కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం, (నేటి శుభోదయ): బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానమే అత్యున్నతమని, మనకు బుద్ధి, జ్ఞానం ఇచ్చే వారు గురువులేనని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువు పాత్ర ఎంతో గొప్పదన్నారు. బాల్యంలో మన లక్ష్యాన్ని ఏర్పరచడంలో, జీవన మార్గాన్ని చూపడంలో గురువు పాత్ర అమోఘమైనదని గుర్తుచేశారు. మంచి పౌరులుగా ఎదిగేందుకు, నైతిక విలువలు అలవాటుకు గురువులు మార్గదర్శకులవుతారని తెలిపారు. విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవంతో ఉండాలని, వారి మార్గదర్శకత్వాన్ని పాటించాలన్నారు. గురుపౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ తమకు జ్ఞానం ఇచ్చిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక బోధన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వారిని గౌరవించడమే మన సంస్కృతికి నిదర్శనమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ సంక్షేమం పట్ల మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ గురు పౌర్ణమి రోజున మనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారి ఆశీర్వాదాలతోనే విజయ మార్గంలో ముందుకు సాగాలని నామ ఆకాంక్షించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో పిచ్చి మొక్కల తొలగింపు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1-4 ఆధ్వర్యంలో క్రీడా మైదానం లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించినారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు విద్యార్థులతో పాటు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్రవంతి,డాక్టర్ స్వప్న ల ను అభినందించారు.

## సత్తా చాటిన జిల్లా తైక్వాండో క్రీడాకారులు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): హైదరాబాద్ లో గచ్చిబౌలి జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో 25వ తేదీ నుండి జరుగుతున్న 8వ జాతీయస్థాయి తైక్వాండోలో సత్తా చాటిన నిజామాబాద్ క్రీడాకారులు.పలువురు క్రీడాకారులు గోల్డ్ మెడల్స్. సిల్వర్ మోడల్స్.బ్రౌం మోడల్స్ సాధించారు. సిరికొండ మండలం కేంద్రంలోని న్యావనంది గ్రామ పరిధిలోని నారాయణ పల్లికి చెందిన చౌటుపల్లి నేహా తండ్రి శ్రీనివాస్(జర్నలిస్ట్)కూతురు. జాతీయస్థాయి తైక్వాండోలో బంగారు పతకం సాధించారు. నేహా ప్రస్తుతం నిజామాబాద్ లోని స్థానిక నిశిత డిగ్రీ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతుంది.

## విజయవాడ సమాచార కార్యాలయ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన పి. రత్నాకర్



విజయవాడ జులై 9(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ ప్రకాశం): విజయవాడలోని పత్రిక సమాచార కార్యాలయ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్గా శ్రీ పి రత్నాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ మరియు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియాకు(పిఆర్జిఐ) డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్గా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (ఐఐఎస్) సీనియర్ అధికారి అయిన శ్రీ రత్నాకర్ పిఐబిలో బాధ్యతలు స్వీకరించడానికి ముందు విజయవాడలోని సిబిసి ప్రాంతీయ కార్యాలయంలో డైరెక్టర్గా విధులు నిర్వర్తించారు. ఆంధ్రప్రదేశ్లోని కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన వివిధ క్షేత్ర ప్రచార విభాగాలు మరియు వార్తా విభాగాలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. తన సర్వీసులో విజయవాడలోని దూరదర్శన్ న్యూస్ ప్రాంతీయ వార్తల విభాగం, హైదరాబాద్ పిఐబి మరియు కడపలో ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టరేట్ అధిపతిగా కూడా పనిచేశారు. రాష్ట్రంలోని పిఆర్జిఐకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రచార కార్యకలాపాలు, క్షేత్ర ప్రచార కార్యకలాపాలు మరియు ప్రింట్ మీడియా సంస్థలకు సంబంధించిన వివిధ కార్యకలాపాలను తన కొత్త హెూదాలో సమన్వయం చేస్తానని రత్నాకర్ తెలియజేశారు .

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు.ఇందల్వాయి మండల కేంద్రంలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం కనీసం ఆరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మనిషికి నీటిని అందించే చెట్లు,ఆక్సిజన్ లభించేందుకు కావలసిన మూలాలు అడవులే అని చెప్పారు.గ్లోబల్ వార్మింగ్ పెరుగుతున్న నేపథ్యంలో పచ్చదనం పెంచితే వర్షాలు సమయానికి కురుస్తాయని, భూమి వేడి తగ్గుతుందని తెలిపారు. మొక్కల నాటకాన్ని సమర్థవంతంగా కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తుందన్నారు. జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో అటవీశాఖ కృషి చేస్తోందని తెలిపారు. వేప,గుల్‌మొహర్,సీతాఫలం, అల్లనేరేడు,చింత,కానుగ వంటి పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మొక్కలతో పాటు,మామిడి,జామ,డ్రాగన్ ఫ్రూట్,నిమ్మ వంటి ఉద్యాన పంటల మొక్కలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ



భూములు,చెరువు కట్టలు,రైతుల పొలాలు, అవెన్యూ లైన్లలో మొక్కలు నాటేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించామని,ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు పంపిణీ చేయనున్నామని వివరించారు.అడవుల్లో పండ్ల మొక్కలు నాటితే కోతులు, ఇతర అడవి జంతువులు ఊర్లకు రాకుండా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏం.సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి,జిల్లా అటవీశాఖ అధికారి భోగ నికిత,ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ సుధాకర్ రావు,ఆర్డిఓ రవి ప్రసాద్,పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,పిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, ఇందల్వాయి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,చిన్న బాలరాజు, గంగాధర్,మాజీ ఐసిడిఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోకేష్ ను కలిసిన రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్



తాడేపల్లి (నేటి శుభోదయ): రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్. మాధవ్ ను మంగళగిరి శాలువాతో సత్కరించారు. ప్రతిపక్షంలో ఉండగా శాసనమండలిలో ప్రజాసమస్యలపై కలిసి పోరాడిన సందర్భాన్ని ఇద్దరు నేతలు నెమరు వేసుకున్నారు. మృదు స్వభావిగా పేరున్న మాధవ్ కు రాష్ట్ర సమస్యలపై సంపూర్ణమైన అవగాహన ఉంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని లోకేష్ అన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదపడుతున్నాయి

**సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ జూలై 9, 2025.**

**బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రంగారెడ్డి నగర్ హనుమాన్ దేవాలయంలో**



నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీకెమెరాలను బుధవారం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు తోకలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసుశాఖ తీసుకుంటున్న వివిధ రకాల చర్యలపై అవగాహన కల్పిస్తుండటం వల్లనే అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన పలువురిని ఈ సందర్భంగా ఏసీపీ అభినందించారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు, నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బాలానగర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు, స్థానికులకు, భక్తులకు, నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎస్ఐలు సరితా రెడ్డి, సరళ, వినోద్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి కుమారస్వామికి మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి





మంథని, జూలై -09 (నేటిశుభోదయ): తెలంగాణలో మూతపడిన రెండు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పునరుద్ధరణకు చొరవ చూపాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.బుధవారం ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్ డీ కుమారస్వామిని కలిసి ఆ మేరకు వినతి పత్రం సమర్పించారు. 'పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన ద్వారా జాతీయ స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)కి గణనీయంగా దోహదపడాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. ఈ లక్ష్య సాధనలో భాగంగా తెలంగాణలో మూతపడిన పరిశ్రమల పునరుద్ధరణపై దృష్టి సారించాం. పెద్దపల్లిలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్ సీఎల్) విజయవంతంగా నడుస్తోంది. ఇదే మాదిరిగా ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచలోని స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్)ను పునరుద్ధరిస్తే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామికాభివృద్ధికి మేలు జరుగుతుంది. స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తుంది. ఆ దిశగా కేంద్రం చర్యలు తీసుకోవాలి అని కోరారు. మా విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి కుమార స్వామి సానుకూలంగా స్పందించారు. ఆ రెండు పరిశ్రమల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# గుంటూరు జిల్లాకు 12 పంచాయతీ భవనాలు

### స్పందించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు : పెమ్మసాని

(నేటి శుభోదయం బ్యూరో వంశీ గుంటూరు /కృష్ణ /ప్రకాశం) గుంటూరు: "గ్రామీణ పాలన బలోపేతం దిశగా ఏపీ ప్రభుత్వం మరో కీ లక అడుగు వేసింది. గుంటూరు జిల్లాలోని 14 పంచాయతీలకు నూతన భవనాలు కావాలని మేము చేసిన వినతలకు స్పందిస్తూ 12 పంచాయతీలకు భవనాలు మంజూరు చేసినందుకూగానూ రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ శాఖకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను." అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. చేబ్రోలు, దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర, పొన్నూరు, మేడికొండూరు, పెదనందిపాడు, పెదకాకాని, ప్రత్తిపాడు 9 మండలాలలోని 14 గ్రామపంచాయతీలకు నూతన భవనాలు కావాలని కోరుతూ మార్చి 16వ తేదీన పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ - డైరెక్టర్ వి.ఆర్ కృష్ణ తేజ గారికి లేఖ రాయడం జరిగిందన్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలకు కావాల్సిన భవనాలపై కూడా ప్రభుత్వం స్పందించి, రాష్ట్రవ్యాప్తంగా 417 నూతన భవన నిర్మాణాలకు అనుమతులను మంజూరు చేస్తూ, 2025 జూలై 7న, గ్రామీణాభివృద్ధి కమిషనర్, పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధి ( విభాగానికి ఉత్తర్వులను జారీ చేసిందని ఆయన వివరించారు. అందులో భాగంగా గుంటూరు జిల్లాకు కూడా 12 నూతన భవనాలను



మంజూరు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ భవనానికి రూ. 32 లక్షల నిధులు మంజూరయ్యాయని, ఇందులో రూ. 25 లక్షలు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం నుండి, మిగిలిన రూ. 7 లక్షలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి విడుదల చేయనున్నారని పెమ్మసాని గారు పేర్కొన్నారు. ఈ రెండు పథకాల నిధుల సమన్వయంతో గ్రామీణ అభివృద్ధికి గట్టి బలం చేకూరనుందని వివరిస్తూ, ప్రజా సంక్షేమానికి మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఈ నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, నిధులను కేటాయిస్తూ సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి, కమిషనర్ అండ్ డైరెక్టర్ వి ఆర్ కృష్ణ తేజ గారికి పెమ్మసాని చంద్రశేఖర్ గారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

**భవనాల వివరాలు**

గుంటూరు జిల్లాలోని పొన్నూరు నియోజకవర్గానికి చెందిన చెబ్రోలు మండలంలోని నరకోదురు, పొన్నూరు మండలంలోని కట్టెంపూడి,వీఎన్‌పాలెం,పెదకాకాని మండలంలోని వెంకటకృష్ణపురం. మంగళగిరి నియోజకవర్గం, దుగ్గిరాల మండలంలోని వీర్లపాలెం, మోరంపూడి. తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలంలోని దొంతలూరు, కుంచవరం, సోమసుందరపాలెం. తాడికొండ నియోజకవర్గం, మెడికొండూరు మండలంలోని భీమినేని వారిపాలెం. ప్రతిపాడు నియోజకవర్గం, పెదనందిపాడు మండలంలోని నాగభైరవారిపాలెం, తిమ్మాపురం.

# వలసపాలనను మించిన ఆర్థిక అసమానతలు

### పోరాటాన్ని తీవ్రతరం చేయాలి పాలకులను ప్రశ్నించాలి -జాయింట్ ఫోరం ఆఫ్ ఫైనాన్షియల్ సెక్టార్స్ యూనియన్ సమావేశంలో ఎస్.వీరయ్య




**హైదరాబాద్(నేటి శుభోదయ):** కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని రాష్ట్ర సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు, ఇండిపెండెంట్ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేపట్టిన ఒక రోజు సమ్మెను పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్ లోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్



(ఐసీఈయూ) అధ్యక్షులు డి.గిరిధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వలసపాలనను మించిన ఆర్థిక అసమానతలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త సమ్మెకు కొద్ది రోజుల ముందే తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు పని గంటలను పెంచుతూ ఉత్తర్వులిచ్చాయని చెప్పారు. దేశంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా సులభతర వాణిజ్యం కోసం మార్పు తెస్తున్నట్టు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించిన విషయాన్నిగుర్తుచేశారు.కార్మికశక్తిని చౌకగా ఉపయోగించుకోవడంతో పాటు దేశంలో బలంగా ఉన్న కార్మికోద్యమాన్ని బలహీనం చేసేందుకు వీలుగా 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చాలని నిర్ణయించినట్టు వివరించారు. కార్మికులు పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నారనీ, ఆ సమస్యను ఎదుర్కొనేందుకు అంతే స్థాయిలో పోరాటం తీవ్రంగా ఉండాలని సూచించారు. సింగరేణితో పాటు అనేక సంస్థల్లో సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు అధికారులు కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కనీసవేతనాలు అత్యధిక మంది కార్మికులకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక కుటుంబం బతికేందుకు రోజుకు రూ.170 సరిపోతాయని మోడీ సర్కార్ చెబుతున్నదన్నారు. మరోవైపు ఐఎల్ ఓ రోజుకు పని గంటలను 6 గంటలకు పరిమితం చేయాలని సూచిస్తే, కార్పొరేట్లు వారానికి 70 నుంచి 90 గంటలు పని చేయాలంటున్నారని తెలిపారు. ప్రపంచంలోనే 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మన దేశమని పాలకులు చెబుతున్నారనీ, ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం రోజు రోజుకు దిగజారిపోతున్నాయని విమర్శించారు. సంపదను సృష్టిస్తున్న కార్మికుల వేతనాలు మాత్రం హీనంగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్త చేశారు. ప్రజలు, కార్మికులు జాతీయోద్యమ స్ఫూర్తితో పాలకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాజకీయ మద్ధతు లేకున్నా సరే చారిత్రాత్మక పోరాటాన్ని చేసిన బొంబాయి వర్కర్స్ యూనియన్ ను స్ఫూర్తిగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోస్ మాట్లాడుతూ రైతుల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్మికులు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, కార్మికుల పాత్ర లేకుండా కేవలం విదేశీ పెట్టుబడులతో దేశం అభివృద్ధి చెందదని తెలిపారు.

**ప్రయివేటీకరణను అడ్డుకుంటాం**

**శ్రీకాంత్ మిశ్రా**

ఎల్ఐసీ ప్రయివేటీకరణను అడ్డుకుంటూనే ఉంటామని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా తెలిపారు. రూ.5 కోట్ల మూలధనంతో ప్రారంభమై ఉద్యోగులు, ప్రజల భాగస్వామ్యంతో రూ.55 లక్షల కోట్ల సంపద సమకూర్చుకున్న ఎల్ఐసీని ప్రయివేటుకు అప్పజెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలోని వాణిజ్యంతో పాటు పాకిస్తాన్ తో యుద్ధం తదితర అంశాల్లో అమెరికా జోక్యం పెరిగిపోతున్నదని తప్పుపట్టారు. ఎల్ఐసీకి ఉన్న సావరీన్ గ్యారంటీని తొలగించాలని యుఎస్ ఒత్తిడి చేస్తున్నదని ఆరోపించారు. అదే జరిగితే బీమారంగానికి అది గొడ్డలిపెట్టుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశమున్నప్పటికీ 36 శాతమే నిధులు వస్తున్నాయనీ, ఈ నేపథ్యంలో దాన్ని 100 శాతానికి పెంచాలనుకోవడం తిరోగమన చర్యగా అభివర్ణించారు. రాబోయే వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో బీమా చట్ట సవరణ బిల్లు ప్రవేశపెడుతున్నారనీ, ఎల్ఐసీ స్వతంత్ర ప్రతిపత్తిని తగ్గించే చర్యలను వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. బ్యాంకుల విలీనానికి అంగీకరించిన ప్రభుత్వం ప్రభుత్వ సాధారణ బీమా సంస్థల విలీనానికి ఎందుకు ఒప్పుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే క్లాస్ 3, క్లాస్ 4 నియామకాలను చేపట్టాలనీ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి వర్తింపజేయాలని మిశ్రా డిమాండ్ చేశారు. ఏఐబీఇఏ నాయకులు బీ.ఎస్.రాంబాబు మాట్లాడుతూ కార్పొరేట్లకు తలొగ్గిన కేంద్రం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ లను తెస్తున్నదని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని సూచించారు. బ్యాంకుల



ప్రయివేటీకరణకు పూనుకుంటే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో అధిక సంఖ్యలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలనీ, ఏళ్ల తరబడి తాత్కాలిక ఉద్యోగులుగా పని చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా పలువురు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్ఐసీ దక్షిణ మధ్య జోనల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్, బ్యాంక్ ఆఫీసర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్, బెఫీ నాయకులు నాయకులు గంగాధర్, సతీష్ తదితరులు మాట్లాడారు. హరీశ్ బాబు, సతీష్ (ఆర్ బీఐ), ఎం.శివశంకర్ (జీఐసీ), కె.వేణుగోపాల్, జయరాజు (ఎల్ఐసీ పెన్షనర్స్ అసోసియేషన్) సంఘీభావం తెలిపారు. ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి ఎల్.మద్దిలేటి, జోనల్ నాయకులు పి.సుజాత, తిరుపతయ్య, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ రత్నం అవార్డు గ్రహీత రాయుడు దొరబాబును సత్కరించిన వైసీపీ నేత ముదునూరి మురళి రాజు



కాకినాడ జిల్లా/ ప్రత్తిపాడు, జులై 9 (నేటి శుభోదయ) ఇటీవల మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన రాయుడు దొరబాబు కు అంతర్జాతీయ సంస్కృతి పరిశోధన విశ్వ విద్యాలయ తమిళనాడు రాష్ట్రం నుంచి రియాల్టీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి సేవా రత్న అవార్డు పొందిన సందర్భంగా దొరబాబు ను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి రాజు స్వగృహంలో పూలమాలలో సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల్లో అయ్యప్ప స్వాములు భక్తులు సిఫారసు మేరకు దొరబాబు కు ఈ అవార్డు రావడం గర్వ కారణం మనీ అలాగా మన ధర్మవరం గ్రామానికి రావడం చాలా అదృష్టం అన్నారు అయ్యప్ప స్వాములు పూజల్లో దొరబాబు అందించినటువంటి సేవలను గుర్తించి ఈ అవార్డు అందుకోవడం జరిగిందని అదేవిధంగా ప్రత్తిపాడులో రాష్ట్రస్థాయిలో శ్రీ అయ్యప్ప స్వామి వారి కోటి బిల్వార్చన వచ్చిన పూజా కార్యక్రమంలో దొరబాబు కీలకపాత్ర పోషించాడన్నారు. అదేవిధంగా అనేక అయ్యప్ప స్వామి పూజల్లో వారు అందించినటువంటి సహకారాన్ని గుర్తించి దొరబాబు కి ఈ అవార్డు వచ్చిందన్నారు .ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ గ్రామ నాయకులు ముదునూరి సీతారామరాజు, ఉప సర్పంచ్ బొల్లు సీతారామరాజు , నానిపల్లి చంటి , వైసిపి మండలం ఉపాధ్యక్షులు కిల్లాడి బాబ్జి ,మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరావు ,మాజీ సొసైటీ అధ్యక్షులు బొల్లు రాజబాబు ,మచర్ల దాసు , మాచర్ల రాజు , కోన బాబ్జి ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,పోకనాటి శేషయ్య ,దొడ్డిపట్ల కృష్ణ ,గుమ్మిడి రామకృష్ణ , వార్డ్ మెంబర్ లు కుప్పిన శ్రీను , గదుల శివ ,గోనగాణి రామకృష్ణ ,రాయుడు దొరబాబు ,నానిపల్లి రమణ ,కెసరపు శ్రీను,నల్ల వెంకటేష్ , దాడి శీను ,దాడి పుత్రయ్య ,సిద్ధ అప్పలరాజు ,దొడ్డిపట్ల శివ ,జువ్వల మునలయ్య ,రాపా అప్పన్న, కుప్పిన నరసింహమూర్తి , మంత్రి సుబ్బారావు ,తుపాటి బాబ్జి ,కోలా సూరిబాబు ,గుత్తుల వీరరాఘవ,అనుసూరి రాంబాబు తదితరులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు..



(గుంటూరు :09.07.2025 నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు కృష్ణ ప్రకాశం): పోలీసుల తీరు బ్రిటీష్ పాలన కంటే దుర్మార్గంగా ఉంది.. జగన్మోహన్ రెడ్డి పర్యటనకు అడుగడునా ఆంక్షలు.. వేలాది మందికి పోలీసులు నోటీసులు ఇచ్చారు.. అరెస్టులు, హౌస్ అరెస్టులు చేస్తున్నారు... గోడ కట్టి ఉప్పెనను ఆపలేరు.. పోలీసులతో ప్రజాభిమానాన్ని నిలవరించలేరు.. వైయస్.జగన్ పర్యటనను పోలీసులే వివాదం చేస్తున్నారు.. గ్రామ, గ్రామాన పోలీస్ పికెట్ లు పెట్టారు.. జగన్ పర్యటనకు వస్తే రౌడీషీట్ అన్న ఎస్పీ వ్యాఖ్యలు అభ్యంతరకరం.. మీ లారీలు, తూటాలతో ప్రజలను అణచలేరు.. ఇవన్నీ లోకేష్ కి తట్టిన ఆలోచనలే.. ఎంతోకాలం కూటమి ప్రభుత్వం ఆటలు సాగవు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలి. మా ప్రభుత్వం ఉన్నప్పుడు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాము. అలాగే మీరు కూడా సహకరిస్తే బాగుంటుంది. మీరు ఇప్పుడు చేస్తున్న పని మేము అప్పుడు చేసినట్లయితే రోడ్డు షోలు ప్రచారాలు ఆర్భాటాలు జరిగేవా అని ప్రశ్నించిన అంబటి రాంబాబు. ప్రతి చోటా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు. అభిమానంతో వచ్చే ప్రజలని ఎంతమందిని కొట్టిస్తారు ఎంతమంది లోపల వేయిస్తారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం..

## తాడేపల్లి నూతన ఎస్ఐగా శ్రీనివాస్



**అమరావతి తాడేపల్లి జూలై 9(నేటి శుభోదయ): తాడేపల్లి నూతన ఎస్ఐ గా స్వామి శ్రీనివాస్ నేడు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటికే ఇక్కడ మరో ఇద్దరు ఎస్ఐలు విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ శ్రీనివాస్ సిఐ వీరేంద్రను మర్యాద పూర్వకంగా కలిశారు.**

## ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### విద్యార్థులను జాతీయవాదులు తయారు చేస్తున్న ఏబీవీపీ విద్యార్థి సంఘం




తలకొండపల్లి(నేటి శుభోదయ): తలకొండపల్లి శాఖ ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రం లో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి పుట్ట భరత్ ,మాట్లాడుతూ జాతీయ దినోత్సవం ఏబీవీపీ కార్యకర్తలకు మాత్రమే కాదు యావత్ దేశం ప్రతి విద్యార్థికి జాతీయ దినోత్సవం. నేటికీ 77 వ జాతీయ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది అడుగడుగున విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పనిచేస్తూ దేశం కోసం పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులను జాతీయవాదులు తయారు చేస్తున్న ఏబీవీపీ విద్యార్థి సంఘ మాత్రమే.అలాగే ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ కే దక్కుతుంది.నేషన్ ఫస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అనే కాన్సెప్ట్ తోటి పనిచేస్తున్న అది పెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ మాత్రమే. దేశం కోసం దేశ జాతీయ జెండా కోసం ప్రాణాలర్పించిన విద్యార్థి సంఘం ఏబీవీపీ.ఇలాంటి జాతీయ భావం కలిగిన ఏబీవీపీ మనమందరం భాగస్వామి కావాలి అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పుట్ట భరత్,రాష్ట్ర నాయకులు కట్టుమల్ల విజయకుమార్, వెంకటేష్ నాయక్,గిరి,రఘవన్,వెంకటేష్,పూర్వ నాయకులు గణేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు...

## దేవస్థానం ఈఓ పై దాడి నీ ఖండించిన మంత్రి తుమ్మల



భద్రాచలం,(నేటి శుభోదయ): సీతారామ చంద్రస్వామి ఈఓ పై జరిగిన దాడి నీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక ప్రకటన లో తీవ్రం గా ఖండించారు. భద్రాచలం రామాలయ ఈఓ రమాదేవిపై ఏపీలోని పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన భూ ఆక్రమణదారులు మంగళవారం దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈఓ రమాదేవి ని మంత్రి తుమ్మల ఫోన్ లో పరామర్శించారు. ఈ ఘటన దురదృష్టకరమని అన్నారు. దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆలయ భూముల విషయంలో ఇరు రాష్ట్రాలు చర్చించి దేవాలయానికి చెందేలా చర్యలు తీసుకుంటారని, ఆ భూములు దక్కితేనే ఆలయ అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## ఒక కిలో 435 గ్రాముల ఎండు గంజాయి పట్టివేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:జులై 9(నేటి శుభోదయ): బుధవారం రోజున వి.సోమిరెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైంజ్ నిజామాబాద్ ఆదేశంతో స్వప్న ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైంజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పట్టణంలో ని అర్సపల్లి, ఎల్లమ్మ కుంట,అసద్ బాబా నగర్ ప్రాంతంలో ఎండు గంజాయి విక్రెయితలపై విస్తృతమైన దాడులు నిర్వహించి ఒక కిలో 435 గ్రాముల ఎండు గంజాయిని, రెండు బైకులు,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీన పరుచుకొని, షేక్ పర్వేజ్, కసిలేరు మాధవ్, నజాయా బేగం అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైంజ్ సూపర్డెంట్ పి.స్వప్న తెలిపారు. ఈ దాడిలో హెచ్ లు రాజన్న, సిహెచ్.నారాయణరెడ్డి, ఎస్సైలు టి.నరసింహ చారి,బి.రామ్ కుమార్,కానిస్టేబుళ్లు భోజన్న, హమీద్,శివ,సాయి,విష్ణు, అవినాష్,మంజుల పాల్గొన్నారు




## అమెరికాకు తల ఒగ్గితే భవిత అయోమయం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 జులై 8వ తేదీ నాటికి అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి భారతదేశానికి గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని భారత బృందం, జేమీసన్ గ్రియర్ నేతృత్వంలోని అమెరికా బృందంతో వాషింగ్టన్‌లో 2 రోజుల చర్చలు జరిపింది. గోయల్ రెండు రోజుల క్రితం తిరిగి భారత దేశానికి వచ్చినప్పటికీ, వాణిజ్య కార్యదర్శి ఇంకా అమెరికాలో ఉన్నసమయంలో ట్రంప్ ఏకపక్షంగా భారతదేశంతో ఒక పెద్ద వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించాడు. ఇందులో భారతదేశాన్ని మరింత తెరవాలని స్పష్టమైన సందేశం ఉంది. అయితే వివరాలు ఇంకా వెల్లడించలేదు. ఇది ట్రంప్ 2025 మే 10న ప్రకటించిన అమెరికా -మధ్యవర్తిగా ఇండో -పాక్ కాల్పుల విరమణ, దానితో అనుసంధానించిన అమెరికా- భారత వాణిజ్య ఒప్పంద ప్రకటన కొనసాగింపే. ఇది మరోసారి ఆర్ఎస్ఎస్ ప్రేరేపించిన మోడీ పాలన అమెరికా సామ్రాజ్యవాదానికి చేసిన దౌర్భాగ్యకర నయా వలసవాదానికి తలవంచే విధానాన్ని బయటపెడుతోంది. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా రక్షణాత్మక షరతులు, పరిమితులు విధిస్తూ జారీ చేసిన కార్యనిర్వాహక ఆదేశంలో భాగంగా ఉక్కు, అల్యూమినియంలపై 26% పన్నులు విధించడమే కాకుండా, భారత్‌లో తమ మార్కెట్‌కు అడ్డంకులు లేని ప్రవేశం కోసం డిమాండ్ చేశారు. ప్రపంచంలోని తూర్పున చైనా నుండి పశ్చిమ యూరప్, కెనడా వరకు పలు దేశాలు వెంటనే ప్రతిచర్యలు ప్రకటించాయి.లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా దేశాలు కూడా ఈ ఏకపక్ష ట్రంప్ పన్నుల విధింపునకు వ్యతిరేకంగా గళమెత్తాయి. చైనా కౌంటర్ (ప్రత్యర్థిగా పన్నులుగా విధానానికి) టారిఫ్‌లకు ప్రతిచర్యగా ట్రంప్ చైనాతో రెండు దఫాల చర్చలతర్వాత వాణిజ్య ఒప్పందానికి వెళ్లాల్సి వచ్చింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి మాటలు పలికే మోడీ మాత్రం ట్రంప్ ఏకపక్షంగా బెదిరించే పద్ధతిలో పన్నులను విధించటం గురించి ఏమీ మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. ఇప్పుడు ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంలో భారతదేశంలో తక్కువ వేతనంతో పని చేసే రంగాలైన టెక్స్‌టైల్, రత్నాభరణాలు, చర్మవస్తువులు, వస్త్రాలు, ప్లాస్టిక్, రసాయనాలు, రొయ్యలు, నూనెగింజలు, ద్రాక్ష, అరటిపండ్లపై అదనపు 26% పన్నుల నుండి పూర్తి మినహాయింపు కోసం వేడుకుంటుంటే, అమెరికా మాత్రం అధునాతన సాఫ్ట్‌వేర్‌లు, పరిశ్రమల వస్తువులు, ఆటో లు, ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రో రసాయన ఉత్పత్తులు, వైన్, పాల ఉత్పత్తులు, ఆపిల్స్, ఇంతటితోనే కాకుండా జన్యుపరిణామం చేసిన పంటలపై డ్యూటీ మినహాయింపులు కోరుతోంది. ఈ ఒప్పందం ద్వారా 2025లో 191 బిలియన్ డాలర్లుగా ఉన్న ఇరు దేశాల వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు పెంచాలన్నది లక్ష్యం. ఈ కొత్త ఒప్పందాన్ని 2025 జులై 8న ప్రకటించే అవకాశం ఉంది. స్వతంత్ర పరిశీలకుల ప్రకారం ట్రంప్ భారతదేశాన్ని మరింతగా తెరవాలి 'ఓపెన్ అప్ ఇండియా' అనేది 'స్టార్టప్ ఇండియా' చొరవను సూచిస్తుంది. ఇది స్టార్టప్‌లు, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే పర్యావరణ వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రధాన కార్యక్రమం. వ్యవస్థాపకత, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా భారతదేశాన్ని ఉద్యోగ సృష్టికర్తల దేశంగా మార్చడం దీని లక్ష్యం. ఈ చొరవ పన్ను మినహాయింపులు, నిధులకు సులభమైన ప్రాప్యత, మేధో సంపత్తి రక్షణకు మద్దతు వంటి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. కొత్తప్రకటన ఆధారంగా మోడీ పాలన అమెరికా ఉత్పత్తుల కోసం ఎర్రతివాచి పరచడానికి సిద్ధమవుతోంది. 2020 నివేదిక ప్రకారం ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో భారతదేశం 190 దేశాలలో 63వ స్థానంలో ఉంది. 2014లో 142వ స్థానం నుండి ఇది గణనీయమైన మెరుగుదల. 2021లో ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను నిలిపివేసింది. కానీ అప్పటి వరకు భారతదేశం సాధించిన పురోగతి నియంత్రణ సంస్కరణలకు, మరింత వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో దాని నిబద్ధతను హైలైట్ చేసింది. ఫలితంగా భారత ఔషధ పరిశ్రమపై తీవ్ర ప్రభావంపడడం, డిజిటలైజేషన్, కృత్రిమ మేధ (ఎఐ)వంటి సాంకేతిక విధానాలలో భారత్ కష్టపడి సాధించిన పురోగతిని దెబ్బతీసే పరిస్థితులు ఏర్పడుతాయి. సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్స్, పాలు మొదలైన వాటిపై అమెరికా ఒత్తిడి వల్ల వచ్చే కొత్త పన్ను మినహాయింపుల మొదటగా నష్టపోయేది,బలిపశువులు అయ్యేది రైతాంగమే. అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై తక్కువ పన్నులు, జిఎం -(జెనిటికల్లి మాడిఫైడ్ -జన్యుపరంగా మార్పిడి చేయబడింది- ఉదాహరణకు బిటి విత్తనాలు%-%) విత్తనాల స్వేచ్ఛా ప్రవేశం, అమెరికా అగ్రిబిజినెస్, బహుళజాతి కంపెనీల (ఎంఎన్‌సిల) స్వేచ్ఛా విస్తరణ భారత వ్యవసాయానికి ఘోర విపత్తుకావడం ఖాయం. ఇది 2020 సెప్టెంబర్‌లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఆదేశాల ప్రకారం కొవిడ్ సమయంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన మూడు రైతు చట్టాలను గుర్తుకు తెస్తోంది. అదే విధంగా రెండు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అమెరికా -భారత పౌర అణు ఒప్పందాన్ని (సివిల్ న్యూక్లియర్ ఒప్పందాన్ని)కూడా ఈ వాణిజ్య ఒప్పందానికి అనుబంధంగా కలిపారు. దీనిలో భాగంగా అణుశక్తి చట్టాన్ని( అటామిక్ ఎనర్జీ చట్టం) సవరించడం, ప్రైవేట్ పెట్టుబడులకు అనుమతులు ఇవ్వడం, న్యూక్లియర్ ప్రమాదం జరిగితే కంపెనీల బాధ్యతను తగ్గించేలా సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (అణు నష్టానికి పౌర బాధ్యత చట్టాన్ని-) చట్టాన్ని సవరించడం మోడీ ప్రభుత్వం ప్రతిజ్ఞాబద్ధమైంది. 2025 బడ్జెట్‌లో విదేశీ న్యూక్లియర్ సంస్థలకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు నిర్మించడానికి మార్గం ఇచ్చినది. సారాంశంగా చెప్పాలంటే మోడీ పాలనకు ఉన్న అమెరికా సామ్రాజ్యవాద విధేయతే ఈ ట్రంప్ విధానాలకు లొంగిపోవడంలో ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ట్రంప్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సమయంలో రైతులు, కార్మికులు, అశేష భారత ప్రజల జీవనాధారాలను తృణప్రాయంగా విస్మరించి అమెరికా సామ్రాజ్యవాదానికి బానిసగా మారటం అత్యంత దురదృష్టకరం.

## లేబర్ కోడుల రద్దుకై కార్మికుల భారీ ప్రదర్శన




భద్రాచలం, (నేటి శుభోదయ): కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికుకులు భద్రాచలం లో బుధవారం భారీ ప్రదర్శన చేశారు. కార్మిక సంఘాల పిలుపు మేరకు జాతీయ సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. లేబర్ కోడుల రద్దు కోసం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కదం తొక్కారు. వందలాది మంది కార్మికులు భద్రాచలం పట్టణ పురవీధుల్లో మహా ప్రదర్శన నిర్వహించారు. ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా జరిగిన బహిరంగ సభ లో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి మాట్లాడుతూ లేబర్ కోడులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమరశీల కార్మిక పోరాటాల ద్వారా లేబర్ కోడులను అమలుకాకుండా అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.లేబర్ కోడ్ లు అమలు జరిగితే ఆధునిక సమాజంలో కార్మికులు బానిసలుగా మారతారని ఆందోళన వ్యక్తం చేశారు. వేలాది మంది కార్మిక నాయకుల త్యాగాలు, కమ్యూనిస్టు ,వామపక్ష పార్టీలు చట్టసభల్లో ,బయటచేసినపోరాటం , స్వాతంత్ర ఉద్యమ త్యాగాల ఫలితంగానే ఈ చట్టాలు వచ్చాయన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వానికి అదే పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, వేతనాలు పెంచుకునే హక్కు, చేసిన పనికి వేతనం పొందే హక్కు ఇలా అన్ని రకాల హక్కులను లేబర్ కోడుల ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు




చేసిందని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి పేర్కొన్నారు. సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులను కేంద్ర బిజెపి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. కార్మికులు సృష్టిస్తున్న సంపదను .మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడం కోసమే లేబర్ కోడ్ తెచ్చిందని విమర్శించారు. కార్మిక హక్కుల్ని అరించి కార్మికులను బలిపీఠం ఎక్కించే ఈ లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి తెచ్చిన లేబర్ కోడెలను రాష్ట్రంలో అమలు చేయాలని ప్రయత్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతుల పంటలు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని ,ఉపాధి హామీకి నిధులు పెంచాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని సార్వత్రిక సమ్మె డిమాండ్లు అన్నింటిని కేంద్ర ప్రభుత్వం బేషారత్తుగా పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమ్మె డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని భద్రాచలం ఆర్డీవో కి అందజేసారు. యడం జరిగింది. ఈ సమ్మె కి వామపక్ష , ప్రతిపక్ష పార్టీలు మద్దతు గా పాల్గొన్నాయి. లేబర్ కోడ్ ల రద్దు కోసం రైతులు , కార్మికుల హక్కుల కోసం, కార్మిక సంఘాల నేతృత్వంలో జరుగుతున్న పోరాటానికి సిపియం, సిపిఐ, మాస్ లైన్ బీఆర్ఎస్ పార్టీ లు సంపూర్ణ మద్దతు ప్రకటించింది .సమ్మె సందర్భంగా జరిగిన సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి , సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, మాస్ లైన్ పట్టణ నాయకులు మునిగల శివ , టిఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు మాట్లాడారు. ఎర్రజెండాల పోరాటాల వల్లనే కార్మికులకు చట్టాలు వచ్చాయని మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దుచేసి కార్మిక వర్గానికి ,దేశ ప్రజానీకానికి తీరని ద్రోహం చేస్తుందని నాయకులు మండిపడ్డారు. దేశంలోని నిజమైన సమస్యలను పక్కనపెట్టి తన మతోన్మాద యజెండాను అమలు చేయడం ద్వారా ప్రజల హక్కుల పైన కార్మిక వర్గ హక్కుల పైన దాడి చేస్తుందనిఅన్నారు. ఈ దాడిని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మె కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పలు ప్రజా సంఘాల నాయకులు ఎర్రంశెట్టి వెంకట రామారావు , డి. సీతాలక్ష్మి , సున్నం గంగ, కొలగాని రమేష్ ఎస్కే జాకీర్ ,చంద్ర లీల, సావిత్రి ,అప్పారి రాము, వేణు ,అనుగోజు మధుసూదనా చారి, గుమ్మడి నాగరాజు, చంటి, రాజబాబు నరసమ్మ, రమణ ,సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు అజయ్ కుమార్ ,పెన్షనర్స్ యూనియన్ నాయకులు బంధు వెంకటేశ్వరరావు, సిఐటియు పట్టణ నాయకులు పి సంతోష్,, భూపేందర్ గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీనివాస్, శివమ్మ, ఎన్ లీలావతి, గౌతమి, చుక్కా మాధవరావు ధనకొండ రాఘవయ్య, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు ప్రజలు మెచ్చిన నాయకుడు నసీర్

### వార్డుల్లో ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు
### 16వ వార్డులో సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు నిర్వహణ
### ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రోగ్రెస్ అడిగిన ఎమ్మెల్యే
### నూరుశాతం సంతృప్తిగా ఉన్నామని చెప్పిన ప్రజలు



(నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు/ కృష్ణ/ ప్రకాశం): కూటమి సుపరిపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజల ముంగిటకు వచ్చిన తమ నాయకుడు ఎమ్మెల్యే నసీర్ కు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ఏడాది కాలంలో తమ ఇంటికే సంక్షేమాన్ని తీసుకొచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ ను మనసారా ఆశీర్వదిస్తున్నారు. సుపరిపాలన -మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 16వ వార్డులో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి తమ పరిపాలన ఏడాది ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పాలనలో వందకు ఎన్ని మార్కులు వేస్తారంటూ ప్రజలను అడిగారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిపై తామంతా సంతోషంగా ఉన్నామని, వందకు వంద మార్కుల వేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చెప్పిన మాట చెప్పిన విధంగా సంక్షేమ అభివృద్ధి, పథకాలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని తెలిపారు. పింఛన్లు నాలుగు వేల రూపాయలు పెంచి ప్రతి నెలా ఇంటికే తీసుకొచ్చి అందిస్తున్న ప్రభుత్వాన్ని అవ్వ తాతలు హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో ఏ ఒక్కరు బాధపడకూడదని కృత నిత్యంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 200 మందికి రూ.2.50 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా భరోసా కల్పించామని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి వందల కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. గుంటూరు జీజీహెచ్ లో పేదలకు మరింత వైద్య సేవలు అందించేందుకు దాతలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. దీంతోపాటు పీ4 కార్యక్రమం ద్వారా పేదరికంపై యుద్ధం చేయబోతున్నామని పేర్కొన్నారు.



